ఆదివారం వార్త మెయిన్‌లో
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

హైదరాబాద్ : fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

5-8-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 185 పేజీలు: 10+4 వెల: 6.50

తెలుగు రాష్ట్రాల్లో స్తంభించిన షూటింగులు 2లో

లైఫ్ సైన్సెస్ కంపెనీలకు రాజధానిగా హైదరాబాద్: సిఎం 7లో

# అసెంబ్లీకి ఘోష్ నివేదిక

## కాళేశ్వరంపై ఘోష్ కమిషన్ నివేదికను యదాతథంగా ఆమోదించిన కేబినెట్

### మూడేళ్లలోనే మేడిగడ్డ కుంగి, అన్నారం పగిలింది..

### అందరి ఆమోదంతోనే బాధ్యులపై చర్యలు

### అసెంబ్లీలో సభ్యులందరూ మాట్లాడాలి

### మీడియాతో సిఎం రేవంత్


సోమవారం కేబినెట్ సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడుతున్న సిఎం రేవంత్. చిత్రంలో డి.సిఎం భట్టి, మంత్రులు ఉత్తమ్, పొంగులేటి తదితరులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు4:** ఊరు, పేరు, అంచనాలు మార్చి అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని... అలా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ వారి హయాంలోనే కూలిపోయిందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి విమర్శించారు. వైఎస్‌ఆర్ సిఎంగా ఉన్నప్పుడు ప్రాణహిత చేవెళ్లను ప్రారంభించారని, ఆ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును కెసిఆర్ రీడిజైనింగ్ పేరుతో మార్పులుచేసి మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు నిర్మించారని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం జరిగిన మూడేళ్లల్లోనే మేడిగడ్డ కుంగడం, అన్నారం పగలడం జరిగిందని చెప్పారు. సోమవారం తెలంగాణ సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ,రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన లోపాలు, అవినీతిపై జస్టిస్ పిసిఘోష్ ఇచ్చిన నివేదికను ప్రత్యేకంగా చర్చించారు. కాళేశ్వరంపై పిసి ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదికకు ఎలాంటి సవరణలు లేకుండానే కేబినెట్ యధాతథంగా ఆమోదం తెలిపింది. ఈ నివేదికపై అధికారుల కమిటీ అందజేసిన 60 పేజీల సారాంశాన్ని పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కేబినెట్ సమావేశంలో సహచర మంత్రులకు వివరించారు. అనంతరం సచివాలయంలో మంత్రులతో కలిసి సిఎం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.

అవినీతి, ఆశ్రిత పక్షపాతంతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో ప్రణాళిక, నిర్మాణ, నిర్వహణ లోపాలు ఉన్నాయని ఆనాడు కేసీఆర్‌కు నిపుణులు నివేదిక అందించారని గుర్తు చేశారు. రూ. లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం కూలిపోవడంపై >>2

# జెఎంఎం అధినేత శిబు సోరెన్ కన్నుమూత 5లో



### గత జూన్ నుంచి మూత్రపిండాల వ్యాధితో ఆస్పత్రిలో చికిత్స

కేంద్రమంత్రి, మూడు సార్లు ముఖ్యమంత్రిగా సేవలు

లోక్‌సభకు 8 సార్లు ఎంపికైన నేత

ప్రస్తుత సిఎం హేమంత్ సోరెన్ ఆయన కుమారుడే

రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ సహా పలువురు ప్రముఖుల ప్రగాఢ సంతాపం


సోరెన్ భౌతిక కాయం వద్ద నివాళులర్పిస్తున్న ప్రధాని మోడీ.. పక్కనే సిఎం హేమంత్ సోరెన్



# గులాబీ పార్టీకి గువ్వల గుడ్‌బై

### రాజీనామా లేఖ కెసిఆర్‌కు పంపిన అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 4, ప్రభాత వార్త:** ఉమ్మడి పాలమూరులో బిఆర్‌ఎస్ పార్టీకి బిగ్ ఝలక్ తగిలింది. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు గువ్వల బాలరాజు పార్టీకి రాజీనామా చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమించి నాటినుంచి నేటివరకు పార్టీ జెండా పట్టుకుని నల్లమల్లలో తెలంగాణ నినాదాన్ని వినిపించిన బిఆర్‌ఎస్ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీఎమ్మెల్యే గువ్వల బాలరాజు ప్రజల ఊహాగానానికి అందకుండా పార్టీ మారడంతో ఒక్కసారిగా నల్లమల ప్రాంతంలో రాజకీయ సమీక >>2

# భారత్‌పై మరిన్ని సుంకాలు!



## హెచ్చరించిన ట్రంప్

### రష్యా చమురు కొనుగోలు చేసి బహిరంగ మార్కెట్‌లో భారత్ విక్రయిస్తోందని ఆరోపణ

**వాషింగ్టన్,ఆగస్టు 4:** రష్యా చమురును కొనుగోలుచేసి వాటిని మళ్లీ బహిరంగ మార్కెట్‌లో విక్రయించి లాభాలు గడిస్తున్న భారత్‌పై మరిన్ని సుంకాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ హెచ్చరించారు. భారీ ఎత్తున రష్యా చమురును కొనుగోలుచేస్తోందని, కొనుగోలుచేసిన ముడిచమురులో అత్యధికభాగం భారీ లాభాలకు ఓపెన్‌మార్కెట్‌లో విక్రయిస్తోందని ఆరోపించారు. రష్యా యుద్ధకాంక్ష వల్ల ఉక్రెయిన్‌లో ఎంతమంది చనిపోతున్నారన్న బాధ వారికిలేదని, కనీసం పట్టించుకోవడం లేదని ట్రంప్ తన సోషల్‌మీడియా ట్రూత్‌లో పేర్కొన్నారు. అందువల్లనే తాను భారత్ అమెరికాకు చెల్లించే సుంకాలను తగినంతగా పెంచానని చెప్పిన ట్రంప్ కొత్త సుంకాలు ఏమిటి? ఎంతమేరకు పెంచారన్నది మాత్రం తెలియజేయలేదు. ఇప్పటికే భారత్‌పై 25శాతం సుంకాలు విధిస్తున్నట్లుప్రకటించిన ట్రంప్ ఇపుడు కొత్తగా రష్యా చమురు కొనుగోళ్లను లింకుపెట్టి అదనపు సుంకాలు వేయాలనిచూస్తున్నారు. రష్యాచమురు కొనుగోళ్లకుగాను భారత్ పెనాల్టీ చెల్లించకతప్పదని అన్నారు. అయితే అమెరికా సుంకాలవల్ల భారత్ ఆర్థికవ్యవస్థపై అంతంతమాత్రంగానే ప్రభావం ఉంటుందని ప్రభుత్వ వర్గాలు చెపుతున్నాయి. భారతీయ చమురు కంపెనీలు రష్యా దిగుమతులను ఎక్కడా నిలిపివేయాలేదని, భారత ఇంధన కొనుగోళ్లు దేశశ్రేయస్సు, ప్రజల అవసరాలకు అనుగుణంగా మాత్రమే ఉంటాయని భారత్ ఇప్పటికే స్పష్టంచేసిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా ట్రంప్ రష్యా ముడిచమురు కొనుగోళ్లపేరిట మళ్లీ భారత్‌పై సుంకాలయుద్ధానికి తెరతీస్తున్నట్లు తెలుస్తోంది.

# కదిలిన 'బిసి రైలు'

### పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, మంత్రులు పొన్నం, శ్రీహరి సహా ఢిల్లీకి బయల్దేరిన పలువురు కాంగ్రెస్ నేతలు

### బిసి బిల్లుతో తెలంగాణ దేశానికే రోల్ మోడల్: మహేష్ గౌడ్


సోమవారం చర్లపల్లి నుంచి ఢిల్లీకి బయల్దేరిన ప్రత్యేక రైలులో పిసిసి చీఫ్ మహేష్ గౌడ్, మీనాక్షి నటరాజన్, మంత్రులు పొన్నం, శ్రీహరి తదితరులు

**భువనగిరి , ఆగస్టు 4 ప్రభాతవార్త:** బిసి రిజర్వేషన్ బిల్లు యావత్ దేశానికే తెలంగాణ రోల్ మోడల్‌గా మారిందని పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. సోమవారం బిసిలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్ల అమలుకోసం కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి తదితరులు బిసి నాయకులతో కలిసి చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి ప్రత్యేక రైలులో ఢిల్లీకి బయలు దేరారు. ఈ సందర్భంగా వారు ప్రయాణంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు రైల్వే స్టేషన్ వద్ద దిగారు. అక్కడ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నేతలను ఘనంగా స్వాగ తించారు. అనంతరం ఆలేరు కాంగ్రెస్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నేతలు కీలక అంశాలపై మాట్లాడారు.

ఈ సందర్భంగా పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, "బిసిల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని,రాహుల్ గాంధీ బిసిల హక్కుల కోసం నిలబడుతూ దేశ వ్యాప్తంగా బిసి నినాదాన్ని ఉద్యమంగాతీర్చిదిద్దారన్నారు. బిజెపి ముస్లింలను సాకుగా చూపి బిసి బిల్లును అడ్డుకోవాలని కుట్ర రాజకీయాలు చేస్తుందని ఆయన ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నినాదానికి తొలి అడుగులు వేసింది అన్నారు. కుల గణాంకాల సర్వేకు శ్రీకారం చుట్టి >>2

### అసెంబ్లీ వద్ద బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేల

# మెరుపు ధర్నా


సోమవారం అసెంబ్లీ ఎదుట ధర్నా చేస్తున్న బిఆర్‌ఎస్ నేతలు

### పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై వెంటనే అనర్హత వేటు వేయాలని డిమాండ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు4:** అసెంబ్లీ ఆవరణలోని గాంధీవిగ్రహం ముందు బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు మెరుపు ధర్నా నిర్వహించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై వెంటనే అనర్హత వేటు వేయాలని నినాదాలు చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును త్వరతగతిన నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలవడా >>2

# బిసి రిజర్వేషన్లపై పోరాటం ఆగదు


సోమవారం హైదరాబాద్ ధర్నాచౌక్ వద్ద నిరాహారదీక్ష చేస్తున్న ఎమ్మెల్సీ కవిత

### 72 గంటల నిరాహారదీక్ష చేపట్టిన కవిత

### మద్దతుగా హాజరైన ఐఎన్‌ఎల్‌డి నేత అర్జున్ సింగ్ చౌతాలా

### హైకోర్టు అనుమతి లేకపోవడంతో సాయంత్రమే దీక్ష విరమణ

**ధర్నాచౌక్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** బిసిలకు 42శాతం రిజర్వేషన్లు సాధించే వరకు పోరాడుతామని ఎమ్మెల్సీ కవిత స్పష్టంచేశారు. సోమవారం ఇందిరా పార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఆమె బిసిలకు 42శాతం, ముస్లింలకు 10శాతం రిజర్వేషన్లు వేరువేరుగా ఇస్తామని ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేస్తూ 72 గంటల నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షనుద్దేశించి కవిత మాట్లాడుతూ సబ్బండ వర్గాలు బాగుండాలనే తెలంగాణ తెచ్చుకున్నామని, తెచ్చుకున్న తెలంగాణలో ప్రతిఒక్కరికి రాజ్యాధికారం రావాలని అన్నారు. బిసి రిజర్వేషన్ల కోసం తెలంగాణ జాగృతి అనేక పోరాటాలు చేసిందని, కామారెడ్డి డిక్లరేషన్ అమలుచేయాలని ప్రభుత్వం వెంటపడుతున్నామని తెలి పారు. తెలంగాణ జాగృతి పోరాటాలతోనే బిసి రిజర్వేషన్ల బిల్లు >>2


విద్యార్థినులకు చికిత్స అందజేస్తున్న దృశ్యం

# ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్

### 30 మందిపైగా విద్యార్థినులకు అస్వస్థత

### నిల్వ ఉన్న ఆహార పదార్థాలే కారణం

### హాస్పిటల్‌లో అందిస్తున్న చికిత్స

**కల్లూరు ఆగస్టు 4 ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లా కల్లూరు ఎన్‌ఎస్పి ఆవరణలో ఉన్న గిరిజన ఆశ్రమం బాలికల పాఠశాలలో విద్యార్థినులు ఉదయం అల్పాహార కిచిడి తిన్న అనంతరం కడుపు నొప్పి వాంతులు విరోచనాలకి గురై తీవ్ర ఆందోళన గురయ్యారు. హాస్టల్‌లో నిల్వ ఉన్న ఆహార పదార్థాలు తినటం వల్ల విద్యార్థినులు 30 మందికిపైగా తీవ్రఅస్వస్థతకు గురై హాస్పిటల్ పాలయ్యారు. ఈ గిరిజన బాలికల ఆశ్రమ వసతి గృహంలో మూడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు 91 మంది విద్యార్థినులు చేరి విద్య అభ్యసిస్తున్నారు. సోమవారం ఉదయం అల్పాహారంపేరుతో కిచిడి హాస్టల్‌వార్డెన్ పిల్ల లకు పెట్టడంతో తిన్న కొద్దిసేపటికి >>2

మొగుళ్లపల్లి కస్తూర్బా గాంధీ విద్యార్థినులకూ ఫుడ్ పాయిజన్ 2లో

# అధికారులు అప్రమత్తం

### వరదల ముప్పు లేకుండా తగిన ముందు జాగ్రత్త చర్యలు: సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు4:** హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా మాట్లాడారు. భారీ వర్షాలు కురిసిన >>2


సోమవారం కురిసిన భారీవర్షానికి చెరువుల్లా మారిన హైదరాబాద్ రోడ్లు

# మేఘాలకు చిల్లు!

### హైదరాబాద్‌లో రెండు గంటల్లోనే 5 సెం.మీ దాటిన కుండపోత

### ఉత్తరాది తరహాలో తెలంగాణలోనూ 'క్లౌడ్ బరస్ట్'

### రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మరోసారి భారీ వర్షం కురిసింది. వాతావరణ నిపుణుల అంచనా ప్రకారం ఇది క్లౌడ్ బరస్ట్ (మేఘ విచ్ఛిత్తి)గా చెబుతున్నారు. గడచిన నాలుగేళ్లుగా తెలంగాణ వ్యాప్తంగా పలుసార్లు గంటల వ్యవధిలో కుంభవృష్టి కురవడం సాధారణంగానే వున్నా జంట నగరాలలో ఈ ఏడాది ఇలా కురవడం ఇది తొలిసారిగా వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. సోమవారం ఉదయం వరకు ఎండకాయగా మధ్యాహ్నం నుంచి వాతావరణంలో ఒక్కసారిగా మార్పు సంభవించి రెండు గంటల పాటు కుంభవృష్టి కురిసింది. దీని కారణంగా కొన్నిచోట్ల ఐదు సెంటీమీటర్ల వర్షం కురవగా ఇంకొన్నిచోట్ల అంతకన్నా ఎక్కువగానే కురిసిందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు మూడేళ్ల క్రితం >>2



సోమవారం హైదరాబాద్‌లో కురిసిన భారీ వర్షానికి కొట్టుకు పోతున్న వాహనాలు

# కదిలిన 'బిసి రైలు'

>> ప్రభాకర్ మాట్లాడుతూ, "రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలుతోనే వాస్తవిక న్యాయం జరగుతుందన్నారు. విద్యా, ఉపాధి రంగాల్లో బిసిలకు అవకాశాలు మెరుగవుతాయని,. ఈ విషయంలో అన్ని రాజకీయ పార్టీల మద్దతు అవసరమన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఢిల్లీలో ఆగస్టు 5,6,7 తేదీల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నామని ఆయన వివరించారు.

మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, "తెలంగాణలో బిజెపికి చెందిన ఎంపీలు, కేంద్ర మంత్రులు ఉన్నా, వారు బిసిల సమస్యలపై స్పందించకపోవడం విడ్డూరమన్నారు. బిసి ఓట్లు పడ్డాయి కానీ, వారి కోసం కేంద్రం ఏమీ చేయడం లేదని,. బిసిలతో చెలగాటమాడుతున్నారని ఆయన విమర్శించారు., సిఎం రేవంత్ రెడ్డి బిసి కాకపోయినా, వారి సంక్షేమం కోసం ముందడుగు వేస్తూ, కుల గణాంకాల సర్వేకి శ్రీకారం చుట్టారని, ఈ విధానంతో తెలంగాణలో సమానత దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని అన్నారు.



ప్రయాగ్‌రాజ్‌లో భారీ వర్షాల్లో చిక్కుకున్న ప్రజలను ఎస్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్న దృశ్యం

# మేఘాలకు చిల్లు!

>> గోదావరి పరివాహక ప్రాంతంలో ఆకస్మికంగా కురిసిన భారీ వర్షాలు క్లౌడ్ బర్స్ట్ (మేఘ విచ్ఛిత్తి) ఆయా ప్రాంతాలలో తీవ్ర వరదలకు దారితీయడం తెలిసిందే. అప్పట్లో జూలై నెలలో ఉమ్మడి ఆదిలాబాద్‌లోని జైనూర్‌లో ఒక్క రోజులోనే 30 సెంటీమీటర్లకు పైగా వర్షం కురవడం క్లౌడ్ బరస్ట్‌లో భాగమేనని అధికారులు చెప్పడం విదితమే. తెలంగాణలో వర్షాకాలం మొదలైన సమయంలో వాయుగుండం లేదా ఉపరితల ఆవర్తనం లేకుండా ఈ స్థాయిలో వర్షాలు అదే తొలిసారి కాగా ఇంతటి వానలు పడడానికి క్లౌడ్ బరస్ట్ కారణంగా వాతావరణ విభాగం పేర్కొంది.

ఇక క్లౌడ్ బరస్ట్‌తో పాటు క్లౌడ్ సీడింగ్ గురించి శాస్త్రవేత్తలు చెబుతున్న వివరాలను ఓసారి పరిశీలిస్తే ఇందులో మొదటిది క్లౌడ్ సీడింగ్ ముఖ్య మైనది. దీనినే మేఘ మథనం అని అంటారు. 1946లో అమెరికాలో వాతావరణ శాస్త్రవేత్త విన్సెంట్ చెఫర్ దీనిని తొలిసారిగా అమలు చేశారు. అప్పట్లో అమెరికాలో వానలు కురవక జనం అల్లాడుతున్న తరుణంలో ఆయన దీనిని తొలిసారిగా అమలు చేసి ఫలితాలను సాధించారు. ఆ తరువాత భారత్ సహా అనేక దేశాలు దీనిని నేటికీ అమలు చేస్తుండడం గమనార్హం. ఉమ్మడి ఎపిలో మేఘ మథనం చాలాసార్లు అమలు చేశారు. సిల్వర్ అ యోడిన్ అనే రసాయనాన్ని విమానాల ద్వారా మేఘాలపై పిచికారి చేయడమే మేఘ మథనం అంటారు. అనేక దేశాల్లో మేఘ మథనం అమలుకు ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖలు కూడా వున్నాయి. గల్ఫ్ దేశమైన దుబాయ్‌లో వేసవి కాలంలో కొన్నేళ్లుగా డ్రోన్ల సహాయంతో మేఘ మథనం చేస్తూ అక్కడి అధికారులు వానలు కురిపిస్తున్నారు. ఎండ వేడిమిని తగ్గించేందుకు దుబాయ్ సర్కారు మేఘ మథనాన్ని నిర్వహిస్తుండగా దీనివల్ల వర్షాలు బాగానే కురుస్తూ వాతావరణం చల్లబడుతుండడం విశేషం. వర్షాకాలంలో వానలు కురవని సమయంలో క్లౌడ్ సీడింగ్ ద్వారా వానలు కురిపించడం అనేది సాధారణ అంశంగా చెప్పాలి. ఇదే సమయంలో వరుణ యాగం ద్వారా అనేకచోట్ల వానలు కురిపించిన ఉదంతాలు కూడా వున్నాయి. మూడు దశాబ్దాల క్రితం తిరుపతిలో ఈ తరహాలోనే వానలు కురిపించిన ఘటన అప్పట్లో దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. దీని తరువాత 13 ఏళ్ల క్రితం భద్రాచలంలో రాముల వారి సన్నిధిలో ఇటువంటి వరుణ యాగం నిర్వహించి భారీ వర్షం కురిపించిన ఉదంతం కూడా సంచలనం రేపింది.

# అసెంబ్లీకి ఘోష్ నివేదిక

>> అధికారంలోకి వచ్చిన వెంటనే విచారణ చేపడతామని ప్రజలకు ఆనాడు మాట ఇచ్చామని, ఇచ్చిన మాట ప్రకారం 14.03.2023 న అపార అనుభవం ఉన్న పిసి ఘోష్ చైర్మన్ గా జ్యుడీషియల్ ఎంక్వైరీ కమిషన్ నియమించామని చెప్పారు.కాళేశ్వరం అవకతవకలపై విచారణ చేయిస్తామని మేనిఫెస్టోలో చెప్పామని, కమిషన్ చైర్మన్‌గా వ్యవహరించిన పిసి ఘోష్ నిబద్ధత ఉన్న వ్యక్తి అని రేవంత్ చెప్పారు. కెసిఆర్,హరీశ్‌రావు సహా అనేక మందిని జస్టిస్ ఘోష్ విచారించారని, 16 నెలల తరువాత జూలై 31 న 665 పేజీల నివేదికను పిసి ఘోష్ కమిషన్ ప్రభుత్వానికి అందించిందని చెప్పారు. నివేదిక సారాంశాన్ని తయారు చేసి కేబినెట్‌కు అందించాలని ముగ్గురు (అధికారులు) సభ్యులతో కమిటీ ఏర్పాటు చేశామని చెప్పారు. ఊరు మార్చి, పేరు మార్చి అక్రమాలకు పునాదులు వేసి నిర్మించిన కాళేశ్వరం కూలిపోయిందని, ఇందులో జరిగిన అవినీతి,అక్రమాలకు ఎవరు బాధ్యులో తెలియజేస్తూ పిసి ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను కేబినెట్‌లో ఆమోదించామని చెప్పారు. రాబోయే రోజుల్లో అసెంబ్లీలో ఈనివేదికను ప్రవేశపెట్టి అందరి అభిప్రాయాలను తీసుకుంటామన్నారు. త్వరలో అసెంబ్లీలోప్రవేశపెట్టి అందరి అభిప్రాయాల ప్రకారం ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ నేతలు పిసి ఘోష్ కమిషన్ రిపోర్టును తప్పుపట్టడం సహజమే, నివేదికవారికి అనుకూలంగా ఉంటే ఒకలా.. లేకపోతే మరోలా మాట్లాడటం వారికి అలవాటేనని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. కమిషన్ నివేదికలో ఎలాంటిరాజకీయజోక్యం లేదని, ఇది ఇండిపెండెంట్ జ్యుడీషియల్ కమిషన్‌ఇచ్చిన నివేదిక అని చెప్పారు. నివేదిక సారాంశంపై అందరి సూచనల ప్రకారమే చర్యలు ఉంటాయి రాజకీయ కక్ష పూరిత చర్యలకు పాల్పడమని, నివేదికపై అందరి అభిప్రాయాలు తీసుకుని ముందుకెళతామన్నారు. ప్రజాప్రతినిధులకు కమిషన్ నివేదిక ఇస్తామని, అందరూ స్వేచ్ఛగా అభిప్రాయాలు చెప్పొచ్చని సిఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నాక భవిష్యత్ కార్యాచరణతో పాటు కమిషన్ సూచనలను అమలు చేసేందుకు ముందుకెళ్తామని పేర్కొన్నారు. ఎవరిపైనా వ్యక్తిగత ద్వేషంతో నిర్ణయాలుతీసుకోవడం లేదని, కమిషన్ రిపోర్ట్‌పై ఎవరు ఏరకంగా మాట్లాడతారనేది వారివిజ్ఞతకే వదిలేస్తున్నామని స్పష్టం చేశారు.

# కాళేశ్వరం ప్రాజెక్ట్ కూలడానికి కెసిఆర్, హరీశ్‌రావే కారణం

## పిసి ఘోష్ నివేదిక ప్రభుత్వానిది కాదు, స్వతంత్ర నివేదిక : డి.సిఎం భట్టి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు4:** జలవనరుల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో దాదాపు రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం మేడిగడ్డ కుంగిపోయే ప్రమాదంలో పడిందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అన్నారు.అందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాధనం దుర్వినియోగాన్ని దృష్టిలో పెట్టుకొని న్యాయ విచారణ కోసం కమిషన్‌ను నియమించిందని చెప్పారు.సోమవారం సాయంత్రం సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రులతో కలిసి ఆయన సచివాలయంలో మీడియాతో మాట్లాడారు.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలపై విచారణ సమయంలో జస్టిస్ పిసి ఘోష్ మాజీ సిఎం కెసిఆర్ సహా చాలా మంది వాదనలు విని అనంతరం రిపోర్టు తయారు చేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించారని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీగా అవకతవకలు జరిగాయని కమిషన్ నిర్ధారించిందన్నారు. ఆర్థిక క్రమశిక్షణ లేకపోవడంతో ప్రజా ధనం నీళ్ల పాలైందని విమర్శించారు. జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ అందరితో మాట్లాడి ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది. ఇందులో రాజకీయ ఆరోపణలు లేవు. ఇది ప్రభుత్వం ఇచ్చిన రిపోర్టు కాదు. ఇందులో మా ప్రమేయం ఏమీ లేదు, స్వతంత్ర న్యాయ విచారణ కమిషన్‌ఇచ్చిన రిపోర్టు అని పేర్కొన్నారు. కాళేశ్వరం నిర్మాణం, నిర్వహణ అవకతవకలు అన్నింటికీ బాధ్యుడు, జవాబుదారీ అప్పటి సిఎం కెసిఆరే అని నివేదికలో పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన అన్నారం, సుందిళ్ల,మేడిగడ్డ బ్యారేజీలు కుంగడానికి అప్పటి సిఎం కేసిఆర్ కారణమని కమిషన్ తేల్చిందని చెప్పారు. నిపుణుల కమిటీ సూచనలకు కాకుండా సొంత నిర్ణయంతోనే మేడిగడ్డ వద్ద బ్యారేజీని నిర్మించారు.

రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరించారని భట్టి విక్రమార్క అన్నారు. నీటి లభ్యత లేదనే సాకుతో ప్రాజెక్టును తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు మార్చారని, కానీ ప్రాజెక్టు నిర్మాణ స్థలాన్ని మార్చడం కరెక్ట్ కాదని కాళేశ్వరం కమిషన్ చెప్పిందని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కెసిఆర్ అసెంబ్లీని తప్పుదోవ పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కెసిఆర్‌తో పాటు అప్పటి నీటిపారుదల మంత్రి హరీశ్‌రావు కూడా కాళేశ్వరం ప్రాజెక్టు కూలడానికి ఒక కారణమని పేర్కొన్నారు. మేడిగడ్డలో బ్యారేజీ నిర్మాణం కెసిఆర్,హరీశ్‌రావు సొంగనిర్ణయమేనని, కాళేశ్వరం ప్రాజెక్టుకు కేబినెట్ అనుమతిఉందని అప్పటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ చెప్పడం కూడా కరెక్ట్ కాదని పేర్కొన్నారు.

# ఐదేళ్లలో రూ.7.08 లక్షలకోట్ల పన్ను ఎగవేత!

## పార్లమెంటుకు తెలిపిన మంత్రి ఫంక్‌చౌదరి

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** ఐదు సంవత్సరాల్లో దాదాపు రూ.7.08లక్షల కోట్ల పన్ను ఎగవేతను కేంద్ర జీఎస్టీ ఫీల్డ్ అధికారులు గుర్తించారు. ఇందులో దాదాపు రూ.1.79లక్షల కోట్ల ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ మోసాలు ఉన్నాయని కేంద్రం తెలిపింది. ఆర్థిక సహాయ మంత్రి పంక్ చౌదరి లోక్‌సభలో వివరాలను వెల్లడించారు. డేటా ప్రకారం.. 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే రూ.2.23 లక్షలకోట్లకుపైగా జీఎస్టీ ఎగవేతను సీజీఎస్‌టీ ఫీల్డ్ అధికారులు గుర్తించారని, 2025 ఆర్థిక సంవత్సరంలో 30,056 జీఎస్టీ ఎగవేత కేసులను గుర్తించినట్లు ప్రభుత్వం లోక్‌సభకు తెలిపింది. ఇందులో సగానికిపైగా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌కు సంబంధించినవే ఉన్నాయని పేర్కొంది.

ఈ కేసుల్లో రూ.58,772 కోట్ల పన్ను ఎగవేత జరిగిందని.. 202324 ఆర్థిక సంవత్సరంలో రూ.2.30 లక్షల కోట్ల జీఎస్టీ ఎగవేత, 2023 ఆర్థిక సంవత్సరంలో దాదాపుగా రూ.1.32లక్షల కోట్ల జీఎస్టీ ఎగవేతను గుర్తించారని, 2022 ఆర్థిక సంవత్సరంలో రూ.73,238కోట్లు, 2021 ఆర్థిక సంవత్సరంలో రూ.49,384 కోట్ల జీఎస్టీ ఎగవేత జరిగిందని అధికారులు గుర్తించారు. గడిచిన ఐదేళ్లలో సీజీఎస్టీ ఫీల్డ్ అధికారులు రూ.91,370 కేసుల్లో దాదాపు రూ.7.08 లక్షల కోట్ల జీఎస్టీ ఎగవేతను అధికారులు గుర్తించారన్నారు. ఈకాలంలో స్వచ్ఛంద డిపాజిట్ల ద్వారా వసూలు చేసిన పన్నులు రూ.1.29 లక్షల కోట్లకుపైగా ఉన్నాయి. 2021 ఆర్థిక సంవత్సరం నుంచి 2025 ఆర్థిక సంవత్సరం మధ్య 44,938 కేసుల్లో దాదాపు రూ.1.79 లక్షల కోట్ల ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పన్ను ఎగవేత వేసినట్లు కేంద్రం తెలిపింది. కేంద్ర ప్రభుత్వం, జీఎస్టీఎన్ పన్ను ఎగువేతను నివారించేందుకు వివిధ చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్రమంత్రి చౌదరి లోక్‌సభలో తెలిపారు.

# బిసి రిజర్వేషన్లపై పోరాటం ఆగదు

>> అసెంబ్లీలో పెట్టారని, సావిత్రిబాయి పూలే జయంతిని ఉమెన్స్ టీచర్స్ డేగా ప్రకటించారని, జ్యోతిబా పూలే విగ్రహం అసెంబ్లీలో పెట్టమంటే ట్యాంక్‌బండ్‌పై పెట్టారని గుర్తు చేశారు. ఈ పోరాటం రాజకీయ పోరాటం కాదని, బిసిల ఆత్మగౌరవ పోరాటమని అన్నారు. బిసిలకు, ముస్లింలకు వేరువేరుగా రిజర్వేషన్లు ప్రకటించకుండా, కేంద్రంపై నెపాన్ని నెట్టి కాంగ్రెస్ చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ముస్లింలకు 10శాతం ప్రత్యేకంగా రిజర్వేషన్లు ఇవ్వాలని, అప్పుడు బిజెపి ప్రభుత్వం, గవర్నర్ సంతకం పెట్టకపోతే ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేస్తామని స్పష్టం చేశారు. ఉమ్మడి ఎపిలో అంబేద్కర్ విగ్రహం కోసం 48 గంటలు దీక్ష చేశామని, నేడు ధర్నాచౌక్‌లో బిసిల హక్కుల కోసం 72గంటల దీక్ష చేస్తామంటే పర్మిషన్ ఇవ్వటానికి ప్రభుత్వం ఎందుకు భయపడుతోందని ప్రశ్నించారు.

**ఇండియన్ నేషనల్ లోక్‌దళ్‌నేత అర్జున్‌సింగ్ చౌతాల మద్దతు**

కవిత నిరాహార దీక్షకు ఇండియన్ నేషనల్ లోక్‌దళ్‌నేత అర్జున్‌సింగ్ చౌతాలా హాజరై మద్దతు తెలిపారు. కవిత ఒక న్యాయమైన డిమాండ్ కోసం పోరాడుతున్నారని, ఎమ్మెల్సీ కవిత పోరాటంలో మేమూ భాగస్వాములమవుతామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ కవిత ఢిల్లీలో పోరాడినా, హైదరాబాద్‌లో పోరాడినా అండగా ఉంటామని స్పష్టం చేశారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ ఒక జబ్బు వంటిదని, ఆ జబ్బును నయం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ బిసిలను మోసం చేయటం మానుకోవాలని, ఇచ్చిన హామీ ప్రకారం బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.

**హైకోర్టు అనుమతి నిరాకరించటంతో దీక్ష విరమణ**

కవిత 72గంటల దీక్షకు ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవటంతో హైకోర్టును ఆశ్రయించగా, హైకోర్టు సైతం 72 గంటలకు అనుమతి నిరాకరించటంతో కోర్టు ఆదేశాలను గౌరవించి, దీక్షను తాత్కాలికంగా నిలిపివేసినట్లు కవిత వెల్లడించారు. జాగృతి క్రమశిక్షణ గల సంస్థ అని, కోర్టు ఆదేశాలను ధిక్కరించదని స్పష్టం చేశారు. సింహం ఒక అడుగు వెనక్కు వేస్తే వెనక్కి తగ్గినట్లు కాదని, మేమే ఒక అడుగు వెనక్కి వేస్తే పది అడుగులు ముందుకు వేస్తామని గుర్తుపెట్టుకోవాలన్నారు.

కోర్టు ఆదేశాలను గౌరవించి, దీక్షను ఇంతటితో ముగిస్తున్నామని తెలిపారు. ఢిల్లీలో కాంగ్రెస్ ధర్నాలు టైం పాస్ ధర్నాలని, వాటితో సాధించేది ఏమీ లేదని అన్నారు. లోకల్ బాడీల్లో బిసిలకు రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలకు వెళ్లే ఎన్నికలు ఎలా ఆపాలో మాకు తెలుసని అన్నారు.

**కాళేశ్వరం నివేదికపై స్పందించిన కవిత**

పిసి హోష్ కమీషన్ నివేదికలో కెసిఆర్ పేరును 35 సార్లు ప్రస్తావించినంత మాత్రాన ఆయన తప్పు చేసినట్లు కాదని, కమీషన్ నివేదికతో కెసిఆర్‌కు ఏమీ కాదని అన్నారు. నిపుణుల కమిటీ సూచనల మేరకు నిర్మాణాలు జరిగాయని, కమీషన్ మెగా కృష్ణారెడ్డిని ఎందుకు విచారించలేదని ప్రశ్నించారు. కాళేశ్వరం కమీషన్ నివేదికతో కొందరి అరెస్టులు ఉంటాయని మీడియాలో వస్తున్న వార్తలు కేవలం కల్పించినవేనని అన్నారు. కెసిఆర్ పేరుతో ప్రచారం చేస్తున్న అంశాలను పట్టించుకోమని, కెసిఆర్ బయటకు వచ్చి మాట్లాడితే చూద్దామని అన్నారు.

# గువ్వల గుడ్‌బై

>> రణం వేడెక్కింది. అయితే ఇదే విషయమై ఆదివారం రాత్రి నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో ఫోన్లో మాట్లాడి పార్టీ మారుతున్న విషయాన్ని చర్చకు తీసుకొచ్చారు. సోషల్ మీడియాలో కూడా ఓ కార్యకర్తతో మాట్లాడుతూ పార్టీ మారుతున్నట్లు వాయిస్ రికార్డింగ్ హల్‌చల్ చేసింది. ఈ క్రమంలో సోమవారం అన్నీఅనుమానాలకు తెర దించుతూ తనరాజీనామాలేఖను మీడియాకు అందజేశారు. అయితే గువ్వల బిజెపిలో చేరుతున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా ఉమ్మడి పాలమూరుకుచెందిన మరో ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు పార్టీమారుతున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు రావడం తీవ్ర దుమారం రేపింది. ఇదే విషయమై నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి, కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిని వివరణ కోరాగా తమకు పార్టీ మారే ఆలోచన లేదని, సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు అవాస్తవం అని తేల్చిచెప్పారు. తాము చివరి వరకు కెసిఆర్‌తోనే బిఆర్ఎస్‌లోనే కొనసాగుతామని స్పష్టం చేశారు.

# మెరుపు ధర్నా

>> నికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం శాసనసభ కార్యాలయానికి వెళ్లింది. అయితే స్పీకర్ అందుబాటులో లేకపోవడంతో అసెంబ్లీ ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద ఎమ్మెల్యేలు నిరసనకు దిగారు. పార్టీ ఫిరాయింపుల ఎమ్మెల్యేలను డిస్క్వాలిఫై చేయాలని నినానాదాలు చేశారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.

# అప్రమత్తం

>> ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని, లోతట్టు ప్రాంతాల్లో తగిన సహాయక చర్యలు చేపట్టాలని సిఎం ఆదేశించారు. జిహెచ్‌ఎంసితో పాటు రాష్ట్రవ్యాప్తంగా వరద నీటి ఉధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు సిఎం సూచించారు. రానున్న రెండు మూడు రోజులు వర్షాలు ఉంటాయనే సమాచారం ఉన్నందున కలెక్టర్లు జిల్లాల్లోని అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎం ఆదేశించారు. ఎక్కడ కూడా ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## వారం - వర్జ్యం

తేది : 05-08-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
ఏకాదశి మ.1.09
జ్యేష్ఠ ఉ.11.20
వర్జ్యం రా.12.23-2.06
దు.ఉ.8.24-9.15, 2) రా.11.47-12.38
శుభసమయం:ఉ.6.45-7.15
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. బంధువులనుండి శుభవార్తలు.

**వృషభం :** చేపట్టిన పనులు సాఫీగా పూర్తిచేస్తారు. ఆర్థికలావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**మిథునం:** ఎంతటివారినైనా మాటల చాతుర్యంతో ఆకట్టుకుని పనులు పూర్తిచేస్తారు.

**కర్కాటకం:** గృహనిర్మాణ ఆలోచనలు సాగిస్తారు. సాంకేతిక పరిశోధన విషయంపై దృష్టి సారిస్తారు.

**సింహం:** ఋణాలు తీరుస్తారు. నూతన పెట్టుబడులకు తగిన సమయం. వాహనాల విషయంలో మెలుకువను పాటించండి.

**కన్య :** సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. అప్రయత్న కార్యసిద్ధి.

**తుల :** పలుకుబడి హోదాలో ఉన్న వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. వస్తువులు కొనుగోలుచేస్తారు.

**వృశ్చికం:** ఇతరులకు సైతం మీరు సహాయం అందిస్తారు. బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తిస్తారు.

**ధనుస్సు:** అందరిలోనూ ప్రత్యేకాకర్షణగా నిలుస్తారు. నూతన కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగా పూర్తిచేస్తారు.

**మకరం:** సమస్యల నుండి బయట పడతారు. భూములకు సంబంధించి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**కుంభం:** వ్యాపారాలలో అభివృద్ధిని సాధిస్తారు. ఆరోగ్యంపట్ల మెలుకువ అవసరం.

**మీనం :** రాజకీయ రంగాలలోని వారికి విదేశీ పర్యటనలు. విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలుచేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## తెలుగు రాష్ట్రాల్లో సినీ కార్మికుల సమ్మె

# స్తంభించిన షూటింగ్‌లు

## నిలిచిన కొత్త సినిమాల విడుదల

## నిర్మాతల మండలి అత్యవసర సమావేశం

**హైదరాబాద్, అగస్టు 4, ప్రభాతవార్త :** తమ డిమాండ్ల సాధనకై తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఉద్యోగులు, కార్మికులు సమ్మెలోకి దిగారు. డిమాండ్ల సాధన కోసం సోమవారం నుండి చేపట్టిన సినీ ఎంప్లాయిస్ సమ్మెతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో చిత్ర పరిశ్రమకు సంబంధించిన షూటింగ్‌లు స్తంభించాయి. ఈ హఠాత్పరిణామంతో సెట్స్‌పై ఉన్న మూవీ షూటింగ్స్ ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. వీటితో పాటు, వెబ్, షార్ట్ ఫిల్మ్‌ల షూటింగ్‌లు కూడా బంద్ అయ్యాయి. అంతేకాకుండా కొత్త సినిమాల విడుదల సైతం నిలిచిపోయింది. ఈ కారణంగా తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లోను జరుగుతున్న అన్ని సినిమాలు, వెబ్ సిరీస్‌ల షూటింగ్‌లు ఎక్కడిక్కడ నిలిచిపోయాయి. ఈ బంద్ కారణంగా అల్లరి నరేష్ సినిమా ఓపెనింగ్ వాయిదా పడింది. కాగా తెలుగు ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ తమ డిమాండ్ల సాధన కోసం సోమవారం నుంచి సినిమా షూటింగుల పాల్గొన వద్దని ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో సమ్మె జరుగుతోంది. షూటింగ్‌లలో కీలక పాత్ర పోషించే కార్మికుల వేతనాలు 30 శాతం పెంచాలని ఫిల్మ్ ఫెడరేషన్ డిమాండ్ చేస్తుంది. ఈ మేరకు ప్రొడ్యూసర్ల నుంచి అధికారిక ఉత్తర్వులు వచ్చే వరకు తాము ఎటువంటి షూటింగ్లలో పాల్గొనమని, ప్రతి ఒక్కరు ఈ ఆదేశాలను పాటించాలని తెలిపింది. అయితే ఎంప్లాయిస్ డిమాండ్లను ఫిల్మ్ ఛాంబర్ అంగీకరించలేదు. ఈ నేపథ్యంలో సమ్మెతో షూటింగ్‌లన్నీ బంద్ కావడంతో తెలుగు ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ డిమాండ్లపై సోమవారం తెలుగు చలన చిత్ర పరిశ్రమకు చెందిన నిర్మాతల మండలి హైదరాబాద్‌లోని ఫిల్మ్ చాంబర్‌లో అత్యవసరంగా సమావేశమైంది. ఈ సమావేశానికి తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు, నిర్మాతలు అల్లు అరవింద్, మైత్రీ రవి, సురేష్ బాబు, శివలెంక కృష్ణ ప్రసాద్, రాధామోహన్, బాపినీడు, ఠాగూర్ మధు, ఫెడరేషన్ సభ్యులు, ఫిలిం ఛాంబర్ సభ్యులు హాజరయ్యారు. భేటీలో ప్రధానంగా కార్మికుల వేతనాల పెంపుపై చర్చించారు.

# శిబు సోరెన్ మృతిపై సిఎం రేవంత్ రెడ్డి సంతాపం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు4:** జార్ఖండ్ ప్రత్యేక రాష్ట్ర సాధనలోనూ... గిరిజన సమస్యల పరిష్కారంలోనూ మడమ తిప్పని పోరాటం చేసిన యోధుడు గురూజీ శిబు సోరెన్ అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కొనియాడారు. జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబుసోరెన్ మృతిపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. వడ్డీ వ్యాపారుల ఆగడాలు, మాదక ద్రవ్యాల వ్యతిరేక పోరులోనూ శిబు సోరెన్ తనదైన ముద్ర వేశారని సిఎం పేర్కొన్నారు.. చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు శిబుసోరెన్ ఎప్పుడూ మద్దతు తెలిపేవారని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి సైతం చివరి వరకు ఆయన మద్దతుదారుగా నిలిచిన విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఆదివాసీ సమాజానికి గురూజీ చేసిన సేవలు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతాయని సీఎం తెలిపారు.8సార్లు లోక్‌సభ ఎంపీగా, రెండు సార్లు రాజ్యసభ సభ్యునిగా, జార్ఖండ్ ముఖ్యమంత్రిగా ఎనలేని సేవలు అందించారని సిఎం తెలిపారు. శిబు సోరెన్ కుమారుడు, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, ఆయన కుటుంబ సభ్యులకు సిఎం రేవంత్ రెడ్డి సానుభూతి తెలియజేశారు.

# తృటిలో తప్పిన విమాన ప్రమాదం

## విమానంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు

**హైదరాబాద్, ఆగస్టు 4 ప్రభాతవార్త:** తృటిలో విమాన ప్రమాదం తప్పింది. హైదరాబాద్ నుండి ఢిల్లీకి వెళ్లిన ఇండిగో విమానం సకాలంలో లాండ్ కాకపోవడం, గాలిల్లో 35 నిమిషాల పాటు చెక్కర్లు కొట్టడంతో అందులో ప్రయాణించిన ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్ విమానాశ్రయం నుండి బయలుదేరిన ఇండిగో విమానం ఢిల్లీకి 4 గంటలకు చేరుకోవాల్సి ఉంది. అయితే ఢిల్లీ విమానాశ్రయంలో ల్యాండ్ అయ్యే సమయంలో విమానం తిరిగి ఆకాశంలోకి ఎగరడం, పైగా గాలిలో 35 నిమిషాల పాటు చెక్కల్లు కొట్టడంతో ప్రయాణికులు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. అయితే తిరిగి ఎట్టకేలకు ఢిల్లీ విమానాశ్రయంలో ఆ విమానం లాండ్ కావడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. ఈ విమానంలో మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్, సీనియర్ కాంగ్రెస్ నేత లక్‌పతి యాదగిరిగౌడ్, పిసిసి ప్రధాన కార్యదర్శులు నాగభూషణంగౌడ్, ఆడమ్‌రాజ్ తదితరులు ఉన్నారు.

# ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్

>> తీవ్రమైన కడుపునొప్పి, వాంతులు,విరోచనాలు రావడంతో గమనించిన హాస్టల్ సిబ్బంది కల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స చేపట్టారు. హాస్ట ల్‌లో ఉన్న 91 మందిలో దాదాపు ఈ కిచిడి 50 మందికి పైగా తినడంతో 30 మందికి పైగా తీవ్రఅస్వస్థతకు గురై హాస్పటల్లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న విద్యార్థినుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనలకు గురయ్యారు. కల్లూరు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో అల్పాహారం తిని ఫుడ్ పాయిజన్ కావడంతో తీవ్ర అస్వస్థత గురై హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందం హుటాహుటిన కల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి విద్యార్థులను పరిశీలించి ఆమె కూడా డాక్టర్ అవతారం ఎత్తి తోటి వైద్యులతో విద్యార్థులను పరీక్షి ంచి చికిత్సను చేయడం జరిగింది. అనంతరం గిరిజన హాస్టల్ పరిశీలించి ఆహార పదార్థాలను, ఈరోజు జరిగిన విషయాన్ని తోటి విద్యార్థినిలను అడిగి తెలుసుకుని, ప్రతిరోజు విద్యార్థులకు పెట్టాల్సిన మెనూ కూడా సక్రమంగా పెట్టట్లేదని విద్యార్థులు ఫిర్యాదు చేయడంతో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద వార్డెన్‌పై తీవ్ర ఆగ్రహంవ్యక్తం చేశారు. హాస్టల్లో సక్రమంగా మెనూ అమలు చేయనందుకు, విద్యార్థుల పట్ల నిరక్ష్యంగా వ్యవహరిస్తూ, సోమవారం విద్యార్థుల్లో ఫుడ్ పాయిజన్ పట్ల నిరక్ష్యం వహించి వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఎమ్మెల్యే ఫిర్యాదు చేశారు. విద్యార్థినులను అందుబాటులో ఉన్న ఎఎంసి చైర్మన్,లోకల్ నాయకుల వాహనాల్లో, ఆటోల్లో, కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌కు తరలించడంతో పిహెచ్‌సి డాక్టర్ నవ్యకాంత్ కమ్యూనిటీ హెల్త్ హాస్పిటల్ డాక్టర్ రమేష్‌లు ఎండిఓ ఎమ్మార్వోల పర్యవేక్షణలో విద్యార్థినులకు చికిత్సను అందించారు. సమాచారం తెలుసుకున్న జాయింట్ కలెక్టర్ అజయ్‌యాదవ్ హాస్పిటల్‌కువచ్చి విద్యార్థినులను పరామర్శించి మెరుగైన వైద్యం అందిం చాలని సూచించారు.అల్పాహారం చేసి తోటి విద్యార్థినులు అస్వస్థతకు గురవటంతో మధ్యాహ్న భోజనానికి చేయటానికి భయపడుతున్న విద్యార్థినులకు ధైర్యం కల్పించడం కోసం ఎండిఓ చంద్ర శేఖర్,ఎమ్మార్వో పులి సాంబ శివుడు, డాక్టర్ నవ్య కాంత్,ఎంపిఓ రంజిత్ కుమార్ భోజనం చేసి విద్యార్థినులతో కూడా భోజనం చేయించారు.

## మొగుళ్ళపల్లి కస్తూర్బా గాంధీ విద్యార్థినులకు ఫుడ్ పాయిజన్

**చిట్యాల, ఆగస్టు 4 ప్రభాతవార్త:** మొగుళ్ళపల్లి మండలం కోర్కిశాలలోని కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగి 32 మంది విద్యార్థినీలు వాంతులు విరోచనాలతో తీవ్ర స్వస్థతకు గురయ్యారు. 18 మంది విద్యార్థినిలను మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆసుపత్రికి తరలించగా, మిగతా 14 మంది విద్యార్థినిలను చిట్యాల మండల కేంద్రంలోని సివిల్ ఆసుపత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు. సోమవారం ఉదయం విద్యార్థినిలకు కిచిడి తోపాటు టమాట పచ్చడి అల్పాహారంగా ఇచ్చారు. అల్పాహారం వచ్చిన పురుగుల మూలంగా విద్యార్థినిలు వాంతులు విరోచనాలతో అస్వస్థతకు గురయ్యారు. పరిస్థితిని గమనించిన పాఠశాల ఉపాధ్యాయినీలు విద్యార్థినీలను ఆస్పత్రికి తరలించారు. మొగుళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చిట్యాల మండల కేంద్రంలోని సివిల్ ఆసుపత్రిలో అస్వస్థతకు గురైన విద్యార్థినీలను తరలించి చికిత్స అందిస్తున్నారు. 32 మంది విద్యార్థినీలు అస్వస్థతకు గురైన విషయాన్ని వారి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. తల్లిదండ్రు లు లబోదిబోమంటూ ఆస్పత్రులకు తరలివచ్చా రు. విషయం తెలుసుకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సివిల్ ఆసుపత్రికి చేరుకుని విద్యార్థినిలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిచిడీలో పురుగు వచ్చిం దని అల్పాహారం తీసుకున్న విద్యార్థినిలు స్వల్పంగా అస్వస్థతకు గురైన విషయాన్ని తెలుసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. విద్యార్థినీలు అందించిన సమాచారం మేరకు వంట మనుషుల లోపాన్ని గ్రహించడం జరిగిందని చెప్పారు. ఈ సంఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రస్తుతం విద్యార్థినీల పరిస్థితి క్షేమంగా ఉందని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

# దక్షిణ మధ్యరైల్వే ఎజిఎంగా బాధ్యతలు స్వీకరించిన సత్యప్రకాష్



**హైదరాబాద్ (ప్రభాత), ఆగస్టు 4, ప్రభాతవార్త:** ఇండియన్ రైల్వే సర్వీస్ ఆఫ్ ఇంజినీర్స్ (ఐఆర్ఎస్ఇ)కు చెందిన సత్యప్రకాష్ దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్‌గా సోమవారం రైల్ నిలయంలో బాధ్యతలు స్వీకరించారు. గతంలో సత్యప్రకాష్ దక్షిణ మధ్య రైల్వేలో చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా పనిచేశారు. ఐఐటీ ఢిల్లీ నుంచి సివిల్ ఇంజినీరింగ్‌లో బ్యాచిలర్ ఆఫ్ టెక్నాలజీ చేశారు. భారతీయ రైల్వేలో 35 సంవత్సరాలుగా విశిష్ట సేవలు అనేక ముఖ్యమైన పదవులను నిర్వహించారు. డైరెక్టర్ విజిలెన్స్, రైల్వే బోర్డు, ప్రాజెక్ట్ ఇన్‌ఛార్జ్ ఐ.ఆర్.సి.ఓ.ఎన్, మలేషియా, డైరెక్టర్, ట్రాక్, ఆర్.డి.ఎస్.ఓ మొదలైన పదవులలో బాధ్యతలు నిర్వహించారు. పశ్చిమ రైల్వేలో సురేందర్ నగర్‌లో అసిస్టెంట్ ఇంజినీర్‌గా తన ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించారు. నార్త్ సెంట్రల్ రైల్వేలో కూడా సేవలందించారు. ఆయన నిర్వహించిన కొన్ని ఇతర ముఖ్యమైన పదవులలో అలహాబాద్‌లోని సెంట్రల్ ఆర్గనైజేషన్ ఫర్ రైల్వే ఎలక్ట్రిఫికేషన్ (కోర్)కు ప్రిన్సిపల్ చీఫ్ ఇంజనీర్‌గా, పూణే లోని ఇండియన్ రైల్వేస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సివిల్ ఇంజినీరింగ్ (ఇరిసెన్)కు డీన్‌గా సేవలను అందించారు. సింగపూర్‌లోని ఐఎన్ఎస్ఈఎడి, మలేషియాలోని ఐసిఎల్ఎఫ్‌లల్లో శిక్షణ పొందారు. సత్యప్రసాద్ అలహాబాద్‌లోని సెంట్రల్ ఆర్గనైజేషన్ ఫర్ రైల్వే ఎలక్ట్రిఫికేషనల్‌లో ప్రిన్సిపల్ చీఫ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నప్పుడు ప్రతిష్టాత్మక రైల్వే మంత్రి అవార్డు పొందారు. వంతెనలపై లాంగ్ వెల్డెడ్ రైల్స్‌పై మూడు సాంకేతిక పత్రాలను ప్రచురించారు.

## వెలుగులోకి అఫ్ఘాన్ ముఠాల అక్రమాలు

## గోల్‌మాల్ రాకెట్‌లో కింగ్‌పిన్‌ను పట్టించిన సోషల్ మీడియా ఫొటో

# నకిలీ పాస్‌పోర్టు హబ్‌గా అకోలా

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** మహారాష్ట్రలోని తూర్పు భాగంలో గల అకోలా ప్రాంతం నకిలీ పాస్‌పోర్టులకు హబ్‌గా మారింది. ఇటీవల మధ్యప్రదేశ్ యాంటి టెర్రరిజం స్క్వాడ్ నిర్వహించిన దాడుల్లో ఈ విషయం బట్టబయలయ్యింది. ఇప్పటికే మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌లో వ్యాపించిన అఫ్ఘాన్ ముఠాల నెట్‌వర్క్ దీనిని నిర్వహిస్తున్నట్లుగా మధ్యప్రదేశ్ యాంటి టెర్రరిజం విభాగం పోలీసులు తేల్చారు. ఈ నెట్‌వర్క్ కింగ్‌పిన్‌గా వు న్న షోబత్ ఖాన్ అనే అఫ్ఘాన్ జాతీయుడిని మధ్యప్రదేశ్ యాంటి టెర్రరిజం విభాగం నాటకీయ పక్కీలో సోషల్ మీడియాలో ఇతను ఎకె 47 రైఫి ల్‌తో దిగిన ఫొటో ఆధారంగా పట్టుకుంది. ఈ క్రమంలో కీలక విషయాలు బయటకు వచ్చాయి. భారత్‌లో అక్రమంగా వుంటున్న అఫ్ఘాన్ జాతీ యుల సమావేశాలకు అకోలా కేంద్రంగా మారిందని మధ్యప్రదేశ్ యాంటి టెర్రరిజం విభాగం అధికారుల పరిశీలనలో తేలింది. మొదట పశ్చిమ బెంగాల్‌లో అక్రమంగా నివసిస్తున్న ఇక్బాల్, అక్బర్ అనే అఫ్ఘానిస్తానీలను షోబత్ అకోలాలో భేటీ అయినట్లు మధ్యప్రదేశ్ యాంటి టెర్రరిజం విభాగం వి చారణలో తేలింది. వీరిద్దరికి షోబత్ తనకు పరిచయం వున్న అక్రమార్కుల ద్వారా తప్పుడు పాస్‌పోర్టులు షోబత్ ఇప్పించాడని తేల్చింది. మొదట ఈ కేసులో అకోలాకు చెందిన ముగ్గురిని విచారించగా వారి ద్వారా షోబత్ పేరు వెలుగు చూసింది. షోబత్ అరెస్టు తరువాత అకోలా ప్రాంతం భా రత్‌లో అక్రమంగా వుంటున్న అఫ్ఘాన్ జాతీయులకు అక్రమంగా పాస్‌పోర్టులు పొందేందుకు అడ్డాగా మారిందని తేలింది. కాగా షోబత్ 2010లో భారత్‌కు అక్రమంగా వచ్చి జబల్పూర్‌కు వచ్చి అక్కడే స్థిరపడ్డాడు. అంతకు ముందు అతడు నాగ్‌పూర్, అకోలాలో కొంతకాలం వున్నాడు. ఈ కేసు కు సంబంధించి ఇప్పటి వరకు మధ్యప్రదేశ్ యాంటి టెర్రరిజం విభాగం ఆరుగురిని అరెస్టు చేయగా ఇందులో ముగుగ్రు అఫ్ఘాన్ జాతీయుల వుం డగా స్థానికులు దినేష్ గార్గ్, మహేంద్ర కుమార్, చందన్ ఠాకూర్‌లు వున్నారు. ఈ గోల్‌మాల్‌లో చందన్ ఠాకూర్ కీలకంగా వున్నాడు. ఇతను నల్ల కోటు ధరించి ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి తప్పుడు దరఖాస్తులు చేస్తుంటాడని మధ్యప్రదేశ్ యాంటి టెర్రరిజం విభాగం తేల్చింది. ఇక షోబత్ వ రకు వస్తే ఇతను నివాస ధృవపత్రం, జన్మదినపత్రం నకిలీవి సృష్టించి తాను జబల్పూర్ వాసినని చెప్పు కున్నాడు. దీని తరువాత ఈ పత్రాల సహాయంతో డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్టు, ఆధార్ కార్డు, పాన్ కార్డు, ఓటర్ ఐడి సంపాదించాడు. దీని తరువాత దినేష్ గార్గ్, మహేంద్ర కుమార్, చ ందన్ ఠాకూర్‌ల సహాయంతో తన అనుచరులైన అఫ్ఘాన్ జాతీయులకు జబల్పూర్‌లోనే పాస్‌పోర్టులు ఇప్పించాడు. ఇక ఈ కేసులో మరో కీలక విషయాన్ని మధ్యప్రదేశ్ యాంటి టెర్రరిజం విభాగం నిగ్గు తేల్చింది. నిందితులు తప్పుడు చిరునామాలతో పాస్‌పోర్టులకు దరఖాస్తు చేసుకోగా, పాస్‌పో ర్టులు పోస్టాఫీసుకు రాగానే పోస్టుమ్యాన్‌కు మూడు వేల రూపాయలు లంచం ఇచ్చి వాటిని తీసుకునే వారు.

ఈ కేసులో ఇప్పటికే అరెస్టయిన వారి లో అఫ్ఘాన్ జాతీయుడు అక్బర్ అనే వ్యక్తి తనకు పాస్‌పోర్టు వచ్చిన తరువాత ఈ ముఠాకు లక్షా 20 వేల రూపాయలు ఇచ్చినట్లు మధ్యప్రదేశ్ యా ంటి టెర్రరిజం విభాగం తేల్చింది. ఫేస్‌బుక్‌లో ఎకె 47 రైఫిల్‌తో ఇతను ఫోజు ఇచ్చిన ఫొటో వుండగా ఇది సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మొదట మధ్యప్రదేశ్ పోలీసులు, ఆ తరువాత మధ్యప్రదేశ్ యాంటి టెర్రరిజం విభాగం ఆరా తీయగా ఇతగాడు అఫ్ఘాన్ జాతీయుడని, భారత్‌లో అక్రమంగా వుంటూ తన దేశస్తులకు నకిలీపాస్ పోర్టులు ఇప్పిస్తున్నట్లు వెల్లడయ్యింది.

# సామాజిక సంస్కర్త శిబుసోరెన్

## మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క, పొన్నం ప్రభాకర్ ప్రభృతుల నివాళి

**హైదరాబాద్, ఆగస్టు 4 ప్రభాతవార్త:** జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబుసోరెన్ మరణం పట్ల పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ మంత్రి జూపల్లి కృష్ణారావు సంతాపం తెలిపారు. సామాన్యుల హక్కులు, ఆదివాసీ సమాజ ఉద్ధరణ కోసం శిబుసోరెన్ అలుపెరగని పోరాటం చేశారని, రాజకీయ నాయకుడిగానే కాక, సామాజిక సంస్కర్తగా ఆయన జీవితం ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం కలిగిన శిబు జీవితం ఎంతో ఆదర్శనీయమని, రాజకీయాల్లో అరుదైన వ్యక్తిగా ఆయన గుర్తుండిపోతారని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, శిబు కుటుంబ సభ్యులకు మంత్రి జూపల్లి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పోరాట పటిమకు ప్రతీకగా నిలిచిన కేంద్ర మాజీమంత్రి, జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబుసోరెన్ మృతి పట్ల పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఆదివాసీ హక్కుల కోసం నిరంతరంగా పోరాడిన ఆయన జీవితమే ఒక సందేశమని కొనియాడారు. శిబుసోరెన్ చూపిన మార్గం ఈనాటి తరాలకు మార్గదర్శిగా నిలుస్తుందన్నారు. శిబుసోరెన్ ఆకస్మిక మృతి పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జార్ఖండ్ ప్రత్యేక రాష్ట్ర సాధనలో, గిరిజనుల హక్కుల కోసం అలుపెరగని పోరాటాలు చేసిన శిబూ సోరెన్ మృతిపట్ల ఘన నివాళులు అర్పించి, తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఆయన కుమారుడు జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్‌కు వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. కేంద్ర మాజీమంత్రి, జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబుసోరెన్ మృతి పట్ల ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా విచారం వ్యక్తం చేశారు. శిబుసోరెన్ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. అడవి బిడ్డల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని మంత్రి పేర్కొన్నారు. పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన గొప్ప నేత..3 సార్లు ఝార్ఖండ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన శిబుసోరెన్ ఆ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని ఆయన గుర్తుచేసుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# రాజస్థాన్ సిఎంకు త్రుటిలో తప్పిన ప్రమాదం

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ ప్రయాణిస్తున్న చార్టర్డ్ విమానానికి తృటిలో పెను ప్రమాదం తప్పింది. ఫలౌడీ ఎయిర్‌పోర్ట్‌లో విమానం ల్యాండ్ అవ్వాల్సి ఉండగా పైలట్ పొరపాటున పక్కనే ఉన్న భారత వైమానిక దళానికి (ఐఏఎఫ్) చెందిన రన్‌వేపై విమానాన్ని దించారు. ఈ ఘటన గత గురువారం రోజు సాయంత్రం చోటుచేసుకోగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అయితే ఈ సంఘటనపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) తీవ్రంగా స్పందించింది. దీనిపై పూర్తి స్థాయిలో దర్యాప్తునకు ఆదేశించింది. రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ ఒక కార్యక్రమంలో పాల్గొనడానికి ఫలౌడీకి వెళ్లారు. సాయంత్రం 3 గంటలకు ఢిల్లీ నుంచి చార్టర్డ్ విమానంలో బయలుదేరారు. అయితే ఆయన ప్రయాణిస్తున్న చార్టర్డ్ విమానం ఫలౌడీ సివిల్ ఎయిర్‌స్ట్రిప్‌లో ల్యాండ్ అవ్వాలి. కానీ పైలట్ పొరపాటు కారణంగా విమానం సివిల్ ఎయిర్‌స్ట్రిప్‌కు బదులుగా 5 కిలో మీటర్ల దూరంలో ఉన్న భారత వైమానిక దళానికి చెందిన రన్‌వేపై దిగింది. అదృష్టవశాత్తు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ముఖ్యమంత్రి, విమానంలో ఉన్న ఇతర ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటనకు సంబంధించిన సమాచారం అందిన వెంటనే అధికారులు అంతా అప్రమత్తం అయ్యారు. డీజీసీఏ అధికారులు ఈ ఘటనపై విచారణను కూడా ప్రారంభించారు. ఈ ఘటనకు కచ్చితమైన కారణాలను కనుగొనాలని, పైలట్ పొరపాటుకు దారి తీసిన పరిస్థితులపై ఆరా తీయాలని ఆదేశించారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు అప్పుల వడ్డీ తగ్గింపునకు కేంద్రం సుముఖత

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు అప్పులపై వడ్డీ తగ్గించేకు కేంద్ర ప్రభుత్వం షర్తులతోసుముఖత వ్యక్తం చేసింది . రుణాల చెల్లింపు, రీ షెడ్యూల్ మార్పు చేస్తే ఆర్బీఐ నిబంధనల మేరకు కాళేశ్వరం ప్రాజెక్టు ఖాతా స్టాండర్డ్ నుంచి సబ్ స్టాండర్డ్‌కు డౌన్ గ్రేడ్ అవుతుందని కేంద్ర ఆర్థికశాఖ పేర్కొంది. తెలంగాణకు చెందిన కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు లోక్ సభలో కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు."కాళేశ్వరం ప్రాజెక్టు రుణాల పునర్ వ్యవస్థీకరణ చేయాలని తెలంగాణ ప్రభుత్వం నుంచి వినతులు వచ్చాయి. ప్రాజెక్టు స్పెషల్ పర్పస్ వెహికల్‌కు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ రుణాలు ఇచ్చాయి. పిఎఫ్సీ, ఆర్ఇసి లాంటి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థలు. వివిధ మార్గాల్లో నిధులను సేకరిస్తాయి. వాటికయ్యే ఖర్చుల ఆధారంగా వడ్డీ రేట్లను నిర్ణయిస్తారు. ప్రాజెక్టు పూర్తయ్యే సమయాన్ని ఇప్పటికే డిసెంబర్ 2024కు ఆర్ఇసి పొడిగించింది. ప్రాజెక్టు పూర్తయిన తర్వాతే రుణాలపై వడ్డీ రేట్ల తగ్గింపును పరిశీలిస్తాం" అని కేంద్ర ఆర్థిక శాఖ పేర్కొంది.

# తెలంగాణ వర్సిటీలో పిజి విద్యార్థిని ఆత్మహత్య

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** కామారెడ్డి బిక్నూర్‌లో ఉన్న తెలంగాణ యూనివర్సిటీ (టీయూ)లో ఓ పిజి విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్నారు. బీర్కూర్ మండలం కిష్టాపూర్‌కు చెందిన పిజి తెలుగు విభాగంలో సెకంట్ ఇయర్ చదువుతున్న అశ్విని(24) హాస్టల్‌గదిలో డోర్ మూసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. విద్యార్థులు చూసి ఆసుపత్రికి తరలించేందుకు సిబ్బంది లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. అత్యవసర సమయాల్లో ఆసుపత్రికి తీసుకువెళ్ళడానికి ఉపయోగించే వాహనాన్ని విద్యార్థులు ధ్వంసం చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# కెసిఆర్ ఒంటెత్తు పోకడతోనే కాళేశ్వరానికి ఈ దుర్గతి

## జనహిత పాదయాత్ర నెలకు నాలుగైదు రోజులు

## బిసి బిల్లుకు మద్దతు ఇచ్చి తోకముడిచిన బిజెపి నేతలు: పిసిసి చీఫ్ మహేష్‌కుమార్

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** భారత రాష్ట్ర సమితి అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఒంటెత్తు పోకడల వలన కాళేశ్వరం ప్రాజెక్టుకు ఈ దుర్గతి పట్టిందని పిసిసి చీఫ్ బొమ్మ మహేష్‌కుమార్ ఆరోపించారు. సోమవారం గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ కాళేశ్వ రం విషయంలో వాస్తవాలు బయటికి వచ్చాక దానిపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలి పారు. పిసి ఘోష్ రిపోర్టు పై కేబినెట్ భేటి లో చర్చించి ఆ ప్రాజెక్టు నిర్మాణంలోని అక్రమార్కులపై చర్యలు వంటి అంశలను నిర్ణయించే అవకాశం ఉంటందని వివరించారు. జనహిత పాదయాత్ర లో ప్రభుత్వ పథకాల పట్ల ప్రజల్లో సంతృప్తి కనిపించింది. పథకాలను ప్రస్తావిస్తూ అనేక చోట్ల ప్రజలు ప్రభుత్వాన్ని ప్రశంసించారు. ప్రజాభిప్రాయం తెలుసుకునేందుకు జనహిత పాదయాత్ర చేపట్టామని ఆయన చెప్పారు.

నెలకు నాలుగు ఐదు రోజులు జనహిత పాదయాత్ర విడతల వారీగా ఉంటుందని పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. బిసి ఉద్యమంలో కవిత పాత్ర ఏంటని ప్రశ్నించారు. బిసి ఉద్యమానికి ఎవరు మద్దతు ఇచ్చిన స్వాగతిస్తామని టిపిసిసి చీఫ్ అన్నారు. బిసి బిల్లుకి మద్దతు ఇచ్చిన బిజెపి ప్రజాప్రతినిధులు ఎందుకు తోక ముడిచారని మహేష్‌కుమార్ నిందించారు. కిషన్ రెడ్డి, రామచంద్ర రావు బిసి బిల్లు పై విషం కక్కుతుంటే బిజెపి బిసి ప్రజా ప్రతినిధులు ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. మైనార్టీల పేరు చెప్పి బిసి బిల్లును అడ్డుకోవాలని కిషన్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బిసిల ఓట్లు లేకుండా కిషన్‌రెడ్డి మళ్లీ ఎన్నికల్లో పోటీ చేసి గెలవగలడా? అని ఆయన ప్రశ్నించారు.

# ఎంపిహెచ్‌ఎ (ఫిమేల్) ఉద్యోగులకు స్పెషల్ ప్రమోషనల్ పోస్టు ఇంక్రిమెంట్లు ఇవ్వాలి

## కుటుంబ, ఆరోగ్య సంక్షేమ శాఖ కమిషనర్‌కు మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ విజ్ఞప్తి

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** వైద్య ఆరోగ్యశాఖలోని కుటుంబ, ఆరోగ్య సంక్షేమ శాఖ పరిధిలో పనిచేస్తున్న మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ (ఎంపిహెచ్‌ఏ)(ఫిమేల్) ఉద్యోగులకు రావల్సిన 12, 18 సంవత్సరాల స్పెషల్ ప్రమోషనల్ పోస్టు ఇంక్రిమెంట్స్‌ను వెంటనే ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి ఫసియుద్దీన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె యాదనాయక్, నాయకులు జి ప్రమీల, కె బలరాం, బి కృష్ణవేణి సోమవారం కుటుంబ, ఆరోగ్య సంక్షేమ శాఖ కమిషనర్‌కి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న ఎంపిహెచ్‌ఏ(ఫిమేల్)కు 6 వారాల ఎల్‌హెచ్‌వి ట్రైనింగ్ పూర్తి చేయలేదనే కారణంతో కారణంతో 12, 18 సంవత్సరాల స్పెషల్ ప్రమోషనల్ పోస్టు ఇంక్రిమెంట్స్ ఇవ్వడం లేదని.. ఫలితంగా 18 సంవత్సరాల సర్వీస్ పూర్తి అయిన కూడా పై క్యాడర్లో ప్రమోషన్ దొరకక కనీసం ప్రమోషనల్ క్యాడర్ ఇంక్రిమెంట్స్ లభించక ఎంపిహెచ్‌ఏ(ఫిమేల్) ఉద్యోగులు మానసికంగా చాల ఇబ్బందులుపడుతున్నారని తెలిపారు.

ఎంపిహెచ్‌ఏ(ఫిమేల్) క్యాడర్‌తో సమానంగా పనిచేస్తున్న ఎంపిహెచ్‌ఏ(మేల్) ఉద్యోగులకు ఎలాంటి డిపార్ట్ మెంటల్ ట్రైనింగ్ లేకుండా 12, 18 సంవత్సరాల స్పెషల్ ప్రమోషనల్ పోస్టు ఇంక్రిమెంట్స్ ఇస్తున్నారని గుర్తు చేశారు. వారిలాగే ఎంపిహెచ్‌ఏ(ఫిమేల్) ఉద్యోగులకు కూడా 12, 18 సంవత్సరాల స్పెషల్ ప్రమోషనల్ పోస్టు ఇంక్రిమెంట్స్ ఇవ్వాలని కమిషనర్‌కి విజ్ఞప్తి చేసినట్టు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాద నాయక్ తెలిపారు. అలా కుదరని యెడల రాష్ట్రవ్యాప్తంగా ఎవరైతే 6 వారాల ఎల్‌హెచ్‌వి ట్రైనింగ్ పూర్తి కాలేదో వారందరికి వెంటనే ఉమ్మడి జిల్లాల కేంద్రాలలో ఉన్నా ప్రాజెక్ట్ ఆఫీసర్ డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ టీమ్ కార్యాలయాలలో 6 వారాల ఎల్‌హెచ్‌వి ట్రైనింగ్ ఇప్పించుటకు తగు ఆదేశాలు జారీచేసి పెండింగ్‌లో ఉన్నా ఇంక్రిమెంట్స్ విడుదల చేయాలని కోరారు.

# సృష్టి కేసులో మరో డాక్టర్ అరెస్ట్

## విదేశాలకు పారిపోతున్న విజ్జులతను ఎయిర్‌పోర్టులో అదుపులోకి తీసుకున్న పోలీసులు

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో మరో డాక్టర్ విజ్జులతను పోలీసులు అరెస్ట్ చేశారు. డాక్టర్ నమ్రతపై నమోదైన కేసుల కారణంగా ఆమె హాస్పిటల్ లైసెన్స్‌ను డీఎంహెచ్‌వో గతంలోనే రద్దు చేశారు. ఈ క్రమంలో డాక్టర్ విజ్జులత పేరుపై డీఎంహెచ్‌వో నుంచి అనుమతులు తీసుకుని సికింద్రాబాద్‌లోని యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌ను తిరిగి ప్రారంభించారు. అక్రమ సరోగసీ, ఐవీఎఫ్, నవజాత శిశువుల విక్రయాల్లో డా.విజ్జులత ప్రధానంగా వ్యవహరించినట్లు సమాచారం. కేసు నమోదైన వెంటనే పరారీలోకి వెళ్లిన విజ్జులతపై గతంలోనే పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. అయితే సోమవారం విదేశాలకు పారిపోతుందనే సమాచారం మేరకు శంషాబాద్ ఎయిర్‌పోర్టు సిఐఎస్ఎఫ్ సిబ్బంది విజ్జులతను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆమెను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. డాక్టర్ నమ్రత సృష్టించిన అరాచకాలు వెలుగు చూడడం, ఆమెపై కేసులు నమోదైన నేపథ్యంలో బాధితులు ఒక్కొక్కరిగా వచ్చి తమకు జరిగిన అన్యాయంపై పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నారు. ఈ మేరకు గోపాలపురం పోలీసులు తాజాగా మరో 4 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. కాగా, డాక్టర్ నమ్రత ఐదు రోజుల కస్టడీ నేటితో ముగియనుంది.

# నేటి నుంచి ఎప్‌సెట్ ఫైనల్‌ఫేజ్ కౌన్సెలింగ్

## రేపు, ఎల్లుండి వెబ్‌ఆప్షన్లకు అవకాశం

## 10న సీట్ల కేటాయింపు

## రెండో విడతలో 83,521 మందికి సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీల్లో ఇంజనీరింగ్‌తోపాటు అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎప్‌సెట్-2025 కౌన్సెలింగ్‌లో భాగంగా నేటి(మంగళవారం) నుంచి ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్ జరగనుంది. బుధవారం సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నట్టు సాంకేతిక విద్య శాఖ కమిషనర్ శ్రీదేవసేన సోమవారం తెలిపారు. ఈ నెల 6, 7 తేదీల్లో వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. వెబ్‌ఆప్షన్లు ఇచ్చిన వారికి ఈ నెల 10న సీట్ల కేటాయింపు చేయనున్నారు. రెండో విడత కౌన్సెలింగ్‌లో భాగంగా 83,521 మందికి సీట్లు కేటాయించగా.. కన్వీనర్ కోటా సీట్లలో మరో 7974 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఎప్‌సెట్ కౌన్సెలింగ్‌లో భాగంగా 96,974 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించగా.. సెకండ్‌ఫేజ్‌లో 68,630 మందికి వెబ్‌ఆప్షన్లు ఇచ్చారు. రాష్ట్రంలో 91,495 కన్వీనర్ కోటా సీట్లు ఉండగా వారిలో వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారిలో 83,521 మందికి సీట్ల కేటాయింపు చేశారు. మరో 7974 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఫైనల్ ఫేజ్‌లో తెలంగాణ వర్సిటీలో కొత్తగా మంజూరు చేసిన ఇంజనీరింగ్ కాలేజీల్లో సీట్లను ఫైనల్‌ఫేజ్‌లో భర్తీ చేయనున్నారు.

# టిఎన్‌జిఒ రంగారెడ్డి జిల్లా కన్వీనర్‌గా ముజీబ్

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** టిఎన్‌జివో రంగారెడ్డి జిల్లాకు తాత్కాలిక కమిటీ కన్వీనర్‌గా ఎస్ఎం ముజీబ్ హుస్సేన్ని నియమించారు. కో కన్వీనర్‌గా కస్తూరి వెంకటే శ్వర్లును నియమించారు. టిఎన్‌జివో సంఘం రంగారెడ్డి జిల్లా బ్రాంచ్ అధ్యక్షుడు కె లక్ష్మణ్ జూలైలో పదవి విరమణ చెందిన నేపథ్యంలో, జిల్లా కార్యదర్శి గెజిటెడ్ ఆఫీసర్‌గా పదోన్నతి పొందినందున రంగారెడ్డి జిల్లా బ్రాంచ్‌కి అడాక్ కమిటీని నియమిస్తూ టిఎన్‌జివో కేంద్రం సంఘం నిర్ణయం తీసకుంది. జిల్లా కార్యవర్గ కాల పరిమితి సైతం జూన్ నెలలోనే ముగిసినందున టిఎన్‌జివో కేంద్ర సంఘ అధ్యక్షులు మారం జగదీశ్వర్ రంగారెడ్డి జిల్లాకు అడాక్ కమిటీని ఏర్పాటు చేస్తూ సోమవారం ఉతర్వులు ఇచ్చారు. రంగారెడ్డి జిల్లా అడాక్ కమిటీ మొట్టమొదటి సమావేశం సోమవారం రంగారెడ్డి జిల్లా టిఎన్‌జివో కార్యాలయంలో ఎస్ఎం హుసేని ముజీబ్ అధ్యక్షతన జరిగింది. అడాక్ కమిటీ రాబోయే 6నెలల లోపు వివిధ యూనిట్లను తిరిగి సభ్యులను కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పూర్తిచేసి.. యూనిట్ల వారిగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసి తదుపరి జిల్లా సంఘానికి ఎన్నికలు జరపటానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.

# దశాబ్దాలుగా బిసిలను మోసం చేస్తున్న పార్టీలు

## ఓడిపోయే సీట్లు కేటాయించి బలహీనులుగా కుట్ర

## త్వరలో బిసిలకు ప్రత్యేక రాజకీయ వేదిక : ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న తీన్మార్ మల్లన్న, సంగెం సూర్యారావు తదితరులు

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ బీసీలకు చేసిందేమీ లేదు అని 42 శాతం బీసీ రిజర్వేషన్లు కేవలం స్థానిక ఎన్నికల వరకు మాత్రమే కానీ చిత్తశుద్ధితో విద్యా, ఉద్యోగ, రాజకీయపరంగా అమలు చేసే అభిమతం కాంగ్రెస్ పార్టీకి లేదు అని తీన్మార్ మల్లన్న ఆరోపించారు. ఈమేరకు సోమవారం సోమాజి గూడ ప్రెస్‌క్లబ్‌లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల విష యంలో జరుగుతున్న పరిణామాలపై నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన దగ్గర నుండి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, ఆపైన వచ్చిన బిజెపి, తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీలు ఎప్పుడు బీసీలను మోసం చేస్తూనే ఉన్నాయని ఇక ఆపార్టీల అగ్ర వర్ణాల కుట్రలు సాగమని అన్నా రు. అత్యధిక మెజార్టీ ప్రజలు ఉన్న నియోజకవర్గాలలో బీసీలు గెలిచే పరిస్థితి ఉన్న అక్కడ ఎన్నికలలో సీట్లు కేటాయించకుండా బీసీలు ఓడిపోతారని ఒక అపోహ సృష్టించి అగ్రవర్ణాల నాయకులు అక్కడ బీసీలకు సీట్లు ఇవ్వకుండా మోసం చేస్తున్నారన్నారు, ఎక్కడైతే గెలవలేని పరిస్థితులు ఉన్నాయో అక్కడ సీట్లు కేటాయించి బీసీలు చేతకాని వారు అని దశాబ్దాలుగా ఒక కుట్రకు తెర తీసిన అన్ని పార్టీల నాయకుల భరతం పడతామని హెచ్చరించారు. బీసీలు అప్రమత్తంగా ఉండి రాజ్యాధికారమే లక్ష్యంగా తమ చైతన్యం ప్రదర్శిం చాలని విజ్ఞప్తి చేశారు. ఇక బీసీల కోసం ఒక ప్రత్యేక రాజకీయ వేదిక అవసరం ఉంది అని త్వరలోనే ఆ దిశగా అడుగులు పడనున్నాయని తెలిపారు. ఈకార్యక్రమంలో బిసి సమాజ్ అధ్యక్షులు సంగెం సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.


సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ T.G లిమిటెడ్

"ఆదా చేసిన విద్యుత్ ఉత్పత్తి సాధించినట్లే"

టెండర్ ప్రకటన నం: 07/2025-26

(A) Spec.T-55(G): ... SS సాలార్‌జంగ్ 33/11KV ... 33KV UG కేబుల్ వేయుట. (B) Spec.T-56(G): ... SD ... 33/11KV ... SS వద్ద PTR-II యొక్క పెంపుదల. (C) Spec.T-57(G): ... SD ... SS ... ITI KV11/33 వద్ద PTR-I యొక్క పెంపుదల. (D) Spec.T-58(G): ... SD ... 33KV ... 1నం. M+6 టవర్ ... DD కాలనీ, C-లేన్ ... 2 పోల్ ... 33KV DC OH లైన్ యొక్క షిఫ్టింగ్. (E) Spec.T-59(G): ... SS 33/11KV ... CRS యొక్క ఏర్పాటు. (F) Spec.T-60(G): (SC ...) SS ... 33/11KV ... 8MVA PTR ... (G) Spec.T-42(G): ... '25 నుండి మార్చి' 26కు ... SS 33/11KV వద్ద DE/L/ ... (H) Spec.T-43(G): ... '25 నుండి మార్చి' 26కు ... SS 33/11KV @ DE/L ... (I) Spec.T-20(A): O/DSS ... 33/11KV వద్ద అదనపు 8MVA PTR యొక్క ఏర్పాటు. (J) Spec.T-21(A): SS O/D ... 33/11KV వద్ద అదనపు 8MVA PTR యొక్క ఏర్పాటు. (K) Spec.T-61: ... & ... & ... నం: 10. (L) Spec.T-62/25-26: ... B ... (M) Spec.T-63/25-26: AC/DC ... (... 317 ...) (తదుపరి వివరాలకు దయచేసి వెబ్‌సైట్ (https://tgsouthernpower.org) వీక్షించండి. ఫోన్: 040-23431333/1112/1125)

DIPR.No.5996-PP/CL/Advt/1/2025-26, తేది: 04.08.2025 సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్/SCADA



BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II, AT: TRIVENI COMPLEX, FIRST FLOOR, ABIDS, HYDERABAD

O.A.NO. 419 OF 2025

BETWEEN:

THE AXIS BANK LIMITED,

Having it office at # 5-4-183/184, 3rd Floor R. P. Road Secunderabad – 500 003 Represented by its Authorized Signatory Mr. Prakash Jadav S/o.Late Jadav Pandarinath Age about 33 Years, Occ : Deputy Manager - Legal Axis Bank Ltd., R/o. Secunderabad.

... APPLICANT

AND

1. G JYOTHI, D/o. Palemoni Yadayya, Aged about 40 years , Occ : Housewife, Plot No.231, Badangpet, Near Temple, Balapur, Ranga reddy, Telangana-5000058.
2. G SIDAIAH, S/o. G Pentaiah, Aged about 50 years , Occ : Business, Plot No.231, Badangpet, Near Temple, Balapur, Ranga reddy, Telangana-5000058.

... DEFENDANTS

To,

1. G JYOTHI, D/o. Palemoni Yadayya, Aged about 40 years , Occ : Housewife., Plot No.231, Badangpet, Near Temple, Balapur, Ranga reddy, Telangana-5000058.
2. G SIDAIAH, S/o. G Pentaiah, Aged about 50 years , Occ : Business, Plot No.231, Badangpet, Near Temple, Balapur, Ranga reddy, Telangana-5000058.

NOTICE

Please take notice that the Applicant had filed the above O.A seeking to direct the Defendants jointly and severally liable to pay an amount of Rs.50,27,452/- towards Loan Account No.CER000806556967 and others reliefs sought therein. The Hon'ble Debt Recovery Tribunal-II posted the above O.A on 01.09.2025 for your appearance.

Hence make it convenient to appear before the Hon'ble Debt Recovery Tribunal-II on 01.09.2025 at 10:30 a.m. either personally or through authorized Counsel or otherwise the matter will be adjudicated in due process of law.

Hence, this NOTICE.

[BY ORDER OF THE HON'BLE DEBT RECOVERY TRIBUNAL-II]

VEERA SHIVA KUMAR
ADVOCATE


# బిసిలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేస్తామంటే పూర్తి మద్దతిస్తాం

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** బిసిలకే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామంటే భాజపా పూర్తి మద్దతిస్తుందని బిజెపి రాష్రనట అధ్యక్షుడు రాంచందర్‌రావు స్పష్టం చేవారు. సోమవారం ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. ఢిల్లీలో కాంగ్రెస్ ధర్నాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్లో చేసినట్లే ఢిల్లీకి వెళ్లి నాటకాలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి బిసి రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేదన్నారు.

బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు పెట్టినప్పుడు ముస్లింలకు 10శాతం ఇస్తామని చెప్పలేదు. బిసిలకే 42 శాతం అమలు చేస్తామంటే పూర్తి మద్దతిస్తాం. ముస్లింలకు 10 శాతం ఇస్తే, 10 శాతం బిసిలకు అన్యాయం జరుగుతుందన్నారు. రిజర్వేషన్లను బిజెపి అడ్డుకుంటుందని కాంగ్రెస్ నేతలు చేస్తున్న ప్రచారాలను ప్రజలు నమ్మరని అన్నారు. ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టే ఉద్దేశం లేదని అన్నారు.

# సైబర్ నేరాల్లో 37 శాతం పెరుగుదల

## తెలంగాణలో 13 శాతం తగ్గుదల

## బాధితుల్లో ప్రైవేటు ఉద్యోగులు అధికం, వ్యాపారులది ద్వితీయ స్థానం

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సైబర్ నేరాలు పెరుగుతుండగా తెలంగాణలో మాత్రం భారీగా తగ్గినట్లు నేషనల్ సైబర్ క్రైం పోర్టల్, తెలంగాణ సైబర్ సెక్యూరిటీబ్యూరో (టిజిసిఎస్‌బి) అధ్యయనంలో వెల్లడయ్యింది. గత ఏడాదితో పోలిస్తే ఈ యేడాది మొదటి ఆరు నెలల్లో జాతీయ స్థాయిలో సైబర్ నేరాలు 37 శాతం పెరగగా తెలంగాణ వరకు వస్తే 13 శాతం తగ్గాయి. సైబర్ సెక్యూరిటీ బ్యూరో తీసు కున్న చర్యలు, నిందితులను పట్టుకునేందుకు ఈ విభాగం దేశవ్యాప్తంగా చేబట్టిన స్పెషల్ ఆప రేషన్‌లు, నేరగాళ్లతో పాటు వారి అనుచరుల బ్యాంకుల ఖాతాలను జప్తు చేయడం, అందులోని నగదును జప్తు చేయడం ఇందుకు కారణంగా నేషనల్ సైబర్ క్రైం పోర్టల్ పేర్కొంది. ఇక సైబర్ నేరాల్లో బాధితులుగా వుంటున్న వారిలో ప్రైవేటు ఉద్యో గులే అధికంగా వుంటున్నారు. వీరి తరువాత చిరు వ్యాపారులు, ఓ మోస్తరు వ్యాపారుల నుంచి బడా వ్యాపారులు ద్వితీయ స్థానంలో వున్నట్లు నేషనల్ సైబర్‌క్రైం పోర్టల్ నివేదిక వెల్లడించింది. తెలం గాణలో ఈ ఏడాది జనవరి నుంచి జూన్ నెల వరకు నమోదైన సైబర్ నేరాలపై విశ్లేషించిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో, నేషనల్ సైబర్ క్రైం పోర్టల్ ఈ నివేదికను వెల్లడించింది. రాష్ట్రంలో ఈ ఏడాది మొదటి ఆరు నెలల్లో 37,928 సైబర్ నేరాలకు సంబంధించిన ఫిర్యాదులు అందగా వీటి ఆధారంగా 6138 కేసులు నమోదు చేశారు. ఈ కేసులకు సంబంధించి సైబర్ నేరగాళ్లు 618 కోట్ల రూపాయలను కొల్లగొట్టారు. ఇక ఈ కేసులకు సంబంధించి సైబర్ బాధితుల్లో 4289 మంది ప్రైవేటు ఉద్యోగులు ఉండగా ఇందులో 782 మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు వున్నారు. వీరి తరువాత స్వయం ఉపాధి పొందుతున్న వారు 1355 మంది వుండగా 1339 మంది వ్యాపా రులు, 1253 మంది విద్యార్థులు, 1037 మంది గృహిణులు, 406 మంది ప్రభుత్వ ఉద్యోగులు వున్నారు.

### సైబర్ నేరగాళ్లలో 93 మంది తెలంగాణకు చెందిన వారు

ఇక ఈ యేడాది సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇప్పటి వరకు దేశంలోని ఆయా ప్రాంతాలకు చెందిన 228 మందిని అరెస్టు చేయగా ఇందులో 93 మంది తెలంగాణకు చెందిన వారున్నారు.

వార్త

సలహా ఇచ్చేటప్పుడు విచక్షణ పాటించాలి, స్వీకరించేటప్పుడు వినమ్రంగా ఉండాలి.

- స్వామి వివేకానంద

# కష్టాల సాగులో తిప్పలెన్నో!

ఉత్తమ్ కేతీ, మధ్యం వ్యాపారి, అధమ్ ఉద్యోగి' అన్నారు వెనుకటికి పెద్దలు. ఏ కుటుంబంలో ముగ్గురు పిల్లలు ఉంటే అందులో తెలివిగల ఉత్తముడైన వాడిని వ్యవసాయానికి, మధ్యమంగా ఉన్నవాడిని వ్యాపారంలోకి, ఈ రెండు పనులూచేతకాని వాడిని అధమంగా ఉద్యోగంలోకి పంపాలని పాతకాలం పెద్దలుభావించేవారు. అలాగే చేసేవారు. కానీ ఈనాటి పరిస్థితులు అందుకు పూర్తి విరుద్ధంగా మారిపోయాయి. ఏ అవకాశం లేక, జీవనోపాధి లేక, మరోదారి లేక, విధిలేని పరిస్థితుల్లోనే అధికశాతం యువత వ్యవసాయంలో మిగిలిపోతున్నారు. స్వాతంత్ర్యం సాధించి ఎనిమిది దశాబ్దాలు పూర్తికావస్తున్నా సాంకేతికంగా ఎంతో అభివృద్ధి సాధించామని చెప్పుకుంటున్నా రైతుల జీవనం రోజురోజుకు దినదినగండంగా మారిపోతున్నది. ఎన్ని ప్రాజెక్టులు కట్టినా, మరెంతగా సాగునీటి సౌకర్యాలను పెంపొందించినా నేటికీ వ్యవసాయం దైవాధీనంగానే కొనసాగుతున్నది. వరుణదేవుడు దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన పరిస్థితుల నుంచి అధిక శాతం రైతులు నేటికీ బయటపడలేకపోతున్నారు. ప్రధానంగా పర్యావరణంలో సంభవిస్తున్న మార్పుల కారణంగా రుతుపవనాలు గతులు తప్పుతున్నాయి. అయితే అనావృష్టి, లేకుంటే అతివృష్టిగా అన్నట్లుగా ప్రకృతి వ్యవహరిస్తున్నది. అయితే ఈయేడాది రోహిణికార్తె కంటేముందే వర్షాలు ఆరంభం కావడంతో రైతులు ఉత్సాహంతో ఖరీఫ్ సాగుకు ముందుకు సాగారు. అంతేకాదు అటువాతావరణ శాస్త్రజ్ఞులు కానీ, ఇటు పంచాంగ పండితులు కానీఈసారి సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని సెలవివ్వడంతో రైతుల్లో నూతనోత్సాహం రేకెత్తించింది. మొత్తంమీద ఈ యేడాది సాగు ఆశాజనకంగా ఉంటుందని ఆశించారు. దీంతో రైతులు జొన్న, మొక్కజొన్న, రాగి, పెసర లాంటి మెట్ట పంటలతోపాటు పత్తి, మిర్చి వంటి వాణిజ్యపంటలు విత్తడమేకాక వరినారు కూడా పెద్దఎత్తున పోశారు. ప్రభుత్వపరంగా రైతులకు రుణసహాయం అంతంత మాత్రమే అయినా తలతాకట్టుపెట్టి, ప్రైవేట్‌వ్యక్తుల నుండి అప్పులు తెచ్చి సాగు చేశారు. ఎరువులు, క్రిమిసంహారక మందుల కొరత లేకుండా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలన్నీ తీసుకుంటామని పాలకపెద్దలు హామీలిచ్చారు. కాంప్లెక్స్ ఎరువుల కొరత లేకపోయినా యూరియా కొరత తీవ్రంగానే ఉంది. రైతులు లైన్లల్లో గంటల తరబడి నిలబడి పరిమితంగా యూరియా బస్తాలు తీసుకోవాల్సి వస్తున్నది. అవసరం మేరకు సరఫరా జరగడం లేదనే చెప్పొచ్చు. అది రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతారాహిత్యమని కేంద్రం. లేదు రాష్ట్ర ప్రభుత్వం కోరినంత యూరియా పంపినట్లుకేంద్రం చెబుతున్నది. ఈ పరిస్థితుల్లో గంపెడు ఆశతో ఎదురు చూస్తున్న వర్షాలు కన్పించకుండాపోయాయి. అయినా రైతులు ఆశతో ఈ రోజుకాకపోతే రేపు వర్షాలు వస్తాయి, కాలం మళ్లీ వెనక్కురాదనే ఉద్దేశ్యంతో వ్యవసాయ కార్యక్రమాలు కొనసాగిస్తూనే ఉన్నారు. ఇంకొకపక్క శ్రీశైలం, జూరాల, నాగార్జున సాగర్ లాంటి ప్రాజెక్టులు నిండి నీటి కళతో కళకళలాడుతున్నాయి. ఆ ఆయకట్టు రైతులకునీటి విషయంలో ఇబ్బందులు లేవు. కానీ మెట్టపంటల రైతుల పరిస్థితి ఏమిటి? లక్షలాది ఎకరాల్లో కోట్లాది రూపాయల వ్యయంతో విత్తినపంటల మొక్కలు వాడుమొఖం పడుతున్నాయి. నీటి చినుకు కోసం అర్రులు చాస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో కుండలతో నీరుతెచ్చి పోసి మొలకలను కాపాడుకుంటున్నారు. ముఖ్యంగా పత్తి, మిర్చి రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో మెట్టపంటలు మాడుబారిపోతున్నట్లు వార్తలు అందుతున్నాయి. కానీ రోజూ మబ్బులు కన్పిస్తున్నాయి. ఆశలు పెంచుతున్నాయి. ఆకాశంవైపు రైతులు ఎదురు చూస్తూనే ఉన్నారు. కానీవర్షాలు మాత్రం ఇతర రాష్ట్రాల్లో భారీగా కురుస్తున్నాయి. ఉత్తరాది రాష్ట్రాలతోపాటు విదేశాల్లో కూడా ఈవర్షాలతో వస్తున్న వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. అయితే సోమవారం నుండి తెలుగురాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలు కొన్ని ప్రాంతాల రైతులకు ఊరటనిస్తున్నాయి. ఈ వర్షాలు కుంభవృష్టిగా కురిస్తే మెట్టపంటలకు మళ్లీ ఇబ్బందులే. ప్రకృతి సహకరిస్తేనే అన్నదాతలు బయటపడతారు. ఇదంతా ఒక ఎత్తు అయితే మరోపక్క తోటి మనిషి చేస్తున్న దోపిడీతో రైతులు కుదేలైపోవడం సర్వసాధారణమైంది. విత్తేదగ్గర నుంచి విక్రయించే దాకా అనేక మోసాలకు లోనవుతున్నారు. మరో జీవనోపాధి లేక, రాక, ఏ అవకాశం లేకనే గ్రామాల్లోనే ఉంటున్నారు. ఈ పరిస్థితికి విధానాలనే కారణమనే విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా సంస్కరణలు ప్రారంభించినప్పటి నుంచి వ్యవసాయం మరింత క్షీణిస్తుందనే వాదనలు వినిపిస్తున్నాయి. అలాని పాలకులు వ్యవసాయం పట్ల ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. అటు కేంద్రం కానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు కానీ రైతు సంక్షేమమే తమ ధ్యేయమని చెప్పుకుంటూ ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి లక్షలాది కోట్లు వెచ్చించారు, వెచ్చిస్తున్నారు. సబ్సిడీలతో వ్యవసాయ పరికరాలు అందించే కార్యక్రమం ఏనాటి నుంచో కొనసాగుతున్నది. ఉచిత విద్యుత్, రైతు భరోసా, రుణ మాఫీ లాంటి పథకాలు ప్రవేశపెట్టి రైతులను ఆదుకునేందుకు తెలుగు రాష్ట్రాల్లో కూడా ఎన్నోప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇంతచేస్తున్నా, ఇన్ని ప్రోత్సాహకాలు ఇస్తున్నా రైతుల పరిస్థితి ఏమాత్రం ఆశాజనకంగా లేదు. రోజురోజుకు అన్నదాత కృంగిపోతున్నాడు. ఆత్మహత్యలు జోరందుకుంటున్నాయి. ఇప్పటికైనా పాలకులు మూలాల్లోకి వెళ్లి ఆలోచించాలి. రైతులకు కావాల్సింది వాచా వాత్సల్యం కాదు. రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోవడం దేశానికి ఏమాత్రం క్షేమంకాదు.

సంకల్ప బలం ఉన్నవారు అన్నిటినీ తనకు అనుకూలంగా మలచుకోగలరు. సంకోచించే మనస్సుతో పనిచేసే వాడికి కార్యనాశనం తప్పదు.



సోక్రటీస్

భయం వల్ల పొందే ఆధిపత్యం కంటే, అభిమానంతో లభించే ఆధిపత్యం ఎన్నో రెట్లు ఉత్తమమైనది.



మహాత్మా గాంధీ

## ప్రజావాక్కు



### పంట పొలాల్లో కరెంట్ పోల్స్

రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని గ్రామాలలో పంట పొలాల్లో మధ్యలోమెయిన్ లైన్ కరెంటుపోల్స్ ప్రమాదకరంగా వుండి వంగి ఉన్నాయి. అసలే ఇది వానాకాలం. ఈ సమయంలో ప్రమాదవశాత్తు భారీ వర్షానికి గాని, ఈదురు గాలులకు గాని వైర్లు తెగి, నేల మీద పడితే మనుషుల, పశువుల ప్రాణాలుపోయే ప్రమాదంలేకపోలేదు. గతంలో ఎంతోమంది మృత్యువాత పడ్డారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని సంబంధిత ట్రాన్స్‌కో అధికారులు తక్షణమే స్పందించాలని రైతులు కోరుతున్నారు. ఇందులో భాగంగా ప్రమాదాలు జరగకుండా వెంటనే అధికారులు ఫీల్డ్ విజిట్ చేసివంగి ఉన్న కరెంటుస్థంభాలను గుర్తించి సరిచేయాలి.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్‌పల్లి జిల్లా

### జూనియర్లకు తక్కువ జీతం ఉండాలి

పంతొమ్మిదివందల తొంభైఆరు డీఎస్సీ ద్వారా నవంబర్ ఒకటవ తారీఖున సెకండరీ టీచర్లుగా జాయిన్ అయ్యి 2002 నవంబర్ 1న స్కూల్ అసిస్టెంట్లుగా ప్రమోషన్ పొందిన టీచర్లు తమ జూనియర్ల కంటే తక్కువ వేతనం పొందుతూ ఉన్నారు. దానికి ప్రధాన కారణాల్లో ఒక కారణం అప్రెంటిస్ టీచర్లకు రెండు సంవత్సరాల అప్రెంటిస్ కాలానికి ఇచ్చిన రెండునోషనల్ ఇంక్రిమెంట్లు రెండు సంవత్సరాల అప్రెంటిస్ కాలం పూర్తిఅయిన తర్వాత వారికి ఇవ్వబడిన తొలి జీతానికి ఒకేసారి రెండు ఇంక్రిమెంట్లు నోషనల్‌గా కలపడంవల్ల జరిగింది. పిఆర్సి వలన లోపాలు ఏర్పడినప్పుడు కమిటీవేస్తారు. ఆ కమిటీ అధికారులు కూడా సరిగా వివరణ ఇవ్వకపోవడం వల్ల ఇలాంటి ఇబ్బందులుజరుగుతున్నాయి. ఏదిఏమైనప్పటికీ సీనియర్లకు ఎక్కువ జీతం జూనియర్లకు తక్కువ జీతం ఉండాలి.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### చమురు నిల్వలపై ఆధిపత్యం

పశ్చిమాసియా మంటలు వచ్చే కాలంలో కూడా ఆరే సూచనలు కనిపించడం లేవు. ఒకవైపు అస్తిత్వ కాంక్ష, ఒకవైపు బలమైనశక్తిగా నిలవాలని ఇరాన్ కోరుకుంటుండగా మరోవైపు ఆధిపత్యంచేజారిపోతుంది అని అమెరికా లాంటి దేశాలు భయపడుతున్నాయి. వాటికి కావలసింది ఇరాన్ బలపడడం కాదు ఆ దేశంలో ఉన్న ఖనిజ ,చమురు నిల్వల పైన ఆధిపత్యం అని గమనించాలి.

- భారత అవినాష్, జనగామ

### లోపభూయిష్టం

పరిపాలనా సౌలభ్యం కోసం, రక్షణ కోసం, సంపద కోసం ఏ దేశమైనా కొన్ని అవసర చర్యలు తీసుకోకతప్పదు. అటువంటిది అమెరికన్ ట్రంప్ పాలన పదవిలోకి వచ్చినప్పటి నుండి తీసుకునే ప్రతి నిర్ణయం ప్రతీకార ధోరణిలోనే సాగుతోంది. కాని ప్రజాభీష్టానికి అనుగుణంగా మాత్రం లేదు. తప్పని సరిగా కొన్ని దేశాలు తమ సుంకాలు పెంచితే అత్యవసరం లేకపోయినా తానూ అధిక సుంకాలను ఇతర దేశాల మీద వడ్డించడం కక్ష సాధించినట్లుంది. భారత్ తనకు దగ్గర స్నేహితుడంటూనే 25 శాతం తన ఎగుమతుల మీద సుంకం విధిస్తూ తను ప్రేమించే పాకిస్థాన్‌మీద 19శాతం మాత్రమే వసూలు చేస్తాడట. ఇదెక్కడి న్యాయం? భారత్ రష్యా నుంచి చమురునుకొంటే పెనాల్టీ కట్టాలట. ఇది మరో వింత నిర్ణయం. అమెరికా మీదఆధారపడే చిన్న దేశాలు సైతం ట్రంప్ మీద విరుచుకుపడుతున్నాయి. భారత్ లాంటి పేరెన్నికగన్న పెద్ద ప్రజాస్వామ్యం అణిగిమణిగి ఉండటానికి కారణం ఏమిటి?

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### ఇది ఒక మిథ్య

8వ వేతన సంఘ సిఫార్సులు వాటి అమలుకు సంబంధించిన విషయాలు ఎవరికి తోచిన విధంగా దానిపై విశ్లేషణలు ఇస్తూ వీడియోలు, ఇన్‌స్టాగ్రామ్‌లు పెట్టేస్తూ ఏదో అక్కడికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు ఆకాశాన్ని తాకుతున్నాయి అంటూ విపరీత పనికి రాని జ్యోస్యాలు చెప్పుతూ ధరల పెరుగుదలకు, రాష్ట్ర ఉద్యోగులను రెచ్చ గొట్టే విధంగా ఉంటున్నాయి. ఏదో సామెత 'ఆలు లేదుచూలు లేదు'అన్నట్లుగా ఉంటోంది. కమిటీ వేస్తే కమిటీ సభ్యులకు తీరిక ఉండదు. వారు ఉంటే కాబినెట్ సభ్యులు ఉండరు, వీరు ఉంటే యూనియన్ లీడర్ ఉండరు.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

### ముదురుతున్న బనకచర్ల వివాదం

ఈ మధ్యకాలంలో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య బనకచర్ల ప్రాజెక్టువివాదంతీవ్రమవుతూ, ప్రజల్లో ఆందోళన పెరుగుతోంది. గోదావరి నదిలో వృథాగా సముద్రంలో కలిసిపోతున్న నీటిని వినియోగించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి బనకచర్ల ప్రాజెక్టును ప్రతిపాదించింది. ఇదే సమయంలో, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గోదావరిలో మిగిలిన నీటిని రెండు రాష్ట్రాలు వినియోగించుకోవచ్చని, కూర్చుని చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవచ్చని సూచిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# డిజిటల్ విద్య సాధ్యమేనా?

**సాంకేతిక విప్లవం ఇంకా వెనుకబడి ఉన్న అనేక పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో ప్రధాన సవాళ్లు ఉన్నాయి. ఉపాధ్యాయులు తరగతి గదిలో ఆధునిక విద్యా సాధనాలను ఉపయోగించడానికి వెనుకాడ తారు. అలా వెనకాడకుండా ఉండడానికి, సాంకేతిక పరిజ్ఞా నాలను ఉపయోగించడానికి, వారికి సరైన శిక్షణ ఇస్తున్నారు. గతంలో వనరులు, మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ లేకపోవడం వల్ల తరగతి గదులకు ఇంత సుసంపన్నమైన సాంకేతికత అందుబాటులో లేకుండా పోయింది. కానీ ప్రస్తుతం అలాంటి ఇబ్బంది ఏమీ లేదు. భారతదేశం డిజిటల్ మయమైంది. వేగవంతమైన సాంకేతిక పురోగతి యుగంలో మన పట్టణ కేంద్రాలు అభివృద్ధి చెందుతున్నందున, నగరాలు, గ్రామీణ ప్రాంతాల మధ్య ఉన్న విస్తారమైన విద్యా అంతరాన్ని తగ్గించడంపై మనం దృష్టి పెట్టవలసిన సమయం ఆసన్నమైంది.**



డాక్టర్ మోటె చిరంజీవి

కాలం మారుతుంది, కాలానికి అనుకూలంగా విద్యలో కూడా అనేక మార్పులు వస్తున్నాయి. రోజు రోజుకు విద్యార్థుల్లో కూడా కాంపిటీషన్ పెరుగుతుంది. దాన్ని అధిగమించడానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు అధ్యాపకులు. ఇలా పట్టణ ప్రాంతాల్లో ఉన్నటువంటి పాఠశాలలు మొదలుకొని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి పాఠశాలలకు కూడా డిజిటల్ తరగతులతో బోధన చేపట్టి, విద్యార్థుల్లో నైపుణ్యాలను అలవరుస్తున్నారు. కరోనా సమయంలో కూడా ఈ డిజిటల్ తరగతుల కీలకంగా పని చేశాయి. గూగుల్, జూమ్ యాప్ ద్వారా ఇంటిదగ్గర ఉన్నటువంటి పిల్లలకు సైతం పాఠాలు బోధించారు. ఈ విధంగా ఆన్‌లైన్ క్లాసులకు ఆజ్యం పోయడం జరిగింది. ఇలా పాఠశాల, కళాశాల విద్యార్థులకు ఇంట్లోనే పాటలు వినేటువంటి పరిస్థితి కలిగింది. ప్రైవేటు పాఠశాలలే కాకుండా ప్రభుత్వ, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో కూడా విద్యార్థులకు సులభతరంగా విద్యా బోధనలు అందించడానికి పలు రకాలుగా పాఠాలను బోధిస్తున్నారు. అందులో సులభతరంగా విద్యాబోధన చేయడానికి ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ బోర్డులు ఏర్పాటు చేయడంతో ప్రభుత్వ పాఠశాల తరగతి గదుల్లో డిజిటల్ విప్లవం వచ్చింది అనడంలో అతిశయోక్తి లేదు. విద్యార్థులకు సులభతరంగా పాఠ్యాంశాలు బోధించడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. విద్యలో సాంకేతిక పురోగతి కోసం పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు ఐక్యంగా నిలబడి, అధ్యాపకులు సైతం అండగా ఉన్నప్పుడు మాత్రమే ఇది సాధ్యమవుతుంది. అందుకోసం అధ్యాపకులకు నూతన టెక్నాలజీని కూడా బోధిస్తున్నారు. సాంకేతిక విప్లవం ఇంకా వెనుకబడి ఉన్న అనేక పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో ప్రధాన సవాళ్లు ఉన్నాయి. ఉపాధ్యాయులు తరగతి గదిలో ఆధునిక విద్యా సాధనాలను ఉపయోగించడానికి వెనుకాడతారు. అలా వెనకాడకుండా ఉండడానికి, సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించడానికి, వారికి సరైన శిక్షణ ఇస్తున్నారు. గతంలో వనరులు, మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ లేకపోవడం వల్ల తరగతి గదులకు ఇంత సుసంపన్నమైన సాంకేతికత అందుబాటులో లేకుండా పోయింది. కానీ ప్రస్తుతం అలాంటి ఇబ్బంది ఏమీ లేదు. భారతదేశం డిజిటల్ మయమైంది. వేగవంతమైన సాంకేతిక పురోగతి యుగంలో మన పట్టణ కేంద్రాలు అభివృద్ధి చెందుతున్నందున, నగరాలు, గ్రామీణ ప్రాంతాల మధ్య ఉన్న విస్తారమైన విద్యా అంతరాన్ని తగ్గించడంపై మనం దృష్టి పెట్టవలసిన సమయం ఆసన్నమైంది. ప్రపంచీకరణ ద్వారా గుర్తించబడిన యుగంలో, ఏ బిడ్డ అయినా, వారి భౌగోళిక అంశాలతో సంబంధం లేకుండా, నాణ్యమైన విద్యకు దూరంగా ఉండకూడదనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యపై ఎక్కువ నిధులు కేటాయిస్తూ, అందులో చదువుతున్నటువంటి విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంతో కూడినటువంటి విద్యను అందుబాటులోకి తెచ్చింది. ప్రభుత్వ పాఠశాలల్లో స్మార్ట్ తరగతి గదుల పరిచయం ఆశాకిరణంగా ఉద్భవించింది. ఈ వినూత్న సెటప్‌లు మన దేశంలోని మారుమూల



ప్రాంతాలలోని విద్యార్థులకు సాధికారతను కల్పిస్తాయి. దృశ్య, అభ్యాస అనుభవాలు, ఇంటరాక్టివ్ వాతావరణాల ద్వారా మెరుగైన అవగాహనను అందిస్తాయి. గ్రామీణ విద్యలో సాంకేతికతను సమగ్రపరిచే మార్గంలో సవాళ్లు లేకుండా లేవు. పరిమిత మౌలిక సదుపాయాలు, నిరంతర విద్యుత్ సరఫరా నుండి డిజిటల్ అక్షరాస్యతకుఅడ్డంకులను అధిగమిస్తూ విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, బ్యాగులు ఇలా అన్ని సమకూర్చుతూ మరోపక్క బోధన పద్ధతుల్లో కూడా వినూత్న పద్ధతులు పాటించేలా అనేక విద్యా ప్రమాణాలను పాటిస్తూ, గురుకులాలలో విద్యార్థుల సంఖ్యను పెంచుతుంది. కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ స్కూళ్లను తీర్చిదిద్దడం జరిగింది. కంప్యూటర్ ల్యాబ్‌తో పాటు, ట్యాబ్ ద్వారా, బై జ్యూస్ కంటెంట్ విద్యార్థులకు బోధించేందుకు ప్రతి తరగతిగదిలో ఐఎఫ్ ప్యానల్, స్మార్ట్‌టీవీలను ఏర్పాటు చేసి విద్యను అందిస్తున్నారు. ప్రొజెక్టర్ ద్వారా లైవ్ క్లాస్‌లను కూడా అందుబాటులోకి తేవడం జరిగింది. విద్యార్థికి ఏదైనా అర్థంకానప్పుడు అడిగే విధంగా కూడా ఉండి, వారికి వచ్చిన డౌటును క్లారిఫై చేసుకోవడం జరుగుతుంది. విద్యార్థుల ఆదరణ సైతం డిజిటల్ పద్ధతుల ద్వారానే తీసుకోవడం జరుగుతుంది. ఈ విధంగా పాఠశాల విద్యార్థుల్లో మెరుగైన ర్యాంకులు రావడం, కళాశాల విద్యార్థులు నీట్, ఐఐటి వంటి పోటీ పరీక్షలలో మంచి ర్యాంకులు సాధించడం, విశ్వవిద్యాలయాలలో చదువుకునేటువంటి డిగ్రీ, పిజి, పిహెచ్‌డి విద్యార్థులు సైతం వారికి తెలియని విషయాలను సైతం తెలుసుకుంటూ వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకుంటున్నారు. ఈ విధంగా కరోనా సమయంలో ఇంట్లోనే ఉండి విద్యను నేర్చుకోవడం జరిగింది. ఇప్పుడు విశ్వవిద్యాలయాల్లో సైతం ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ ద్వారా విద్యార్థులకు ఆన్‌లైన్ పాఠాలు బోధిస్తున్నారు. 20వ శతాబ్దపు 3వ పారిశ్రామిక విప్లవం ఇంటర్నెట్ ఆటోమేషన్ టెక్నాలజీలను తీసుకువచ్చింది. డిజిటల్ టెక్నాలజీల విస్తృత వినియోగం కారణంగా, దీనిని డిజిటల్ విప్లవం అని కూడా పిలుస్తారు. కొత్త డిజిటల్ టెక్నాలజీల సహాయంతో ప్రస్తుత వ్యాపార ప్రక్రియలను మెరుగుపరిచే ప్రక్రియను డిజిటలైజేషన్ అంటారు. 20వ శతాబ్దంలో కంప్యూటర్లు విస్తృతంగా వాడుకలోకి వచ్చిన తర్వాత ఇది ప్రారంభమైంది. ఇంతకు ముందు భారత్‌లో ఎంతోమంది విద్యార్థులు పలు రకాల కారణాలతో అర్థాంతరంగా చదువుకు దూరం అయ్యేవారు. వారికోసం వారు చదువు కొనసాగించడానికి విశ్వవిద్యాలయంలో ఈ డిజిటల్ ఆన్‌లైన్ తరగతులు ఎంతగానో తోడ్పడుతుంది. ఇవే కాకుండా సీట్లు పొందినటువంటివిద్యార్థులు డిజిటల్ ద్వారా తమకు నచ్చిన విశ్వవిద్యాలయంలో గాని, విద్యాలయాలలో గాని, సంక్షేమ గురుకులాల్లో సీట్లు పొందుతున్నారు. ఈ విధంగా విద్యార్థులకు ఆన్‌లైన్ కోర్సులు విస్తృతంగా అందుబాటులోకి రావడం, ఆన్‌లైన్ కోర్సులను అందించడానికి కేంద్రం ఆధ్వర్యంలో 2016లో మాసీవ్ ఓపెన్ ఆన్లైన్ కోర్సెస్ వేదిక ఏర్పాటు చేశారు. రాబోయే రోజులలో అంతర్జాతీయ విద్యా సంస్థలతో డిజిటల్ పాఠాలను అందించినట్లయితే ఎంతగానో ఉపయోగపడుతుంది. అటువంటి పరిస్థితిని కరోనా సమయంలో చూసాం. ఇప్పుడు మళ్లీ వాడడం జరుగుతుంది. ఏది ఏమైనాప్పటికీ డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానం ప్రతి ఒక్కరికి ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇలా ఇంటర్నెట్ సౌకర్యం కలిగి ఉండి, విద్యార్థులకు మెరుగైన సేవలు అందిస్తున్నటువంటి గురుకులాలు, పాఠశాలలు ఉన్నత ప్రమాణాలు పాటించడమే కాకుండా వారిని సమాజంలో ఒక ప్రత్యేకమైన వ్యక్తిగా తీర్చిదిద్దుతున్నారు అధ్యాపకులు. వివిధ రంగాలలో ప్రభుత్వం చేపట్టిన అనేక కార్యక్రమాలు సమాజంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడమే కాకుండా, అణగారిన వర్గాలను ఉన్నతీకరించడానికి వివిధ సామాజిక వర్గాల మధ్య అంతరాన్ని తగ్గించడానికి డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంపై దృష్టి సారించాయి. ఈవిధంగా విద్యార్థులు, అధ్యాపకులు, డిజిటల్ వ్యవస్థలను ఉపయోగించి, వాటితో బోధించి, ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శప్రాయులుగా నిలుస్తున్నారు. •

# గాజా నరమేధానికి సహకరిస్తున్నదెవరు?

ఫిరోజ్ ఖాన్

గాజాలో ఇజ్రాయెల్ నరమేధానికి పాల్పడుతున్నది. వృద్ధులు, చిన్నారులు, మహిళలు అనే తేడా లేకుండా ప్రజలను హత్య చేస్తున్నది. ఇరవై నెలల కాలంలోనే 60 వేల మందిని పొట్టనబెట్టుకున్నది. అయితే ఇజ్రాయెల్ చేస్తున్న నరమేధానికి భారతదేశానికి చెందిన పలు కార్పొరేట్ కంపెనీల సహకారం ఉందనే తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. జేఎన్‌యూ, ఏఎంయూ, హైదరాబాద్ యూనివర్సిటీలతో పాటు బెంగుళూరు, ముంబైలోని చాలా విద్యాసంస్థల్లో, అనేక ప్రధాన నగరాల్లో ఈ కంపెనీలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఆయా కంపెనీల ఆఫీసుల ఎదుట సైతం ప్రొటెస్ట్స్ సైతం చేస్తున్నారు. ఆయా కంపెనీల ఉత్పత్తులను బాయ్ కాట్ చేయాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. అయితే ఇలాంటి ఆరోపణలపై ఆయా కంపెనీలు స్పందించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తున్నది. సైలెన్స్ దేనికి సంకేతం అనే ప్రశ్న ఉత్పన్నమవుతున్నది. మోనం అర్థాంగీకారమేనా? అనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ఇజ్రాయెల్, అక్కడి కంపెనీలతో వ్యాపార సంబంధాలు కలిగి, గాజా నరమేధానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకారమందిస్తున్నారని భారతదేశానికి చెందిన కొన్ని కార్పొరేట్ కంపెనీలపై ప్రధానంగా ఇలాంటి ఆరోపణలు వస్తున్నాయి. ఆయా కంపెనీలు ఇజ్రాయెల్, అక్కడి స్థానికత కలిగిన కంపెనీలతో వ్యాపార సంబంధాలు కలిగి ఉన్నాయి. ఈ కంపెనీలు ఇజ్రాయెల్ కు గాజాలో నరమేధానికి వాహనాలు, డ్రోన్స్, డిఫెన్స్ పరికరాలు వంటి వాటిని సరఫరా చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా సాంకేతిక, సైబర్ సెక్యూరిటీ సేవలు సైతం అందిస్తున్నట్లు సైతం విమర్శలు ఉన్నాయి. గాజా నరమేధంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకారమందిస్తున్నట్లు తీవ్రమైన ఆరోపణలు ఉన్నా ఆయా కంపెనీలు స్పందించడం లేదు. కనీస స్పష్టత ఇవ్వడం లేదు. తాము గ్లోబల్ మార్కెట్‌లో ఉంటున్నందున ఇజ్రాయెల్‌తో, అక్కడి కంపెనీలతో తమ వ్యాపార




సంబంధాలుసాధారణ వాణిజ్య కార్యకలాపాల్లో భాగమేనని ఆయా కంపెనీలు భావిస్తూ ఉండవచ్చు. అయితే ఈ అంశంపై బహిరంగంగా స్పందించడం ద్వారా వ్యాపార ఒప్పందా లకు ఆటంకం కలుగుతుందని ఆయా కంపెనీలు భయపడు తున్నాయనే విమర్శలు వస్తున్నాయి. జెనోసైడ్‌లో ఇజ్రా యెల్‌కు సహకారమందిస్తున్నారనే ఆరోపణలు వచ్చిన వాటి ల్లో భారత్‌కు చెందిన టాప్ కంపెనీలు ఉన్నాయి. ఆయా కంపెనీల్లో కోట్లాది మంది తమ నగదును పెట్టుబడిగా పెట్టి ఇన్వెస్టర్లుగా మారారు. అంతేకాకుండా కోట్లాది మందిఆయా కంపెనీల ఉత్పత్తులను వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయా కంపెనీలు తమ ఇన్వెస్టర్లు, వినియోగదారులకు జవాబు చెప్పాల్సిన అవసరం లేదా అనే ప్రశ్న ఉత్పన్న మవుతున్నది. అయితే బహిరంగంగా ట్రేడ్ చేయబడే సంస్థ లు పారదర్శకతను పాటించాల్సి ఉంటుంది. అంతేకాకుండా బాధ్యత కలిగిన వ్యాపార సంస్థలుగా తమను తాము చెప్పు కునే ఈ కంపెనీలు తమపై వచ్చిన ఆరోపణలకు కచ్చితంగా జవాబు చెప్పాల్సి ఉంటుంది. తద్వారా ఇన్వెస్టర్ల నమ్మకాన్ని కాపాడుకోవాలి. మరోవైపు ఈ ఆరోపణలు చట్టపరమైన ఫిర్యాదులుగా మారితే, ఆయా కంపెనీలు తమ వ్యాపార కార్యకలాపాలను బహిరంగంగా లేదా చట్టపరమైన వేది కలపై చెప్పాల్సిన అనివార్య పరిస్థితి నెలకొంటుంది. ఇజ్రా యెల్ సైనిక చర్యలను నరమేధంగా ఆరోపిస్తూ బాయ్‌కాట్, డైవెస్ట్‌మెంట్, శాంక్షన్స్ (బీడీఎస్) ఉద్యమం ప్రపంచ వ్యాప్తంగా బలపడుతున్నది. భారత కంపెనీలకు సంబంధించి కూడా దేశంలో నిరసనలు జరుగుతున్నాయి. బాయ్‌కాట్ మూవ్‌మెంట్ అనేది ప్రస్తుతం ఆయా కంపెనీలపై ఆర్థికంగా అంతగా ప్రభావం చూపెట్టడం లేదు. అయితే రిటైల్ స్టోర్‌ల వద్ద క్రమంగా నిరసనలు పెరిగితే వినియోగదారుల విశ్వాసం దెబ్బతినొచ్చు. ఆయా ప్రాంతాల్లో స్థానికంగా వ్యాపారంపై ప్రభావంపడొచ్చు. అంతేకాకుండా సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రతికూల ప్రచారం కంపెనీల బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీయొచ్చు. మధ్యప్రాచ్య దేశాల్లో ఆయా కంపెనీలకు ఉన్న వ్యాపార సంబంధాలు, ఒప్పందాలపైనా ఎఫెక్ట్‌పడొచ్చు. ఫలితంగా భవిష్యత్తులో ఆయా కంపెనీలు నష్ట పోయే ప్రమాదమున్నది. ఇందుకోసం ఇన్వెస్టర్ల నమ్మకాన్ని కాపాడేలా ఆయా కార్పొరేట్ కంపెనీలు తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్‌ఆర్), ఎన్విరాన్మెంటల్ సోషల్ గవర్నెన్స్‌ప్రమాణాలకు అనుగుణంగా పారదర్శకంగా వ్యవహరించాలి. మానవతా విలువలకు అనుగుణంగా ఈ ఆరోపణలపై స్పష్టతనివ్వాలి. •

# కొత్త పుంతలు తొక్కుతున్న మానవ అక్రమ రవాణా

హరి వెంకటరమణ

దేశంలో ఆంధ్రప్రదేశ్ మానవ అక్రమ రవాణాల గణాంకాలలో ఆంధ్రప్రదేశ్ ఏడవ స్థానంలోనూ, లైంగికత కోసం జరిగే అక్రమ రవాణా విషయంలో మూడవ స్థానంలోనూ వుంది. మానవ అక్రమ రవాణా నిరంతరం కొత్త రూపాలు తీసుకుంటోంది. అయితే కొన్ని రంగాలలో కొంత మంది అక్రమ రవాణాకి గురి అవుతున్నారని గుర్తించారు. అవి ప్రధానంగా వెట్టి కార్మికులుగా ఉండటం, ప్రధానంగా మన చుట్టూ ఇటువంటి కేసులు బయటపడుతూ ఇంకా సభ్య సమాజం ఉలిక్కిపడేట్టు చేస్తున్నాయి. వలసలు, పేదరికం, రుణభారం, స్థానిక అస్థిరతల కారణంగా స్వచ్ఛందంగానే వెట్టికార్మికులుగా తయారవుతున్నారు. ఆ తర్వాత యజమానుల నిర్బంధంలో హాహాకారాలు చేస్తున్నారు. రెండోది లైంగిక దోపిడీ మహిళలను, టీనేజీ అమ్మాయిలను వ్యభిచార గృహాలకు తరలించడం, నిర్బంధించడం, మసాజ్ పార్లర్లలో పనిచేయించడం, హోటళ్లు, ప్రేవేటు రిసార్టులలో వారిని ఇందుకు వినియోగించడం జరుగుతోంది. ఇందులో బాధితుల అసలు పేరును, గుర్తింపును కూడా నేరగాళ్లు చెరిపివేస్తున్నారు. ఒకవేళ ఈ చట్రం నుంచి వారు బయట పడినా తిరిగి తమ ఇళ్లకు వెళ్లడానికి వారికి కుదరడంలేదు. మానవ అక్రమ రవాణా బాధిత మహిళలు ఉండే వసతి గృహాలు వారికే నచ్చక వాటి నుంచి కూడా విముక్తం కావాలని వారు తప్పించుకుపోతున్నారు. బాల్యవివాహాలు, బలవంతపు వివాహాలు, ప్రేమ వివాహాలలోని మహిళలు, అమ్మాయిలు కూడా అక్రమరవాణాకు గురవుతున్నారు. వివాహ వ్యవస్థలో స్త్రీకి భద్రత ఉంటుందని ఆదాయ వనరులు తక్కువగా ఉన్న కుటుంబాలు అమ్మాయిలకు పెళ్లిచేస్తే ఆ పెళ్లి అనే బహుమతితో వారిని అక్రమ రవాణా చేస్తున్నారు. ఇక పట్టణ, గ్రామీణ, ఆదివాసీ ప్రాంతాలలో టీనేజ్ అమ్మాయిలను ప్రేమ పేరుతో ఆకర్షించి మెల్లిగా వ్యభిచారంలోకి, లేదా వ్యభిచార గృహాలకు తరలిస్తున్న కేసులు పోలీసులకు, స్వచ్ఛంద సంస్థల దృష్టికి వస్తున్నాయి. చాలా మురికివాడలు, గ్రామాలలో ఆ కేసును లేచిపోవడంగా చూస్తున్నారు. కానీ అది అక్రమరవాణా కోణంలో చూడవలసిన అవసరం ఉంది. బాలికలకు హార్మోన్ ఇంజక్షన్లు ఇచ్చి వారిని వ్యభిచార రొంపిలోకిదించుతున్నారు. పిల్లల అవయవాలు తొలగించి వారిని యాచకులుగా మారుస్తున్నారు. ఇంకా గృహసేవలకు, భిక్షాటన చేయడానికి పిల్లలను, అవయవ వ్యాపారం కోసం అమాయకులను సైతం అక్రమ రవాణాకు ఉపయోగిస్తున్నారు. ఇంకా రొయ్యల పరిశ్రమలలో సైతం వెట్టి కార్మికులు, అక్రమరవా



ణా బాధితులు అడపాదడపా బయట పడుతున్నారు. అలాగే ఇటీవల సైబర్ మోసాలకోసం విదేశాలకు రవాణా చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ యువతను కాంబోడియా, మయన్మార్, లావోస్, థాయిలాండ్ దేశాలకు తప్పుడు ఉద్యోగాల పేరుతో రవాణా చేసి తీరా వారిని అక్కడకు తీసుకు వెళ్లిన తరువాత సైబర్ మోసాలు చేయడానికి వారిని వినియోగిస్తున్నారు. ఒకవేళ వారు ఆ పనిలో నైపుణ్యత ప్రదర్శించకపోతే వారిని చిత్రహింసలు పెడుతున్నట్లు ఇటీవల ఈ సంఘటనల్లో బయటపడిన బాధితులు పేర్కొనడం గమనార్హం. నిరంతరం తప్పిపోతున్న పిల్లలు, యువతుల సంఖ్య ఏటికేడు ఎక్కువవుతోందే తప్ప తగ్గుముఖం పట్టడం లేదు. 2022లో ఆంధ్రప్రదేశ్‌లో 2,250 మానవ అక్రమ రవాణా కేసులు నమోదయ్యాయి. మొత్తం బాధితుల సంఖ్య 6,036 కాగా ఇందులో పిల్లలు 2,878 మంది, మహిళలు 3,158 మంది. విపత్తులు, రోడ్డుప్రమాదాల కన్నా అత్యంత ప్రమాదకరమైనదీ మనుషుల అక్రమ రవాణా లేదా అపహరణ. ఇది మనదేశంలోనే కాదు, ప్రపంచంలోని అనేక చోట్లఎన్నో ఏళ్లుగా వేళ్లూనుకుంది. దీని వెనుక అత్యంత కిరాతకమైన మాఫియా ముఠాలు పనిచేస్తున్నాయి. ఇది ఒక ప్రాంతానికో, రాష్ట్రానికో, అంతరాష్ట్రానికో పరిమితం కాదు. దేశాలు, ఖండాంతరాలే దాటుతున్నది. మనుషుల అక్రమ రవాణాకు సంబంధించిన వారి జాడ తెలియనప్పుడు ఆ తల్లిదండ్రుల గుండెకోత వర్ణనాతీతం. ఇలా ఎన్నో కుటుంబాలు, ఎందరో తల్లిదండ్రులు కన్నీటి గాథలు ఏటా ప్రతిధ్వనిస్తున్నా. మన ప్రభుత్వాలు ఈ విపత్తుపై దృష్టి పెట్టినదీ, కృషి చేసినదీ నామమాత్రమే. ఈ రాక్షసకాండను నిరోధించి, నేరగాళ్లను కఠినంగా శిక్షించేందుకు అనువైన చట్టాలు తీసుకురావాలని ఐక్యరాజ్యసమితి ఎప్పుడో తీర్మానించింది. ఈ ఒడంబడిక పైన మన దేశం సంతకం చేసింది. 1976నాటి వెట్టి చాకిరీ వ్యవస్థ (నిర్మూలన చట్టం), 1956 నాటి అనైతిక తరలింపు (నిరోధక) చట్టం. భారతీయ న్యాయ సంహితలోని పలు సెక్షన్లు అక్రమరవాణాపై కఠిన శిక్షలను ఖరారు చేసాయి. ఒకసారి అక్రమ రవాణా చట్రంలో ఇరుక్కున్న బాధితులు ఆ ట్రామా నుంచి బయటపడటం చాలా కష్టం, వారి పునరావాసం, పరిహారం వంటి అంశాలలో మన కృషి చాలా పేలవంగా వుంది. బాధితులకు పునరావాసం కల్పించే విషయంలోనూ మనం వెనుకబడి వున్నాం, కేవలం నాలుగు శాతం మంది మాత్రమే ఆర్థిక సహాయం అందుకున్నారు. మరో ఐదుశాతం మంది న్యాయ సహాయం అందుకున్నారు. సుమారు 12 కోట్లు ఇందుకోసం కేటాయించినా కేవలం ఇరవై లక్షలు మాత్రమే వినియోగించినట్లు గణాంకాలు వివరిస్తున్నాయి. సామాజిక చైతన్యం వున్న వ్యక్తులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వంతో కలిసి ఈ అంశంపై పనిచేయడం ఒక పరిష్కారం. మనకు ఇప్పుడు వున్న పదమూడుయాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్లతో పాటు మరికొన్ని ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. జిల్లా స్థాయిలో బాలల సంరక్షణ కమిటీలు, రాష్ట్ర బాలలహక్కుల కమిషన్లు, ఈ అంశంపై పూర్తి దృష్టి పెట్టి అక్రమరవాణా పట్ల జాగ్రత కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం ఉంది. లేదంటే బాలలు, యువత నిరంతరం ప్రమాదం అంచుల్లోనే తమ జీవితాలు కొనసాగించవలసిన దుస్థితి ఏర్పడుతుంది. •

# జార్ఖండ్ 'దిషోమ్ గురు' శిబుసోరెన్ కన్నుమూత



**గత జూన్ నుంచి మూత్రపిండాల వ్యాధితో ఆస్పత్రిలో చికిత్సపొందిన సోరెన్**

**మూడుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్న జెఎంఎం అధినేత**

**లోక్‌సభకు 8సార్లు ఎన్నికైన నేత**

**ప్రస్తుత సిఎం హేమంత్ సోరెన్ ఆయన కుమారుడే**

**రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ ప్రగాఢ సంతాపం**

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** ఝార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబూ సోరెన్ ఇకలేరు. ఝార్ఖండ్ ప్రత్యేక రాష్ట్రం కోసం అలుపెరగని పోరాటం చేసిన 81 ఏళ్ల శిబూసోరెన్ దిల్లీలోని గంగారాం ఆస్పత్రిలో తుది శ్వాస విడిచారు. ధీర్ఘకాలంగా ఆయన మూత్ర పిండాల సమస్యతో బాధపడుతున్న సోరెన్ దిల్లీలోని గంగారామ్ ఆస్పత్రిలో గడచిన జూన్‌నెలనుంచి చికిత్స పొందుతూనే ఉన్నారు. పరిస్థితి విషమించడంతో గడచిన వారం రోజులుగా ఆయన్ను ఐసియులోనే ఉంచి వైద్యని పుణుల బృందం పర్యవేక్షిస్తోంది. మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న శిబుసోరెన్‌కు ఇతరత్రా వృద్ధాప్యసమస్యలు కూడా చుట్టుముట్టడంతో సోమవారం తుదిశ్వాస విడిచినట్లు గంగారామ్ వైద్యులు ప్రకటించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఝార్ఖండ్ ముక్తిమోర్చా నెలకొల్పిన శిబూ సోరెన్, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు. 2004 నుంచి 2006 వరకు కేంద్ర మంత్రి గానూ సేవలదించారు. శిబూ సోరేన్ 40 ఏళ్ల రాజకీయ జీవితంలో లోక్‌సభకు 8 సార్లు ఎం పికయ్యారు. రెండుసార్లు రాజ్యసభ సభ్యు డిగా ఎంపికయ్యారు. ప్రస్తుతం ఆయన రాజ్య సభ సభ్యుడిగా కొనసాగుతున్నారు. ప్రస్తుతఝార్ఖండ్ సీఎం హేమంత్‌సోరెన్, శిబూ సోరెన్ కుమా రుడే. తన తండ్రి మృతిని సీఎం హేమంత్ సోరేన్ ఎక్స్ వేదికగా ప్రకటించారు. తాను ఈ రోజు అన్నీ కోల్పోయానంటూ పోస్ట్ చేశారు.

**ప్రధాని మోదీ సంతాపం:** శిబూ సోరెన్ మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు. అట్టడుగు స్థాయి నుంచి ప్రజల పట్ల ఉన్న అంకితభావంతో ఉన్నత స్థాయికి ఎదిగిన వ్యక్తి శిబు సోరెన్. ముఖ్యంగా గిరిజన వర్గాలు, పేదలు, అణగారిన వర్గాలకు సాధికారత కల్పిం చడం పట్ల ఆయనకు మక్కువ ఉంది. ఆయన మృతి బాధాకరం. ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌తో మాట్లాడి సంతాపం వ్యక్తం చేశా. ఓం శాంతి అని నరేంద్ర మోదీ ట్వీట్ చేశారు. ఆయన మరణ వార్త చాలా బాధకరం అని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కూడా ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

**వ్యక్తిగత జీవితం, రాజకీయ ప్రస్థానం:** 1944 జనవరి 11న హజారిబాగ్ జిల్లాలోని నేమ్రా గ్రామంలో జన్మించారు. ఆయన సంతాల్ గిరిజన తెగకు చెందినవారు. ఆయన తండ్రి సోమ్లాంగ్ ఓ పాఠశాల ఉపాధ్యాయుడిగా పనిచేసేవారు. చిన్నప్పటి నుంచే శిబూ సోరెన్ సామాజిక సేవ, గిరిజన సమాజ సంక్షేమం పట్ల ఆయన ఆసక్తి చూపేవారు. ఆయన సంతాల్ సుధవ్ సమాజ్‌ను స్థాపించారు. 1960ల చివరలో గిరిజనుల ప్రయోజనాల కోసం ధన్‌బాద్ జిల్లాలోని తుండి బ్లాక్‌లో ఒక ఆశ్రమాన్ని స్థాపించారు. ఆయనను అభిమానులు 'దిషోమ్ గురు' అని పిలుస్తారు. అంటే లీడర్ ఆఫ్ ద ల్యాండ్ అని అర్థం.

**1971:** జేఎంఎం ప్రధాన కార్యదర్శిగా నియామకం**1980:** దుమ్కా నియోజకవర్గం నుంచి తొలిసారిగా 7వ లోక్‌సభకు సోరెన్ ఎన్నికయ్యారు. 1986లో జేఎంఎం అధ్యక్షుడిగా సోరెన్ నియామకం జరిగింది. 1989, 1996 మధ్యలో మూడు సార్లు లోక్‌సభకు



ఎన్నికయ్యారు. 1996లో జేఎంఎం పార్లమెం టరీ నాయకుడిగా నియమితులయ్యారు. 1998 -2001 మధ్యకాలంలో సోరెన్ రాజ్యసభకు ఎన్నికయ్యారు. 2002లో 13వ లోక్‌సభ పోటీచేసి ఎన్నికయిన సోరెన్ 2004లో ఆరోసారి 14వ లోక్‌సభకు సోరెన్ ఎన్నిక య్యారు. 2004 మేలో కేంద్ర మంత్రివర్గ విస్తరణలో కేంద్ర బొగ్గు, గనుల మంత్రిగా పనిచేసారు. 2004 జులైలో కేంద్ర మంత్రివర్గం నుంచి రాజీనామాచేసి 2005 మార్చినెలలో ఝార్ఖండ్ ముఖ్యమంత్రిగా నియమితులయ్యారు. అయితే, మెజారిటీ లేకపోవడంతో 10 రోజుల్లోనే ఆయన రాజీనామా చేయాల్సి వచ్చింది. 2006 జనవరి 29 నవంబర్ 28న మళ్లీ బొగ్గు గనుల మంత్రిగా పనిచేశారు. 2006 నవంబర్ 29వ తేదీ వ్యక్తిగత కార్యదర్శి శశినాథ్ ఝా హత్యకేసులో నేరస్థుడిగా తేలి రాజీనామా చేసారు. 2007 జూన్ 25న దమ్కాలోని జైలుకు తరలిస్తుండగా బాంబుల దాడి జరిగింది. 2008 ఆగస్టు 27న మరోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు, కానీ ఆయన ఎమ్మెల్యే కాక పోవడం వల్ల జనవరి 12, 2009న రాజీనామా చేయాల్సి వచ్చింది. **2008:** లోక్ సభలో జేఎం ఎం పార్లమెంటరీ నాయకుడిగా వ్యవహరించారు. 2009లో 15వ లోక్‌సభకు ఏడోసారి ఎంపిగా ఎన్నిక య్యారు. అదే ఏడాది ఆగస్టు 31న కోల్, స్టీల్ స్టాం డింగ్ కమిటీ సభ్యుడుగా వ్యవ హరించారు. సెప్టెంబర్ 23న పార్లమెంటు సభ్యుల జీతాల కమిటీ సభ్యుడుగా కొనసాగారు. చివరకు 2009 డిసెంబర్ 30న మూడోసారి ఝార్ఖండ్ సీఎంగా ప్రమాణస్వీకారం చేసారు. **2010 మే 30:** బీజేపీ మద్దతు లభించకపోవడంతో రాజీనామా చేయాల్సి వచ్చింది. 2014లో దమ్కా నుండి 8వ సారి 16వ లోక్‌సభకు ఎన్నిక, బీజేపీ అభ్యర్థి సునీల్ సోరెన్‌ను 39,030 ఓట్ల తేడాతో ఓడించారు. 2014 అక్టోబర్ 7న ఆహారం, వినియోగవ్య వహారాల మంత్రిత్వశాఖ స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా వ్యవహరించిన సోరెన్ 2019 ఎన్నికల్లో సునీల్ సోరెన్ చేతిలో 47,590 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. 2020 సెప్టెం బర్‌లో పార్లమెంట్ వర్షకాల సమావేశ ప్రారం భంలో రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేసిన ఆయన అప్పటినుంచి ఎగువ సభ సభ్యునిగానే కొనసాగుతున్నారు.

# హేమంత్‌సోరెన్‌ను ఓదార్చిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** తండ్రి మరణంతో తీవ్ర దుఃఖంలో ఉన్న ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరామర్శించారు. ఆయన్ను ఆత్మీయంగా దగ్గరకు తీసుకుని, భుజం తట్టి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారిద్దరి మధ్య భావోద్వేగపూరిత వాతావరణం నెలకొంది. రాజకీయాలకు అతీతంగా ప్రధాని చూపిన ఈ ఆత్మీయత అందరినీ కదిలించింది. ఝార్ఖండ్ ముక్తి మోర్చా (జెఎంఎం) వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శిబూ సోరెన్ సోమవారం కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, ఢిల్లీలోని సర్ గంగా రామ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. గురుజీగా పేరుగాంచిన ఆయన మరణంతో ఝార్ఖండ్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. శిబూ సోరెన్ మరణవార్త తెలియగానే ప్రధాని మోదీ నేరుగా ఆసుపత్రికి చేరుకున్నారు. అక్కడ శిబూ సోరెన్ భౌతికకాయానికి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం, ఆయన కుటుంబ సభ్యులను, ముఖ్యంగా కుమారుడు హేమంత్ సోరెన్‌ను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కన్నీటిపర్యంతమైన హేమంత్‌ను ప్రధాని మోదీ ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని ఓదార్చారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. శిబూ సోరెన్ మరణం తీరని లోటని అన్నారు. గిరిజన వర్గాల సంక్షేమం కోసమే శిబూ సోరెన్ తన జీవితాన్ని అంకితం చేశారని, ఆ సేవలకు ఆయన ఎప్పటికీ గుర్తుండిపోతారని ప్రధాని కొనియాడారు. ఈ క్లిష్ట సమయంలో సోరెన్ కుటుంబానికి, ఆయన అనుచరులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదిం చాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# అమెరికాలో పెట్టుబడులకు సై అంటున్న భారతీయులు




**వాషింగ్టన్, ఆగస్టు 4:** అగ్రరాజ్యం అమెరికాలో పెట్టుబడులు పెట్టేందుకు భారతీయులు బాగా ఆసక్తి చూపుతున్నారు. ఉద్యోగాలకు అవసరమైన హెచ్1బి వీసాలు రావడం కష్టంగా మారినా.. వ్యాపారానికి అవసరమైన ఇబి-5 వీసాలకు మాత్రం డిమాండ్ తగ్గలేదని డేటా చెబుతోంది. త్వరలో వీటిని ట్రంప్ ప్రకటించిన గోల్డ్‌కార్డులతో భర్తీ చేయనున్న విషయం విదితమే. తాజాగా ఇబి-5 దరఖాస్తులకు సంబంధించిన డేటాను పరిశీలిస్తే గతంలో ఎన్నడూ లేనంతగా భారతీయులు దీనికోసం యేడాది వ్యవధిలో దరఖాస్తు చేసుకొన్నట్లు అర్థమవుతుంది. గతేడాది ఏప్రిల్ 2024 నుంచి భారతీయుల్లో దీనికి ఆదరణ పెరిగింది. యునైటెడ్ స్టేట్స్ ఇమిగ్రేషన్ ఫండ్ డేటా '2025 ఆర్థిక సంవత్సరం (అక్టోబర్ 2024 నుంచి జనవరి 2025)లో భారతీయుల నుంచి 1,200కు పైగా ఐ-526ఇ పిటిషన్లు వచ్చాయి' అని యుఎస్ఐఎఫ్ సిఎంఒ నికోలస్ మాస్ట్రోన్నీ-3 పేర్కొన్నారు.

ఇతర రకం వీసాల జారీలో పెద్దసంఖ్యలో బ్యాక్‌లాగ్ ఉండటంతో ఇబి-5కు డిమాండ్ పెరిగిందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యం గా హెచ్-1బి, గ్రీన్‌కార్డుల జారీ కష్టంగా మారడం కూడా దీనికి కారణమైంది. ఇప్పటివరకు ఇమిగ్రేషన్ సంస్థ వద్ద దాదాపు 1.1 కోట్ల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో వేగంగా లభించే ఇబి-5ను అమెరికా శాశ్వత నివాసానికి మార్గంగా ఎంచుకున్నారు. వాషింగ్టన్ కేంద్రంగా పనిచేసే 'ఇన్వెస్ట్ ఇన్ ది యుఎస్ఏ' సంస్థ డేటా ప్రకారం 2024లో భారతీయులకు 1,428 ఇబి-5 వీసాలను జారీ చేశారు. అంతకుముందు యేడాది ఈ సంఖ్య కేవలం 815 మాత్రమే.

**మరింత కఠినంగా గ్రీన్‌కార్డ్:** అమెరికాలో గ్రీన్‌కార్డ్ కోసం అక్కడి ప్రభుత్వం నిబంధనలు మరింత కఠినతరం చేసింది. తాజాగా యుఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ వీటిని ప్రకటించింది. కుటుంబసభ్యులకు జారీ చేసే ఇమిగ్రెంట్ వీసీలకు కూడా స్క్రీనింగ్, వెట్టింగ్ ప్రక్రియను కఠినతరం చేసింది. అనర్హమైన అప్లికేషన్లు తొలగించేందుకు దీనిని చేపట్టినట్లు ప్రకటించింది. యుఎస్‌సిఐఎస్ సంస్థ మరింత పకడ్బందీగా అర్హమైన వివాహాలను, సరైన కుటుంబ సంబంధాలను గుర్తించేందుకు ఇది ఉపయోగపడుతుందని వెల్లడించింది. దీంతో పాటు అవసరమైన చట్టాలను పాటిస్తున్నారని ధ్రువీకరించుకొనేందుకు ఇది అవసరమని భావిం చారు. ఇక జాతీయ భద్రతకు ఇబ్బంది లేకుండా ఇబ్బందికర వ్యక్తులను గుర్తించేందుకు కూడా ఇది ఉపయోగపడనుంది. కొత్త నిబంధనలు ఆగస్టు1 నుంచి అమలులోకి వచ్చాయి.

# శ్రీకృష్ణుడే మనకు తొలి మధ్యవర్తి..

**ఆయన అడుగుజాడల్లోనే ముందుకుపోదాం..**

**బంకిబిహారీ ఆలయ వివాదంపై సుప్రీం ధర్మాసనం**



**న్యూఢిల్లీ,ఆగస్టు 4:** వృందావన్‌లోని శ్రీ బంకి బిహారీఆలయం , ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం మధ్య నెలకొన్న వివాదంపై ఇవాళ సుప్రీంకోర్టు స్పందించింది. శ్రీ కృష్ణ భగవానుడు తొట్టతొలి మధ్యవర్తి అని, ఆయన అడుగుజాడల్లో నడ వాలని అత్యున్నత న్యాయస్థానం పేర్కొన్నది. బంకి బిహారీ ఆలయానికి చెందిన 500 కోట్ల నిధులతో రీడెవలప్మెంట్ పనులు చేపట్టాలన్న అంశంపై వివాదం చెలరేగుతున్నది. ఆ కేసులో ఇవాళ సుప్రీంకోర్టు వాదనలు విన్నది. శ్రీ కృష్ణుడు తొలి మీడియేటర్ అని, ఈ సమస్యను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలని కోర్టు సూచించింది. రాష్ట్ర ప్రభుత్వం, ఆలయ ట్రస్టు మధ్య ఉన్న వివాదం పరిష్కారం కోసం కమిటీని ప్రతిపాదిస్తున్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది. ఆలయ నిధులను రహస్య విని యోగించే పద్ధతిని సుప్రీంకోర్టు వ్యతిరేకించింది. ఈ అంశంలో యూపీ సర్కారు వైఖరిని కోర్టు తప్పుపట్టింది. జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జోయ్‌మాలా బాగ్చి ఈ ప్రతిపాదన చేశారు. ఆలయ నిధులను వాడుకోవాలని మే 15వ తేదీన ఇచ్చిన తీర్పును విత్‌డ్రా చేసుకోవాలని సుప్రీం తెలిపింది. గతంలో ఇచ్చిన తీర్పును రద్దు చేస్తున్నామని కోర్టు చెప్పింది. ట్రస్టీ సభ్యుల్లో మాజీ హైకోర్టు జడ్జీ లేదా సీనియర్ రిటైర్డ్ న్యాయవాది ఉంటారని పేర్కొన్నది. కమిటీ ఆదేశాల మేరకు ఆలయ వ్యవహారాలు కొనసాగుతాయని కోర్టు తెలిపింది. బంకి బిహారీ ఆలయ పునరుద్ధరణ కోసం వినియోగించే నిధులపై తాత్కాలిక కమిటీకి అవకాశం ఇవ్వనున్నట్లు కోర్టు వెల్లడించింది. బంకి బిహారీ ఆలయాన్ని 1862లో నిర్మించారు. అత్యధిక సంఖ్యలో భక్తులు ఆ ఆలయాన్ని విజిట్ చేస్తుంటారు. షిబాయితీలు ఆ టెంపుల్‌ను మ్యానేజ్ చేస్తున్నారు. వారసత్వ పురోహితులు అక్కడ పూజలు, నిర్వహణ చేస్తున్నారు. 2022 జన్మాష్టమి వేడుకల వేళ తొక్కిసలాట ఘటన జరిగింది. దీంతో అక్కడ ఆలయ పునరుద్ధరణ చేపట్టాలని డిమాండ్ వచ్చింది. భక్తుల తాకిడిని తగ్గించేందుకు, రక్షణ చర్యలు చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించాలని యూపీ సర్కారును 2023 సెప్టెంబర్‌లో అలహాబాద్ కోర్టు ఆదేశించింది.

# పాకిస్థాన్‌ను కుదిపేస్తున్న ప్రకృతి వైపరీత్యాలు

**కుంభవృష్టి వర్షాలతో 299 మంది మృతి**

**ఇస్లామాబాద్, ఆగస్టు 4:** పాకిస్థాన్‌లో రుతుపవ నాలు పెను విషాదాన్ని కలిగించాయి. జూన్ చివరివారం నుంచి కురుస్తున్న కుండపోత వర్షాల కారణంగా దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 299 మంది ప్రాణాలు కోల్పోగా, వీరిలో 140 మంది చిన్నారులే ఉండటం అందరినీ కలచివేస్తోంది. భారీ వర్షాల వల్ల సంభవించిన ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో తీవ్రమైన ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్‌డీఎంఏ) విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, మృ తుల్లో 140మంది చిన్నారులతో పాటు 102 మంది పురుషులు, 57మంది మహిళలు ఉన్నారు. ఈ ప్రకృతి విపత్తులో మరో 715 మంది గాయపడగా, వారిలోనూ 239 మంది చిన్నారులు ఉండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. వర్షాల ప్రభావం తూర్పు పంజాబ్ ప్రావిన్స్‌పై అత్యధికంగా ఉంది. ఇక్కడ ఒక్కచోటే 162 మంది మృతి చెందారు. దీని తర్వాత ఖైబర్ పఖ్తుంఖ్వాలో 69, సింధ్‌లో 28, బలూచిస్థాన్‌లో 20 మంది చొప్పున ప్రాణాలు కోల్పోయారు. ఈ వరదల కారణంగా 1,676 ఇళ్లు దెబ్బతినగా, వాటిలో 562 ఇళ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయి. సుమారు 428 పశువులు కూడా మృత్యువాత పడ్డాయని అధికారులు తెలిపారు. రానున్న రోజుల్లో పరిస్థితి మరింత



తీవ్రంగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఆగస్టు 4 నుంచి రుతు పవనాలు మరింత బలపడి దేశంలోని ఉత్తర, మధ్య ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు సంభవిం చవచ్చని అంచనా వేసింది. దీంతో సహాయక బృందాలను, అత్యవసర సేవల విభాగాలను అధికారులు అప్రమత్తం చేశారు.



# చైనా ఆక్రమించిందని మీకెలా తెలుసు?

**రాహుల్ వ్యాఖ్యలపై సుప్రీం ఆగ్రహం**

**బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వార్నింగ్**

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** భారత భూభాగాన్ని చైనా ఆక్ర మించిందంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. మీరు నిజమైన భారతీయులే అయితే ఇలాంటి మాటలు మాట్లాడరని ఘాటు వ్యాఖ్యలు చేసింది. 'చైనా మన దేశ భూభాగాన్ని ఆక్రమించింది'అని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్య లపై దాఖలైన కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు పై వ్యాఖ్యలు చేసింది. జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసిహ్ లతో కూడిన ధర్మాసనం ఈ కేసు విచారణ చేపట్టింది. 'మీరు ప్రతిపక్ష నేత. పార్లమెంటులో చెప్పాల్సిన విషయాలను సోషల్ మీడియాలో ఎందుకు ప్రస్తావిస్తారని ప్రశ్నించింది. 2,000 చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని చైనా ఆక్రమించుకుందని మీకు ఎలా తెలుసని రాహుల్ గాంధీని ధర్మాసనం ప్రశ్నించింది. దేశ భద్రతకు సంబంధించిన సున్నితమైన విషయా లపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వార్నింగ్ ఇచ్చింది. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రసందర్భంగా 2022 డిసెంబర్‌లో గల్వాన్ ఘర్షణలపై మాట్లాడారు. గల్వాన్ ఘర్షణల తర్వాత చైనా సుమారు 2,000 చదరపు కిలో మీటర్ల భారత భూభాగాన్ని ఆక్రమించిందని ఆరో పించారు. ఈ వ్యాఖ్యలపై ఓ రిటైర్డ్‌రక్షణ అధికారి లక్నో కోర్టులో పరువునష్టం కేసు వేశారు. ఈ కేసు విచారణను రద్దుచేయాలని కోరుతూ రాహుల్‌గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌ను గతం లో అలహాబాద్‌హైకోర్టు తిరస్కరించింది. దాంతో రాహుల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సోమ వారం రాహుల్‌గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం లక్నో కోర్టులో జరుగుతున్న విచారణపై స్టే విధిస్తూ రాహుల్ గాంధీకి తాత్కాలిక ఊరట నిచ్చింది. అయితే రాహుల్ గాంధీ వ్యాఖ్యలను మాత్రం తీవ్రంగా తప్పుబట్టింది. జాతీయ నాయకులు బాధ్యతాయుతంగా ఉండాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసింది.

# రెండు ఓటరుకార్డుల వివాదం.. ఆర్జేడి నేత తేజస్వి యాదవ్‌పై ఫిర్యాదు



**పాట్నా, ఆగస్టు 4:** ఓటర్ల జాబితాలో తన పేరు లేదంటూ ఆర్జేడి నేత తేజస్వీయాదవ్ చేసిన వ్యాఖ్యలపై ఓవైపు ఎన్నికల కమిషన్ నోటీసు జారీ చేయగా, మరోవైపు వేర్వేరు నెంబర్లతో రెండు ఓటరుకార్డులు కలిగి ఉన్నారంటూ ఆయనపై తాజాగా ఫిర్యాదు నమోదైంది. పాట్నాలోని డిఘా పోలీసు స్టేషన్‌లో రాజీవ్‌రంజన్ అనే న్యాయవాది ఈ ఫిర్యాదు చేశారు. అయితే ఈ ఫిర్యాదుపై ఇంకా ఎఫ్ఐఆర్ నమోదు కాలేదు. బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు అక్టోబరు-నవంబరులో జరగాల్సి ఉండగా ఎన్నికల కమిషన్ చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై విపక్షాల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. అయితే ఎస్ఐఆర్ ప్రక్రియను కొనసాగించిన ఇసి ఈ నెల 1న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రకటించింది. ఈ క్రమంలో తేజస్వీయాదవ్ గత శనివారం మీడియా సమావేశంలో తన ఓటర్ ఐడిని చూపిస్తూ తన పేరు ఓటర్ల జాబితాలో లేదని చెప్పారు. దీనిపై ఎన్నికల కమిషన్ వెంటనే స్పందించింది. పాట్నాలోని బీహార్ యానిమల్ సైన్సెస్ యూనివర్సిటీలోని 204వ పోలింగ్ స్టేషన్‌లో సీరియల్ నంబరు 416లో తేజస్వీ పేరు ఉందని తెలిపింది. ఆయన ఎపిక్ నెంబర్ ఆర్ఏబి 0456228 అని తెలిపింది. అయితే తేజస్వీ యాదవ్ మీడియా సమావేశంలో చూపించిన ఎపిక్ నెంబరు ఆర్ఎబి 2916120గా ఉంది. 2015 నుంచి 2020 పోల్స్ వరకూ ఆ కార్డు చెల్లుబాటును కలిగి ఉంది. రెండు ఎపిక్‌లు కలిగి ఉండటం క్రిమినల్ నేరమని బిజెపి తప్పుప ట్టడంతో ఇసి స్పందించింది. తేజస్వీయాదవ్ మీడియా సమావేశంలో చూపించిన ఎపిక్ వివరాలను తమకు అందజేయాలని తేజస్వీకి ఇచ్చిన నోటీసులో ఇసి కోరింది. వివరాలు అంద జేస్తే దానిపై దర్యాప్తు జరుపుతామని తెలిపింది.




# పోషణ ఖర్చులకింద తల్లికి రూ.2వేలు నెలవారీ చెల్లించాల్సిందే

**కుమారుడికి చీవాట్లు పెట్టిన కేరళ హైకోర్టు**

**కొచి, ఆగస్టు 3 :** శతాధిక వృద్ధురాలైన తల్లికి పోషణ ఖర్చులకింద నెలకు రూ.2 వేలు చెల్లిం చాలంటూ ఆమె కుమారుడిని ఆదేశిస్తూ ఫ్యామిలీ కోర్టు జారీ చేసిన ఆదేశాలను కేరళ హైకోర్టు సమర్థించింది. ఈ మేరకు 57 ఏండ్ల కుమారుడికి చీవాట్లు పెట్టింది. తల్లి బాగోగులు చూడకపోవడంపై సిగ్గుపడాలని జస్టిస్ పీవీ కున్హికృష్ణన్ వ్యాఖ్యానించారు. తల్లిని సంరక్షిం చడం ప్రతి కుమారుడి విధి అని, అది దాతృ త్వం కాదని పేర్కొన్నారు. ఫ్యామిలీ కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా పిటిషనర్ దాఖలు చేసిన అప్పీల్‌ను జడ్జికొట్టివేశారు. శతాధిక వృద్ధురాలైన తల్లి నిర్వహణ ఖర్చుల కింద నెలకు రూ.5 వేలు కావాలని కోరడం, ఆమెకు అంత అవసరం లేదంటూ దానిని చెల్లించడానికి కొడుకు నిరాక రించడం, దానిపై కోర్టు కెక్కడం చూస్తుంటే ఈ సమాజంలోనిసభ్యుడిగా తాను సిగ్గుపడుతు న్నానని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. తల్లిని చూడటం కుమారుడిగా పిటిషనర్ బాధ్యత అని, అలాచేయకపోతే అతడు మనిషేకాదని అన్నారు.

# యెమెన్ సముద్రజలాల్లో పడవ బోల్తా 68 మంది ఆఫ్రికన్ వలసదారులు జలసమాధి

**సనా, ఆగస్టు 4:** యెమెన్ తీరంలోని సముద్ర జలాల్లో మరో పడవబోల్తా పడింది. దీంతో 68 మంది ఆఫ్రికన్‌వలసదారులు జలసమాధి అ య్యారు. మరో 74మంది గల్లంతైనట్లు ఐక్యరా



జ్యసమితి వలసదారుల సంస్థ వెల్లడించింది. 154మంది ఇథియోపి యన్ జాతీయులతో వెళ్తున్న పడవ అడెన్ గల్ఫ్‌తీరంలో నీట మునిగిందని సౌథర్న్ యెమెనీ ప్రావిన్స్ సీనియర్ హెల్త్ ఆఫీసర్ అబ్దుల్ ఖాదిర్ బజామిల్ తెలి పారు. ఇప్పటివరకు 10మంది మాత్రమే ప్రాణా లతో బయటపడ్డారని చెప్పారు. వారిలో తొమ్మిది మంది ఇథియోపియన్ జాతీయులు ఉండగా, ఒకరు యెమెన్‌కు చెందిన వారని వెల్ల డించారు. ఖన్‌ఫర్ జిల్లా తీరానికి 54 మృ తదేహాలు కొట్టుకొచ్చాయని, మరో 14 మృ తదేహాలు వేరేప్రాంతంలో గుర్తించినట్లు చెప్పారు. వాటిని స్థానిక దవాఖానకు తరలించామని పేర్కొన్నారు. ఇంకా 74 మంది ఆచూకీ తెలియ రాలేదని తెలిపారు. గల్లంతైన వారి కోసం రెస్క్యూ ఆపరే షన్ కొనసాగుతున్నదని యెమెన్‌కు చెందిన అబ్యాన్ భద్రతా విభాగం పేర్కొంది. బలమైన అలల కారణంగా గాలింపు చర్యలు కష్టంగా మారిందన్నారు.

## సంక్షిప్తంగా..

### ఇజ్రాయెల్ బందీలకు మానవతా సాయంపై మెత్తబడిన హమాస్



**టెల్అవీవ్, ఆగస్టు 4:** ఇజ్రాయెల్ భీకర దాడులతో గాజాలో దుర్భర పరిస్థితులు తలెత్తాయి. అక్కడి ప్రజల పరిస్థితి అత్యంత దారుణంగా మారి పోయింది. మరోవైపు హమాస్ చెరలో ఉన్న ఇజ్రాయెల్ బందీలు ఆకలితో అలమటిస్తున్నారు. ఇటీవల అక్కడి బందీలకు సంబంధించిన పలు దృశ్యాలు, విడియోలు బయటకు వచ్చాయి. వాటిలో ఇజ్రాయెలీలు ఎముకల గూళ్లుగా మారిన శరీరాలతో దారుణస్థితిలో కనిపించడంపై ఆ దేశ ప్రధాని నెతన్యాహు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. హమాస్ చెరలోని తమ బందీలు మాన వతా సాయం అందేలా చూడాలని రెడ్‌క్రాస్ సంస్థను కోరారు. ఇన్నాళ్లు ఇజ్రాయెల్ బందీలను తీవ్ర హింసలకు గురిచేసిన హమాస్ సైతం ఈ విషయంలో కొంతమేరకు మనసు మార్చు కున్నట్లు తెలుస్తోంది. ఇజ్రాయెల్ తమ షరతు లకు అనుగుణంగా వ్యవహరిస్తే తమ వద్ద ఉన్న ఇజ్రాయెల్ బందీలనకు సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటన విడుదల చేసింది. అయితే ఈ సహాయాన్ని అందించడానికి కేవలం అంతర్జాతీయ రెడ్‌క్రాస్ కమిటీని మాత్రమే అను మతిస్తామని వెల్లడించింది.

### ఢిల్లీ విజయవాడ ఎయిర్‌విస్తారాలో సాంకేతికలోపం




**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** ఢిల్లీ-విజయవాడ ఎయిర్ విస్తారా విమానంలో సాంకేతిక లోపం తలె త్తింది. ఢిల్లీ నుంచి విజయవాడకు బయలుదే రాల్సిన విమానంలో సమస్య తలెత్తడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. షెడ్యూల్ ప్రకారం సోమవారం ఉదయం 9:30 గంటలకు టేకాఫ్ కావాల్సిన ఈ విమానం రన్‌వేపై ఉన్నప్పుడే సమస్య తలెత్తింది. వేగం పుంజుకున్న విమానాన్ని అకస్మాత్తుగా వేగం తగ్గించి రన్‌వే పైనుంచి పక్కకు తీశారు. దాంతో సుమారు 160 మందికిపైగా ప్రయాణికులు మూడు గంటలకుపైగా విమానంలోనే నిరీక్షిం చాల్సి వచ్చింది. మధ్యాహ్నం 12 గంటల తర్వాత ప్రయాణికులను విమానం నుంచి దింపి ప్యాసింజర్ లాంజ్‌కు తరలించారు. ఆ విమా నంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టున్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్ కూడా ప్రయాణిస్తున్నారు.

### ట్రంప్ గోల్ఫ్‌కోర్స్ క్లబ్ సమీపంలో ప్రయాణికుల విమానం



**న్యూజెర్సీ,ఆగస్టు 4:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గోల్ఫ్‌రిసార్ట్ వద్ద భారీ భద్రతా వైఫల్యం బయటపడింది. న్యూజెర్సీలో గోల్ఫ్ క్లబ్ సమీ పంలో నోఫ్లైజోన్ ప్రాంతంలోకి ఓ ప్రయాణికుల విమానం దూసుకొచ్చింది. వెంటనే అప్రమ త్తమైన ఫైటర్ జెట్స్ రంగంలోకి దిగాయి. ఫాక్స్ న్యూస్ ప్రకారం ఆదివారం మధ్యాహ్నం 12:50 గంటలప్రాంతంలో (స్థానిక కాలమానం ప్రకారం) ఈ ఘటన చోటు చేసుకుంది. బెడ్‌మినిస్టర్‌లోని ట్రంప్ గోల్ఫ్‌క్లబ్ సమీపంలో నోఫ్లైజోన్ ప్రాం తంలోకి ప్రయాణికుల విమానం ఒక్కసారిగా దూసుకొచ్చింది. విమానం రాకను గమనించిన ఫైటర్ జెట్స్ వెంటనే రంగంలోకి దిగి ఆ విమానాన్ని అడ్డుకు న్నాయి. ఓ రకమైన జ్వాలతో ప్రయా ణికుల విమానం పైలట్‌ను అప్రమత్తం చేశాయి. దాన్ని నోఫ్లైజోన్ నుంచి పంపించేశాయి.

### మార్నింగ్ వాక్‌చేస్తున్న మహిళా ఎంపి మెడలో చైన్ చోరీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** దేశ రాజ ధాని ఢిల్లీలోని అత్యంత సురక్షితమైన ప్రాంతంలో కూడా మహిళలకు రక్షణ కరువవుతోందని మరో సారి రుజువైంది. కాంగ్రెస్ ఎంపీ సుధా రామకృష్ణన్ ఉదయం వాకింగ్‌కు వెళ్లగా గుర్తు తెలియని దుండగులు ఆమె నుంచి బంగారు గొలుసును లాక్కెళ్లారు. అది కూడా ఢిల్లీలోని హైసెక్యూరిటీ డిప్లొమాటిక్ ఎన్‌క్లేవ్ అయిన చాణక్యపురిలో చోటు చేసుకోవడం దేశవ్యాప్తంగా కలకలం రేపు తోంది. కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు ఈ విషయంపై లేఖ రాస్తూ దేశ రాజధానిలో శాంతిభద్రతలపై ఆందోళన వ్యక్తం చేశారు.

### ఎయిరిండియా విమానంలో బొద్దింకలు

**శాన్‌ఫ్రాన్సిస్కో, ఆగస్టు 4:** శాన్‌ఫ్రాన్సిస్కో ముంబై విమానంలో ప్రయాణికులు బొద్దింకల కారణంగా ఇబ్బందికి గురయ్యారు. శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి కోల్‌కతా మీదుగా ముంబై బయలుదేరిన విమానంలో ఇద్దరు ప్రయాణికులు అసౌకర్యానికి గురయ్యారని, చిన్న బొద్దింకల కారణంగా వారు ఇబ్బందిపడ్డారని ఎయిరిండియా ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. సిబ్బంది వెంటనే స్పందించి అదే క్యాబిన్‌లో వేరేచోట వారికి సీట్లు కేటాయించినట్లు వెల్లడించారు.

# బిసిలపై చిత్తశుద్ధి ఉంటే ఢిల్లీలో దీక్ష చేయాలి

**ఉనికి కోసం ఎమ్మెల్సీ కవిత పాట్లు : ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్**

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవితకు బిసిలపై చిత్తశుద్ధి ఉంటే తన తండ్రి తో కలిసి ఢిల్లీ దీక్ష చేయాలని బీసీ రిజర్వేషన్ ల సాధన కోసం మేము ఢిల్లీ వెళ్తుంటే మీరు ఇక్కడ కుట్రలు చేస్తారా అంటూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నిలదీశారు. సిఎల్‌పిలో విలేఖరులతో మాట్లాడుతూ కుటుంబంలో కుట్రలను తట్టుకొని ఉనికిని చాటుకోవడానికి కవిత బిసిల ఉద్యమంతోపాట్లుపడుతోందని అప హాస్యం చేశారు. కల్వకుంట్ల కవితా నువ్వు అసలు ఎందుకు దీక్ష చేస్తున్నావ్? ఏ హోదాలో దీక్ష చేస్తున్నావ్? నీ దీక్ష డ్రామా వల్ల ఎవరికి లాభం ? హైదరాబాద్‌లో దీక్షచేస్తే ఏమీ వస్తుంది? ఢిల్లీలో దీక్ష చేయడానికి భయమా? అంటూ ఆయన నిలదీశారు. బిజెపికి లాభం చేయడానికి ఇందిరా పార్క్‌లో కవిత దీక్ష చేస్తున్నారని ఆరోపించారు. అమ్మానాన్నల ఆశీర్వాదం తీసుకోనే బదులు అత్తామామ ఆశీర్వాదం తీసుకొన్న కవితకు పార్టీ నుంచి అసలు మద్దతు లేదని ఆయన అన్నారు. 42 శాతం రిజర్వేషన్‌పై ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉందని, ఈ విషయం కవిత అందరికి చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బిసి రిజర్వేషన్ కోసం ఢిల్లీలో దీక్ష చేయడానికి భయపడుతోందని ఇందిరాపార్కు దీక్ష డ్రామాలతో లాభం లేదని ఆయన అన్నారు.

# మొదటిరోజు కామన్ పిజి ఎంట్రన్స్ పరీక్షలకు 84 శాతం హాజరు

**మూడు సెషన్‌లలో నిర్వహణ**

**11 వరకు కొనసాగనున్న పరీక్షలు**

**హైదరాబాద్, ఆగస్టు 4,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లోని పిజి కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే తెలంగాణ కామన్ పిజి ఎంట్రన్స్ టెస్ట్ (టిజిసిపిజిఈటి)-2025 పరీక్షలు సోమవారం నుంచి ప్రశాంతంగా ప్రారంభ మయ్యాయి. మూడు సెషన్‌లలో పరీక్షలు కొనసాగాయి. ఉదయం సెషన్ పరీక్షలకి సంబంధించిన పాస్‌వర్డ్‌ను ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి, ఓయూ విసి ప్రొఫెసర్ ఎం కుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేష్ రెడ్డి, కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్(సిపిజిఈటి)-2025 కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి ఉస్మానియా యూనివర్సిటీలో ఆవిష్కరించారు. ఈ నెల 11 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. సోమ వారం 7 సబ్జెక్టులకి సంబంధించిన పరీక్షలు జరిగాయి. పరీక్షలకి 7643 మంది దరఖాస్తు చేసుకోగా .. వారిలో 6491 మంది హాజరయ్యారు. పరీక్షలకి దరఖాస్తు చేసుకున్న వారిలో 84.93 శాతం మంది అభ్యర్థులు పరీక్షలకి హాజరయ్యారని కన్వీనర్ పాండురంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని సబ్జెక్టులకి కలిపి దరఖాస్తు గడువు ముగిసేనాటికి సుమారు 58 వేల దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు తెలిపారు. మొత్తం 44 సబ్జెక్టులకి సంబంధించి పరీక్షలను నిర్వహించనున్నారు. పిజి కోర్సులైన ఎంఏ, ఎం ఎస్సీ, ఎంకామ్, ఎంఇడి, ఎంపిఈడి వంటి పోస్ట్ గ్రాడ్యుయేట్ (పిజి) ప్రోగ్రామ్‌లతోపాటు ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి సిపిజిఈటీ పరీక్షను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. రాష్ట్రంలోని ఉస్మా నియా విశ్వ విద్యాలయం, కాకతీయ విశ్వవిద్యాలయం,శాతవాహన విశ్వవిద్యాలయం, తెలంగాణ విశ్వవిద్యాలయం, మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం, పాలమూరు విశ్వవిద్యాలయం, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం, జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాద్ (జెఎన్‌టియుహెచ్)లో ప్రవేశాల కోసం సిపిజెట్‌ను నిర్వహించనున్నారు.

# పెద్దపల్లి, మంచిర్యాల కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లాల్లో నేడు, రేపు బిజెపి రాష్ట్ర చీఫ్ రాంచందర్‌రావు పర్యటన

**పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి**

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఆగస్టు 5, 6 తేదీల్లో పెద్దపల్లి, మంచిర్యాల్ కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో పర్యటిస్తారని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి తెలిపారు. ఆగస్టు 5వ తేదీ మంగళవారం ఉదయం సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లాలో పర్యటన ప్రారంభించనున్నారు. ఉదయం 10.30 గంటలకు పెద్దపల్లి జిల్లా కార్యకర్తల సమావేశంలో పెద్దపల్లిలో కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ సమావేశంలో న్యాయవాదులు డాక్టర్లు వివిధ రంగాల్లో సేవలందిస్తున్న మేధావులు తదితరులు పాల్గొంటారు. అనంతరం లక్షెట్టి పేటలో జరిగే రైతు సమావేశంలో మాట్లాడుతారు. బుధవారం ఉదయం 11 గంటలకు కార్యకర్తల సమావేశంలో పాల్గొని ప్రసంగిస్తారు. స్థానికంగా ఉన్న ప్రముఖులు వివిధ రంగాల్లోని మేధావులు డాక్టర్లు లాయర్లు పాల్గొంటారు మధ్యాహ్నం 2.30 గంటలకు రామగుండంలో జరిగే స్వాగత కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 3 గంటలకు వివిధ రంగాల్లోని ప్రముఖులు మేధావులు పాల్గొనే సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తారు.

# సంక్షోభంలోకి గ్రామాల్లో పరిపాలన

**బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు**

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సర్పంచ్‌ల పదవీకాలం 2024 ఫిబ్రవరిలో, జెడ్‌పిటిసి, ఎంపిటిసిల పదవీకాలం 2024 జూన్‌లో, మున్సి పాలిటీల పదవీకాలం 2024 సెప్టెంబర్‌లో ముగిసినప్పటికీ, ప్రభుత్వం ఇప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించలేదని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు.

ఈ ఎన్నికల జాప్యం వల్ల గ్రామాలలో పరిపాలన పూర్తిగా సంక్షోభంలోకి వెళ్లిపోయిందన్నారు. యేడాదిన్నర కాలంగా ఎన్నికలు నిర్వహించని కారణంగా కేంద్ర ఆర్థిక సంఘం నుంచి వస్తున్న రూ.2,300 కోట్ల నిధులు తెలంగాణకు ఆగిపోయాయని అన్నారు.

ఏ గ్రామానికి వెళ్లినా పారిశుద్ధ్య కార్మికులు జీతాలు లేక ఇబ్బందులు పడుతున్న దురవస్థలు కనిపిస్తున్నాయి. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన వైఫల్యానికి నిదర్శనం. ఎన్నికల హామీలతో గాలిమాటలు మాట్లాడి గద్దెనెక్కిన సిఎం రేవంత్‌రెడ్డి, వాటి అమలులో పూర్తిగా విఫలమయ్యారు. ప్రజలకు ముఖం చూపించలేని స్థితికి చేరడంతో.. మళ్లీమళ్లీ ఢిల్లీ టూర్లను మొదలుపెట్టారని అన్నారు. రాష్ట్రంలో అసమర్థ కాంగ్రెస్ పాలనలో యూరియా బ్లాక్ మార్కెట్ బారిన పడి రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.

# టీనేజ్‌లో అదృశ్యమై 23 యేళ్ల తర్వాత ఇంటికి

**అప్పటికే మృతి చెందిన తల్లి, సోదరుడు**

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** చిన్న వయస్సునుంచి మానసికస్థితి సమస్య ఉన్న వ్యక్తి టీనేజ్‌లో 17 యేళ్ల వయస్సులో ఇంటి నుంచి పారిపోయిన 23ఏళ్ల తర్వాత చెంతకు చేరాడు. 23 ఏళ్లుగా కుటుంబానికి దూరమై తిరిగి రావడంతో వారింట్లో ఆనందం వెల్లివెరిసింది. అయితే ఏళ్ల క్రితమే తల్లి,తమ్ముడు మృతిచెందడంతో లోటు వేదనకు గురిచేసింది. అతనే మల్లయ్య (40) నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం, చించోలి (బి) గ్రామంలో జన్మించాడు. తల్లిదండ్రులు లింగన్న, మల్లవ్వ దంపతుల కుమారుడు. వ్యవసాయం సాగు చేస్తూ జీవనం సాగిస్తున్న వారికి ఉపాధి నిమిత్తం సౌదీ వెళ్లారు. ఈ క్రమంలో మల్లయ్య 17 ఏళ్ల వయస్సులో మానకస్థితి సమస్య కారణంగా ఎవరికి చెప్పకుండా 2002 ఇంటి నుంచి పారిపోయాడు. 8వ తరగతి వరకు చదువుకున్నాడు. అప్పటి నుంచి నాలుగైదు ఏళ్లుగా తిరగని ఊరంటూ లేదు. వెతికిన చోటంటూ లేదు. దీంతో ఆశలను వదిలేసుకున్నారు. అయితే 2021లో శ్రద్ధ రిహాలిబిటేషన్ ఫౌండేషన్‌కు కేరళలలో కనిపించడంతో అనామకుడిగానే ఆశ్రయం కల్పించారు. మానకస్థితిపై ముంబాయ్‌లో ఆ సంస్థ నాలుగైదు ఏళ్ల చికిత్స అందించింది. కొంత మెరుగుపడడంతో ఊరు, చిరునామ, తల్లిదండ్రుల పేర్లు చెప్పడంతో వాటి ఆధారంగా మల్లయ్యను తన సొంతూరుకు తీసుకవచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు. దీంతో వారింట్లో కుటుంబసభ్యుల ఆనందాలకు అవధులు లేకుండా పోయాయి.

# రైతాంగ సాధికారతతోనే జాతీయ సమైక్యత పటిష్టం

**గీతం జాతీయ చర్చాగోష్ఠి ప్రారంభోత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**



పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**పటాన్‌చెరు, ఆగస్టు 4, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రజలు, భారత రైతాంగ సాధికారతతోనే జాతీయ సమైక్యత బలోపేతం అవుతుందని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్‌లోని రాజకీయ శాస్త్ర (పొలిటికల్ సైన్స్) విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండురోజుల సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్, రైతులు చంపారన్ నుంచి చిత్రకూట్ వరకు జాతీయ చర్చాగోష్ఠిని సోమవారం ఆయన జ్యోతి ప్రజ్వలనలతో లాంఛనంగా ప్రారంభించారు. భారతీయ సామాజికశాస్త్ర పరిశోధనా మండలి (ఐసీఎస్ఎస్ఆర్) సహకారంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ.. స్వాతంత్రం తరువాత 562 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయడంలో సర్దార్ పటేల్ అద్భుతమైన పాత్రను వివరించారు. రైతు ఉద్యమాలకు పటేల్ చేసిన సేవలు అంతగా వెలుగులోకి రాలేదన్నారు. చారిత్రాత్మక బార్డోలి సత్యాగ్రహం (1928)లో పటేల్ నాయకత్వాన్ని, రైతులు, భూమిలేని కార్మికుల సాధికారత కోసం సర్దార్ పటేల్ చేసిన కృషిని గవర్నర్ ప్రత్యేకంగా ప్రస్తావించారు.

గ్రామీణ భారతదేశం జాతికి ఆత్మగా మిగిలి పోతుందని చెప్పారు. అంతకు ముందు ఆయన మహాత్మాగాంధీకి విగ్రహానికి నివాళులు అర్పించి, ఆ తరువాత పోలీసుల నుంచి గౌరవవందనం (గార్డ్ ఆఫ్ హానర్) స్వీకరించారు. స్టాట్యూ ఆఫ్ యూనిటీ విశిష్టతను గౌరవ అతిథి, గుజరాత్ ప్రభుత్వ ఇండెక్స్ సి ఎగ్జిక్యూటివ్ డైరె క్టర్, ఐఎఎస్ అధికారి డాక్టర్ సంజయ్‌జోషి వివరించారు. ఐక్యతా స్ఫూర్తిని పొందడం కోసం గుజరాత్‌లో నెలకొల్పిన సర్దార్ పటేల్ స్మారక నివాళిని సందర్శించమని విద్యార్థులను జోషి ప్రోత్సహించారు. సామాజిక సమరస్థ మంచ్ జాతీయ కన్వీనర్ కె.శ్యామ్‌ప్రసాద్ పటేల్ నాయకత్వం గురించి ప్రముఖంగా ప్రస్తావించడంతో పాటు, ఆయనపై రాజ్‌మోహన్‌గాంధీ రచించిన పుస్తక ప్రతులను వేదికపైనున్న ప్రముఖులకు బహూకరించారు.

గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు స్వాగతోపన్యాసంలో అతిథులను సభకు పరిచయం చేయడంతో పాటు గీతం పురోగతిని సోదాహారణంగా వివరించారు. అనేక మంది ప్రముఖ పండితులు, ఆలోచనాపరులు ఈ రెండు రోజుల జాతీయ చర్చాగోష్ఠిలో పాల్గొంటున్నారు. వీరిలో గుజరాత్‌లోని సర్దార్ పటేల్ విశ్వవిద్యా లయం చరిత్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వసంత్‌కుమార్ ఆర్.పటేల్, తెలంగాణ లోని ములుగులోని సమ్మక్క సారక్క గిరిజన కేంద్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.ఎల్.శ్రీనివాస్; ఆంధ్రప్రదేశ్ కేంద్ర విశ్వవిద్యాలయం ఇంచార్జ్ రిజిస్ట్రార్ అండ్ డీన్ ప్రొఫెసర్ షీలారెడ్డి, హైదరాబాద్ విశ్వవిద్యాలయం సోషియాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ జి.నాగ రాజు, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వంశీ కృష్ణారెడ్డి, ఐసీఎస్ఎస్ఆర్ దక్షిణ ప్రాంత డైరెక్టర్ ప్రొఫెసర్ సుధాకర్‌రెడ్డి, యూజీసీ మాజీ సభ్యుడు ప్రొఫెసర్ జి.గోపాల్‌రెడ్డి తదితరు పాలున్నారు.

# సంక్షేమం, అభివృద్ధితో ఆకర్షితులవుతున్న నాయకగణం

**పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్, డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క**



సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, ఆగస్టు 4,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం అభివృద్ధితో వివిధ కాంగ్రెసేతర రాజకీయ పార్టీలు సంస్థాగతంగా బలహీన పడుతుండటంతో ఆయాపార్టీల నాయక గణం కాంగ్రెస్‌వైపు ఆకర్షితులై వస్తున్నారని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం గాంధీ భవన్‌లో గాంధీభవన్‌లో మధిర మాజీ ఎమ్మెల్యే బి ఆర్.ఎస్ నాయకులు కొండబాల కోటేశ్వరరావు టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్, డిప్యూ టీ సిఎం భట్టి విక్రమార్క, ఆధ్వర్యంలో గాంధీ భవన్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సొంత గూటికి చేరిన కొండబాల కోటేశ్వర్ రావు కి మన స్ఫూర్తిగా అభినందనలు చెబుతున్నాని మహేష్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు. ఏఐసిసి విధివిధానాలు నచ్చి, సిఎం రేవంత్ రెడ్డి పాలన, డిప్యూటీ సిఎంతో తీసుకున్న నిర్ణయాల పట్ల ఆకర్షితులై కొండబాల కాంగ్రెస్ పార్టీలోకి తిరిగి రావడంతో ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలం పుంజుకుంటుందని మహేష్ అన్నారు. ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క మాట్లాడుతూ సర్పంచ్ స్థాయి నుంచి, ఎమ్మెల్యే గా పనిచేసిన కొండబాలకు క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలు తెలిసిన నేత అని అన్నారు. స్థానిక సంస్థలు, చట్ట సభలపై అవగాహన ఉన్న వ్యక్తి కొండబాల అని అభివర్ణించారు.

ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను విస్తృ తంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని భట్టి ఉద్బోధించారు.

సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మె ల్యే కొండబాల కోటేశ్వర్ రావు కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాఅని డిప్యూటీ సిఎం ప్రకటించారు.

బిఆర్ఎస్ ముఖ్య నేత మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావుతో పాటు మాజీ సర్పంచ్లు, ఎంపిటీసీలు దాదాపు 250 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి టీపిసిసి చీఫ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు

# మధ్యాహ్నభోజనం వంట కార్మికుల వేతనాలను పెంచండి

**పిఎం పోషణ్ అభియాన్ మార్గదర్శకాలను అమలు చేయండి**

**సిఎం రేవంత్‌రెడ్డికి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్ లేఖ**

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న మధ్యాహ్న భోజనం వంట కార్మికుల వేతనాల పెంపు అంశాన్ని పరిశీలించాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఈ మేరకు సోమవారం సిఎంకు లేఖ రాశారు. దీంతోపాటు ప్రధానమంత్రి పోషణ్ అభియాన్ పథకం మార్గదర్శ కాలను అమలు చేయాలని అందులో పేర్కొన్నారు. కొద్దిరోజుల క్రితం తెలం గాణలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన వంట కార్మిక సంఘం నాయకులు న్యూఢిల్లీలో ధర్మేంద్ర ప్రధాన్‌తోపాటు కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ లను కలిసి మధ్యాహ్న భోజనం వంట కార్మికుల గౌరవ వేతనాన్ని పెంచాలని కోరుతూ వినతిపత్రం అందించారు.

ఈ సందర్భంగా పెండింగ్ నిధుల అంశాన్ని సంఘం నాయకులు ప్రస్తావించగా ధర్మాన్ ప్రధాన్ బదులిస్తూ నిధులన్నీ క్లియర్ చేశామని, కేంద్రం వద్ద పెండింగ్ లేదని తేల్చి చెప్పారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి పెండింగ్ బిల్లులు మంజూరయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

దీంతోపాటు మధ్యాహ్న భోజన కార్మికుల గౌరవ వేతనం రూ.17 వేలకు పెంచాలని, కార్మిక చట్టం కింద సామాజిక భద్రత, ఈఎస్ఐ, పిఎఫ్ వసతులు కల్పించాలని కోరగా ఈ అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. అందులో భాగంగానే మధ్యాహ్న భోజన వంట కార్మికుల వేతనాలను పెంచాలని కోరుతూ సోమవారం ముఖ్యమంత్రికి లేఖ రాయడం గమనార్హం.

# ఆగస్టులోనే మద్యం టెండర్లకు ప్రణాళికలు సిద్ధం

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాల టెండర్లకు సంబంధించి రాజకీయవరాలలో చర్చ మొదలయ్యింది. 2025 27 సంవత్సరంలో ఏర్పాటు చేసే మద్యం దుకాణాలకు పసుత ఆగసులోనే టెం దరు నిర్వ హించేందుకు ప్రభుత్వ చర్యలు చేపటబోతున్నటు తెలుసున్నది. మూడు నెలల ముందుగానే దరఖాసు ప్రక్రియ నిర్వహిసున్నారన్న సమాచారంతో మద్యం దుకాణాల నిర్వహకులు అలెర్ అయ్యారు. నాడు 2023లో నవంబర్ 30 వరకు గడువున్నా ఆగస్ 4వ తేదీన ప్రక్రియ ప్రారంభించి, ఆగసు 18వ తేదీ వరకు ధరఖాసుల స్వీకరణ ప్రక్రియ నిర్వహించారు. 2,620మద్యం దుకాణాలకు ఆగస్టు 21వ తేదీన లాటరీ ప్రక్రియ నిర్వహించారు. మద్యం దుకాణాలకు ముందస్తు టెండరు నిర్వహిస్తున్నారన్న సమాచారం బయటకు రావడంతో, కాంగ్రెస్ విమర్శలను ఎదుర్కొనేందుకు అప్రమత మయ్యింది. 2023-25లో మ్వదం టెండరను నాటి ప్రభుత్వం 4 నెలల ముందే ఎందుకు నిర్వహించిందని అధికార పార్టీ నేతలు గత పాలకులను ప్రశ్నిస్తున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల తరుణంలో హడావుడిగా టెండరు ప్రక్రియ ప్రారంభించి, లాటరీ ప్రక్రియ నిర్వహించింది మీరు కాదా అని నిలదీసున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మద్యం దుకాణాల ఎంపిక ప్రక్రియ పారదర్శంగా నిర్వహిస్తుందని ఆ పారీ నేతలు చెబుతున్నారు. మద్యం టెండర్ల పై మాట్లాడే హక్కు గత పాలకులు కోల్పోయారని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. రాష్ట్రంలో కొత్తగా 12 మున్సిపాలిటీలు, 3 కార్పొరేషన్లు ఏర్పాటు చేయడంతో పట్టణ ప్రాంతాల సంఖ్య పెరిగింది. భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల, మహబూబ్ నగర్ మున్సిపాలిటీలను కార్పొరేషన్లు గా మారుస్తూ ప్రభుత్వం ఫిబ్రవరిలో గెజిట్ విడుదల చేసింది. స్టేషన్‌ఘన్‌పూర్, కేసముద్రం, ఎదులాపురం, అశ్వారావుపేట, చేవెళ్ల, మెయి నాబాద్, గడ్డిపోతారం, గుమ్మడిదల, ఇస్నాపూర్, దేవరకద్ర, మద్దూరు, పరకాల, మున్సిపాల్టీలు ఆవిర్భవించాయి. రూరల్ ఏరియా ప్రాంతాలను మున్సిపాల్టీలుగా గుర్తించడంతో ఈ ప్రాంతాలలో గతంలో కంటే మద్యం దుకాణాలు పెరిగే అవకాశం ఉంది. 2023-25లో 2620 మద్యం దుకాణాలకు ఒక లక్షా 32 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. ఎక్సైజ్‌శాఖ రుసుముతో కలిపి రూ.2460 కోట్ల ఆదాయం సమకూరింది. 2019లో దరఖాస్తుల ద్వారా రూ.975 ఆదాయం రాగా, 2021లో 67వేల 849 దరఖాస్తులు రావడంతో రూ.1357 కోట్ల ఆదాయం సమకూరింది. 2023-25 మధ్య కాలంలో జిల్లాల వారీగా మద్యం షాపులు మొత్తం 2620 ఉన్నాయి. ఆదిలాబాద్‌లో 40, ఆసిఫాబాద్ 32, మంచిర్యాల, 73, నిర్మల్47, హైదరాబాద్ 80, సికింద్రాబాద్ 99, జగిత్యాల 71, కీరంనగర్ 94, పెద్దపల్లి 77, సిరిసిల్ల 48, ఖమ్మం 122, కొత్తగూడెం 88, గద్వాల్ 36, మహబూబ్‌నగర్ 90, నాగర్ కర్నూల్, 67, వనపర్తి 37, మెదక్, 49, సంగారెడ్డి 101, సిద్దిపేట 93, నల్గొండ 155, సూర్యాపేట, 99, భువనగిరి, 82, కామారెడ్డి, 49, నిజామాబాద్102, మల్కాజిగిరి 88, మేడ్చెల్ 114, సరూర్‌నగర్ 134, శంషాబాద్ 100, వికారాబాద్ 59, జనగాం, 47, భూపాలపల్లి 60, మహబూబాద్ 59, వరంగల్ రూరల్ 63 మద్యం దుకాణాలు ఉన్నట్లు వారు తెలిపారు.

# బిఆర్ఎస్ ధర్నాతో గాంధీ విగ్రహం అపవిత్రం

**దేవరకద్ర, చొప్పదండి ఎమ్మెల్యేలు మధుసూదన్‌రెడ్డి, మేడిపల్లి సత్యం**

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ఎమ్మెల్మే వల్ల అసెంబ్లీలోని గాంధీ విగ్రహం అపవిత్రమైందని గతంలో పార్టీ ఫిరాయించి నతలసాని శ్రీనివాస్, సుధీర్‌రెడ్డి వంటి ధర్నాలో పాల్గొనడం దురదృష్టకరమని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం విమర్శించారు. సోమవారం సిఎల్‌పిలో మీడియాతో ఇరువురు ఎమ్మెల్యులు మాట్లాడుతూ 2014 నుంచి 2023 వరకు కాంగ్రెస్ పార్టీ అనర్హతపైన అనేక సార్లు స్పీకర్ ను ఆశ్రయించినా పట్టించుకోలేదని పదేళ్ళపాటు రాజ్యాంగాన్ని అపహాస్యం చేసి ఇప్పుడు ధర్నాలు చేస్తారా అని నిలదీశారు. పార్టీ విలీనాలపేరుతో ప్రజాస్వామ్యంను ఖూనీచేసిన మీరు ఏ మొహం పెట్టుకుని ఇంకా మీరు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. సుప్రీంకోర్టు లో ఎదురుదెబ్బ తగలడంతో ఇప్పుడు అసెంబ్లీ దగ్గర డ్రామాలు చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. సుప్రీం కోర్టు స్పీకర్ కు మూడు నెలల గడువు ఇచ్చిందని గుర్తుచేశారు. గడువులోపు స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నామని అన్నారు. తొందర పడాల్సిన అవసరం స్పీకర్‌కు లేదని తెలిపారు. కల్వకుంట్ల రాజ్యాంగాన్ని అమలుచేసిన వారి సలహాలు, సూచనలు తమకు అవసరం లేదని తెలిపారు. సమయం వచ్చినప్పుడు స్పీకర్ నిర్ణయం తీసుకుంటారు, మేం పార్టీ మారినవారి అనర్హతకు కట్టుబడి ఉంటామని ఆయన వివరించారు.

# చెరువులో పడి ఇద్దరు అన్నదమ్ముల మృతి

**ఆఖరి మజిలీలోనూ విడిపోని రక్తసంబంధం**

**చింతకాని, ఆగస్టు 4, ప్రభాతవార్త:** ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు చెరువులోపడి మృతి చెందిన ఘటన ఖమ్మం జిల్లాలోని చింతకాని మండల పరిధిలో నాగులవంచలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలం నాగులవాంచ గ్రామానికి చెందిన కంభం నాగేశ్వరరావు (62) కంభం సత్యం (58) ఇద్దరు అన్నదమ్ములు నాగులవంచ శివారులో ఉన్న రెడ్డి చెరువును చేపలు పెంచుకునేందుకు వేలం పాటలో ఆ చెరువును దక్కించుకున్నారు. అప్పటి నుంచి చేపల పెంపకం చేపట్టి ప్రతిరోజు చెరువు కాపలాకి వెళ్లేవారు. ప్రతిరోజు లాగే ఆదివారం ఉదయాన్నే చేపల సైజు చూద్దామని వెళ్లారని వెళ్లిన వారు సాయంత్రం వరకు తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు చెరువు వద్దకు వెళ్లి చూడగా చెరువు కట్టపై వారి అన్నదమ్ముల యొక్క ద్విచక్ర వాహనం దుస్తులు చెప్పులు కనిపించాయని వారు తెలిపారు. అన్నదమ్ములు ఇద్దరు చెరువులోకి దిగారు అనుకొని ఎటు చూసినా కనిపించకపోవడంతో ఏమైనా ప్రమాదం జరిగిందేమోనని ఆందోళన చెంది పోలీసులకు సమాచారం ఇచ్చామన్నారు. దీంతో చింతకాని ఎస్సై షేక్ నాగుల మీరా ఆధ్వర్యంలో రాత్రి నుండి ఉదయం వరకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలను రంగంలో దింపి గాలింపు చర్యలు చేపట్టారు. సోమవారం ఉదయం 5 గంటల సమయంలో మృతదేహాలు లభ్యమైనట్లు ఎస్సై షేక్ నాగుల మీరా తెలిపారు. మృతదేహాలను బయటకు తీసి కేసు నమోదు చేసి మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు... ఇదిలా ఉండగా ఇదే నాగులవంచ గ్రామంలో ఆదివారం మధ్యాహ్నకాల సమయంలో గేద చెరువులోకి దిగి ఒడ్డుకు రాకపోవడంతో దానిని తోలుకొద్దామని ఇదే గ్రామానికి చెందిన తోటకూరి జగన్ అనే యువకుడు చెరువులో దిగిన క్రమంలో లోపల కుపం లోకి వెళ్ళడం తో మృతి చెందారు ఒకేరోజు నాగులవంచ గ్రామంలోని అదే చెరువులో పడి ముగ్గురు చనిపోవడంతో నాగులవంచ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి



బిసి భవన్‌లో చలోఢిల్లీ వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎంపి ఆర్.కృష్ణయ్య, చిత్రంలో గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్ తదితరులు

# పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టాలి

**18, 19న చలో ఢిల్లీ: ఎంపి ఆర్.కృష్ణయ్య**

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలని, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని కేంద్ర బడ్జెటులో బిసిల అభివృద్ధికి 2 లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18,19వ తేదీలలో చలోఢిల్లీ కార్యక్రమం చేపడుతున్నామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. ఈ కార్యక్రమం సందర్బంగా తెలంగాణ బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్ అధ్యక్షతన ఢిల్లీలో జరిగే ఈ సదస్సులో తెలంగాణ, ఎపి, కర్ణాటక, ఒడిశా రాష్ట్రాల నుండి పెద్దఎత్తున పాల్గొంటారని తెలిపారు. 'పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టారని గత 30 ఏళ్లుగా ఢిల్లీ పార్లమెంటు వద్ద 102 సార్లు ధర్నాలు నిర్వహించాం. 66 సార్లు ప్రధాన మంత్రులను కలిసి చర్చలు జరిపాం. వందలాది పార్లమెంటు సభ్యులను, ప్రతిపక్ష పార్టీలను కలిసి విజ్ఞప్తి చేశాం. కేంద్ర ప్రభుత్వానికి 18 డిమాండ్లు సమర్పించగా అందులో జాతీయ బిసి కమిషన్‌కు రాజ్యాంగబద్ధమైన హోదా, కేంద్ర ఓబిసి రిజర్వేషన్లను గ్రూపులుగా వర్గీకరించడానికి అంగీకరించారు. జీవోలు జారీ చేశారు. ఇంకా అంగీకరించిన నాలుగు డిమాండ్లలో రెండు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ, కేంద్ర బడ్జెటు బీసీ విద్యార్థులకు స్కాలర్ షిప్ పూర్తి ఫీజురియంబర్స్ మెంట్ డిమాండ్లు పరిష్కారం కాలేదన్నారు'. బీసీ బిల్లుకు మద్దతు ఇవ్వాలని అన్ని రాజకీయ పార్టీలను కోరారు. జాతీయస్థాయి తెలుగు రాష్ట్రాలలో ఉన్న మాదిరిగా పూర్తి ఫీజుల రీయింబర్స్‌మెంట్, ప్రతి విద్యార్థికి 20వేల స్కాలర్ షిప్ పథకం పెట్టాలని డిమాండ్ చేశారు. అలాగే నాణ్యమైన విద్య కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ రెసిడెన్షియల్ పాఠశాల స్కీం, హాస్టళ్ళు మంజూరు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం 76 సంవత్సరాలుగా బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించకుండా అన్యాయం చేస్తున్నాయి. కార్యక్రమంలో నీల వెంకటేష్ గుజ్జు కృష్ణ జిల్లపల్లి అంజి, వేముల రామకృష్ణ, అనంతయ్య, నందా గోపాల్, రాజేందర్, శివకుమార్ యాదవ్, శివ ముది రాజ్, సాయియాదవ్, నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతర ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వొద్దు

**ఏజెన్సీ ప్రాంతాల్లో ఉపాధ్యాయ ప్రమోషన్లు ఆపాలి**

**ప్రభుత్వానికి టిజి టిటిఎఫ్ విజ్ఞప్తి**

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన ఉపాధ్యాయులను కాదని.. వేరే వర్గాల వారికి పదోన్నతులు ఇవ్వరాదని తెలంగాణ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్(టిజి టిటిఎఫ్) డిమాండ్ చేసింది. ఈ మేరకు పాఠశాల విద్య శాఖ అదనపు డైరక్టర్ లింగయ్యకి సోమవారం వినతి పత్రం ఇచ్చినట్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజి టిటిఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం బిచ్చ, రాష్ట్ర గౌరవ సలహాదారులు బి శంకర్, సోషల్ మీడియా కన్వీనర్ వీరు నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జి బన్సీలాల్, బి బిచ్చ పాల్గొన్నారు.

ఏజెన్సీ ప్రాంతంలో వెంటనే పదోన్నతులు ఆపాలని లక్ష్మణ్ నాయక్ డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారత రాజ్యాంగం 5, 6వ షెడ్యూల్, 10వ భాగం, ఆర్టికల్ 244(1), పెసా యాక్ట్, 1/70 యాక్ట్‌కిలోబడి షెడ్యూల్ ఏరియాలో ఉద్యోగాలు, రాజకీయ పదవులు, భూమి మీద హక్కు, టెండర్లు, చైర్మన్ పదవులన్నీ స్థానిక గిరిజనులకే దక్కుతాయని తెలిపారు.

ఆర్టికల్ 14, 15, 16, ఇంద్రసాహాని కేసుతో ఏజెన్సీ ప్రాంత చట్టాలకు ఎటువంటి సంబంధం లేదన్నారు. కానీ సుప్రీమ్ కోర్టు ఏజెన్సీ చట్టాలను పరిగణనలో తీసుకోకుండా, జిఓ 3 విషయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును కూడా పరిగణనలో తీసుకోకుండా, ఆర్టికల్ 14, 15, 16, ఇంద్రసాహాని కేసును పరిగణనలోకి తీసుకొని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏజెన్సీ చట్టాలకు అనుగుణంగా ఇచ్చిన జిఓ జిఓ3కి వ్యతిరేకంగా తీర్పు వచ్చిందని గుర్తు చేశారు. సుప్రీంకోర్టు తీర్పుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎటువంటి సపోర్టింగ్ ఆర్డర్ ఇవ్వలేదని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునః సమీక్షి ంచే పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు.

70 శాతం నుంచి 80 శాతం గిరిజన జనాభా ఉన్న ఏజెన్సీ జిల్లాలలో గిరిజనుల ఏజెన్సీ హక్కులను కాదని పదోన్నతులు ఎలా నిర్వహిస్తారని లక్ష్మణ్ నాయక్ ప్రశ్నించారు. పదోన్న తులు ఆపని పక్షంలో జిల్లా స్థాయిలో పదోన్నతులు జరగనివ్వమని హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ పదోన్నతుల విషయంలో అడక్వసీ అనేది ప్రస్తుతం ఉన్న ఖాళీల సంఖ్యను బట్టి ఎవరి వాటా వారికి ఇవ్వగలరని తెలిపారు.

జనరల్ రోస్టర్ కట్ ఆఫ్ తేదీ లోపల పదోన్నతులు పొందిన ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులను జనరల్ కేటగిరీ అభ్యర్థులుగా పరిగణించాలన్నారు. డైరెక్ట్ రిక్రూట్మెంట్‌లో ఉన్న ఖాళీలలో అడక్వసీ ప్రకారం ఎవరి వాటా వారికి ఇస్తున్నట్లుగా ప్రమోషన్ రిక్రూట్‌మెంట్‌లో కూడా ఉన్న ఖాళీల నుండి ఎవరి వాటా వారికి ఇవ్వాలన్నారు. ఎన్‌సిఈఆర్‌టీ నార్మ్స్ ఆధారంగా సుప్రీంకోర్టు తీర్పుకు లోబడి టెట్ క్వాలిఫై అయిన ఉపాధ్యాయులకు మాత్రమే పదోన్న తులు కల్పించాలనే డిమాండ్‌లతో వినతి పత్రం ఇచ్చినట్టు తెలిపారు.

# లైఫ్‌సైన్సెస్ కంపెనీలకు రాజధానిగా హైదరాబాద్

## ఎలీలిల్లీ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ప్రారంభించిన సిఎం రేవంత్‌రెడ్డి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 4:** లైఫ్‌సైన్సెస్ కంపెనీలకు రాజధానిగా హైదరాబాద్ ఎదిగిందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. అమెరికాకు చెందిన ప్రముఖ ఫార్మా కంపెనీ ఎలీ లిల్లీ గచ్చిబౌలిలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను ప్రారంభించింది. ఎలీ లిల్లీ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు హాజరయ్యారు, ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగంలో ఈరోజు చరిత్రక మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల్లోనే చేసిన ప్రయత్నాల ఫలితంగానే ఈ రోజు హైదరాబాద్ నగరం ప్రపంచ స్థాయి గ్లోబల్ జీసీసీ రాజధానిగా ఎదిగిందన్నారు. ఇందుకు ఈ కార్యక్రమమే తిరుగులేని నిదర్శనమని, మా ప్రభుత్వ చిత్తశుద్ధి, దృష్టికోణం, కృషి ఫలితంగానే ఇది సాధ్యమైందన్నారు. ఈ విజయం సాధించడంలో అహర్నిశలు శ్రమించిన మంత్రి శ్రీధర్‌బాబుకు, జయేష్ రంజన్‌కు పాలుపంచుకున్న అధికారులందరికీ హృదయపూర్వక అభినందనలు ప్రకటించారు. ఇది తెలంగాణ రైజింగ్-2047 దిశగా మేము వేసిన మరొక ముఖ్యమైన అడుగు.తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ ఎకానమిగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నా మన్నారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఎలీ లిల్లీ సంస్థ లీడర్‌షిప్‌ను, ఉద్యోగులను హైదరాబాద్ నగరానికి సాదరంగా ఆహ్వానం పలుకుతున్నట్లు తెలిపారు. తెలంగాణపై నిరంతర నమ్మకం ఉంచి, అండగా నిలిచి అన్ని విధాలుగా మద్దతు ఇస్తున్నందుకు పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులు, ప్రపంచ శ్రేణి కార్పొరేషన్లకు, కంపెనీలకు ధన్యవాదాలు తెలిపారు, ప్రారంభమైన ఎలీ లిల్లీ నూతన కేంద్రం.. ఆ సంస్థ గ్లోబల్ కార్యకలాపాలను మరింత వేగవంతం చేయడానికి ఉపయోగపడ నుందన్నారు..ఈ టెక్నాలజీ, ఇన్నోవేషన్ సెంటర్, ప్రపంచవ్యాప్తంగా రోగులకు పరిష్కారాల కోసం పరిశోధనలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఎలీ లిల్లీ సంస్థను హైదరాబాద్ నగరంలో ఏర్పాటు చేయడమంటే ఈ నగరం ఘనతను మీరు ప్రపంచానికి చాటి చెప్పినట్లేనని చెప్పారు. హైదరాబాద్ నగరంలో టాలెంట్ ఉంది, లీడర్‌షిప్ ఉంది, విజన్ ఉంది, మంచి పాలసీ ఉంది, మౌలిక సదుపాయాలు ఉన్నాయి. అందుకే ఎలీ లిల్లీ లాంటి గ్లోబల్ లీడర్లకు ఇది అనుకూలమైన కేంద్రంగా మారిందన్నారు. భారతదేశ లైఫ్ సైన్సెస్ రాజధానిగా హైదరాబాద్ ఇప్పటికే గుర్తింపు పొందింది. 2000కు పైగా లైఫ్ సైన్సెస్ కంపెనీలు ఇక్కడ ఉన్నాయి.200కి పైగా ప్రఖ్యాత అంతర్జాతీయ సంస్థలు హైదరాబాద్ నగరం నుంచి తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయని చెప్పారు. భారత్‌లో ఫార్మాస్యూటికల్ ఉత్పత్తిలో సుమారు 40 శాతం తెలంగాణలోనే జరుగుతోందన్నారు. .ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న ప్రతి 3 టీకాలలో ఒకటి హైదరాబాద్లో అభివృద్ధి చేయడం లేదా తయారవుతుండటం మాకు గర్వకారణమన్నారు..హైదరాబాద్లోని జీనోమ్ వ్యాలీ, భారతదేశంలోని అతిపెద్ద లైఫ్ సైన్సెస్ పరిశోధన అభివృద్ధి సమూదాయంగా నిలిచింది.ప్రపంచంలోని అగ్రశ్రేణి ఫార్మాస్యూటికల్, బయోటెక్నాలజీ సంస్థల కోసం హైదరాబాద్ అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రపంచ గమ్యస్థానంగా మారింది. ఈరోజు, ఎలీ లిల్లీ సంస్థ రాకతో, లైఫ్ సైన్సెస్ రంగంలో మేము మరో మెట్టుకు చేరుకున్నాం. మధుమేహం, ఆంకాలజీ, ఇమ్యునాలజీ, న్యూరోసైన్స్ రంగాలలో ఎలీ లిల్లీ సంస్థ కృషి ఒక గేమ్ ఛేంజర్ గా నిలిచిపోతుందన్నారు..ఎలీ లిల్లీ సంస్థ చేసిన కృషి మిలియన్ల మంది జీవితాలను ప్రభావితం చేయడంతో వారిని రక్షించడానికి తోడ్పడింది. నేను, మా ప్రభుత్వం అన్ని వేళలా మీకు అండగా ఉంటాం పారదర్శకత, అభివృద్ధి, ఆవిష్కరణలకు అనువైన వాతావరణం కల్పిస్తున్నాం. హైదరాబాద్‌లో పని చేయబోయే ఎలీ లిల్లీ ఉద్యోగులు.. కేవలం హైదరాబాద్లో నివసించడం, పనిచేయడం మాత్రమే కాదు ఇప్పుడు మీరు మా కుటుంబ సభ్యులుగా మారారు. మీరు హైదరాబాద్ నుంచి గ్లోబల్ హెల్త్‌కేర్ భవిష్యత్తును తీర్చిదిద్దనున్నారు.మీ సహకారంతో, తెలంగాణను భారతదేశ లైఫ్ సైన్సెస్ రాజధానిగా మాత్రమే కాకుండా... ప్రపంచంలో ఆరోగ్య సంరక్షణ ఆవిష్కరణలకు నంబర్ వన్ హబ్‌గా తీర్చిదిద్దుతాం.మనమందరం కలిసి కొత్త ఆవిష్కరణలు చేద్దాం, ప్రజల జీవితాలను మారుద్దాం, ప్రపంచ ఆరోగ్య సంరక్షణ భవిష్యత్తును పునర్ నిర్వచిద్దామని పిలుపునిచ్చారు.

# తెలుగు పరిరక్షణలో ఎమ్వీఆర్ మేటి

### దివంగత విద్యామంత్రి మండలి వెంకటకృష్ణారావు శతజయంతి సభలో ఏపి సిఎం చంద్రబాబు



సోమవారం విజయవాడలో మండలి స్మృతిసంచిక లైట్ హౌస్ ఇన్ ది స్ట్రామ్ పుస్తకాన్ని ఆవిష్కరించిన ఏపి సిఎం చంద్రబాబు

**విజయవాడ.ఆగస్టు4.ప్రభాతవార్తప్రతినిధి:** ఒకప్పుడు విలువలతో కూడిన రాజకీయాలు చూశామని కానీ ప్రస్తుతం రాజకీయాలు చూస్తుంటే బాధేస్తుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.మండలి వెంకట కృష్ణారావు జీవి తాంతం సమాజ హితం కోసం శ్రమించారన్నారు.దివి సీమను దీగా ఆయనను శ్లాఘిస్తున్నారంటే ఆ వెనుక త్యాగాలు మరువ లేనివన్నారు. గాంధీజీ ఆశయాలను తూచా తప్పకుండా ఆచరిం చిన వ్యక్తి మండలి కృష్ణారావు అని ఆయన పేర్కొన్నారు. ఎం దరో మహానుభావులకు నిలయం కృష్ణాజిల్లా అని చెప్పారు. సమా జానికి ఎక్కడఇబ్బంది వచ్చినా తనకు వచ్చిన ఇబ్బందిగా భావించి పనిచేసిన వ్యక్తి మండలి వెంకట కృష్ణారావు అని తెలిపారు. విద్యాశాఖ మంత్రిగా పని చేసే సమయంలో అనేక సంస్కరణలకు మండలి కృష్ణారావు ఆద్యుడని పేర్కొన్నారు. ప్రపంచ తెలుగు మహాసభలను తెలుగు వారికి పరిచయం చేసిన వ్యక్తి కూడా మండల కృష్ణారావేనని పేర్కొన్నారు. సోమవారం విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు శతజయంతి ఉత్సవాలను జ్యోతి ప్రజ్వలనతో ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మండలి వెంకట కృష్ణారావు స్మృతిసంచికగా వెలువరించిన లైట్ హౌస్ ఇన్ ది స్ట్రామ్ పుస్తకాన్ని సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. అనంతరం విజయవాడ కేంద్రీయ నియోజకవర్గ శాసనసభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ నేను ఈ కార్యక్రమానికి రావడానికి ఓ ముఖ్య కారణం ఉంది. నేటి తరానికి విలువలతో కూడిన రాజకీయాలు ఎలా ఉంటాయో తెలియాలి.

1978- 1983 మధ్య కాలంలో మండలి వెంకట కృష్ణారావుతో ఎమ్మెల్యేగా కలిసి పనిచేసే అవకాశం నాకు వచ్చింది. విలువలతో కూడిన రాజకీ యాలు, సేవాభావంతో పనిచేసిన నాయక త్వాన్ని ఒకప్పుడు చూశాం. ఇప్పుడు పూర్తిగా విలువలు పడిపోయాయి. అడ్డదారుల్లో డబ్బు సంపాదించడమే ధ్యేయంగా ఉంటున్నారు. గాంధీజీ ఆశయాలను తూచా తప్పకుండా పాటించిన మండలి వెంకట కృష్ణారావు మహాత్మునికి నిజమైన వారసుడు అని సీఎం చంద్రబాబు అన్నారు.

**ఉప్పెనను మించిన సాయం** "1977 నవంబర్ 19న దివిసీమలో వచ్చిన ఉప్పెన 12 వేల మంది ప్రాణాలు తీసింది. లక్షల మందిని నిరాశ్రయులను చేసింది. దేశ చరిత్రలోనే ఇలాంటి ఉప్పెన చూడలేదు. నాటి ప్రళయంలో ప్రజలను ఆదుకోవడంతో పాటు, ఆ తరువాత కాలంలో ప్రజలకు కనీస అవసరాలు అందించడంలో వెంకట కృష్ణారావు అందించిన సేవలను సమాజం ఎప్పటికీ మరిపోలేదు. నేను కూడా ముఖ్యమంత్రిగా 1996లో సూపర్ సైక్లోన్ చూశాను. ఆ రోజు ఉభయ గోదావరి జిల్లాలు, అతలాకుతలం అయ్యాయి. విశాఖలో హుద్‌హుద్ సమయంలోనైతే పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చే వరకూ అక్కడే ఉండి పనిచేశాను.

# మంత్రి సీతక్క చొరవతో ములుగు అభివృద్ధికి గ్రీన్‌సిగ్నల్

### రాష్ట్ర వైల్డ్‌లైఫ్ బోర్డు 9వ సమావేశంలో కీలక నిర్ణయాలు

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** ములుగు జిల్లాలో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న రహదారి సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. మంత్రి సీతక్క దీర్ఘకాలంగా చేస్తున్న పోరాటానికి ఫలితంగా, తెలంగాణ రాష్ట్ర వైల్డ్ లైఫ్ బోర్డు 9వ సమావేశంలో ములుగు ఏజెన్సీ ప్రాంతానికి సంబంధించిన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ లభించింది. సచివాలయంలో అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అధ్యక్షతన, స్పెషల్ ఇన్వైటీగా మంత్రి సీతక్క నేతృత్వంలో బోర్డు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధి, వైల్డ్ లైఫ్ ప్రాంతాల గుండా రోడ్లు, ఆప్టికల్ ఫైబర్ కేబుల్స్, సబ్‌స్టేషన్ల నిర్మాణం, స్టాండింగ్ కమిటీ ఏర్పాటు వంటి అనేక అంశాలపై చర్చ జరిగింది.అలాగే మహబూబాబాద్ జిల్లా పాకాల కొత్తగూడెం గ్రామంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి అవసరమైన 0.80 హెక్టార్ల అటవీ భూమిని బదిలీ చేయడంపై నిర్ణయం తీసుకున్నారు.నివాస ప్రాంతాల్లో అటవి జంతుల కట్టడి కోసం నాలుగు క్విక్ రెస్పాన్స్ టీమ్‌లు ఏర్పాటు చేయాలని,ఎకో టూరిజాన్ని ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలని,అరణ్య భవనలో ప్రత్యేకంగా టైగర్ సెల్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.మంత్రి సీతక్క దీర్ఘకాలంగా చేస్తున్న పోరాటం ఫలితంగా ములుగు ఏజెన్సీలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు వైల్డ్‌లైఫ్ బోర్డు అనుమతులిచ్చింది. ప్రధానంగా ములుగు జిల్లాలోని కంతనపల్లి, లవ్వాల్, కొండపర్తి, కొడిశెల, ఐలాపురం, పాకాల కొత్తగూడెం నుండి దుబ్బగూడెం వరకు రహదారుల నిర్మాణం కోసం చాలా కాలంగా సీతక్క ఫైట్ చేస్తున్నారు.కాని అటవి, పర్యవరణ చట్టాల కారణంగా రహదారుల నిర్మాణానికి అటవి శాఖ అడ్డుచెబుతోంది.అయితే సోమవారం నాడు జరిగిన తెలంగాణ వైల్డ్ లైఫ్ బోర్డు 9వ సమావేశం ఆయా గ్రామాల రహదారుల నిర్మాణానికి అంగీకరించింది.మంత్రి సీతక్క ప్రతిపాదించిన ఆయా గ్రామాలకు రోడ్లనిర్మాణానికి అనుమతులు మంజూరయ్యాయి.

# జమ్మూకాశ్మీర్ కోసమే మోడీ, అమిత్‌షా రాష్ట్రపతితో భేటీ?

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** జమ్ముకాశ్మీర్‌కు సంబంధించిన అంశాలపై చర్చించేందుకే ప్రధానిమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలు గంటల వ్యవధిలో ముందు రోజు రాష్ట్రపతి ద్రౌపదిముర్ముతో భేటీ అయినట్లు తెలుస్తోంది. జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక హోదాను రద్దుచేసి 370వ అధికరణం రద్దుచేసి సరిగా నేటికి ఆరేళ్లవుతుంది. 370వ అధికరణాన్ని కేంద్రం 2019 ఆగస్టు ఐదో తేదీ రద్దుచేసింది. ఆ రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. ఆతేదీకి రెండురోజులముందే వీరిరువురూ రాష్ట్రపతిని కలవడం వెనుక కేవలం జమ్ముకాశ్మీర్‌లో రాష్ట్రహోదా పునరుద్ధరణకేనన్న వాదన వినిపిస్తోంది. కచ్చితమైన గడువు లేకపోయినా రాష్ట్రహోదా పునరుద్ధరణకు అనేక పర్యాయాలు అటు ప్రధానిమోడీ, ఇటు హోంమంత్రి అమిత్‌షా ఇద్దరూ హామీ ఇచ్చారు. ఇక బీహార్ ఓటర్లజాబితాపై జరుగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ కూడా పార్లమెంటులో విపక్షాలు పట్టుబడుతున్నాయి. వీటిపైనా రాష్ట్రపతి సమక్షంలో చర్చకువచ్చినట్లు సమాచారం. జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక హోదా రద్దు రాజ్యాంగ బద్ధమేనని 2023లో సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. అప్పట్లోని పరిస్థితుల దృష్ట్యా 370వ అధికరణం ప్రవేశపెట్టారని, అది తాత్కాలిక ఏర్పాటుమాత్రమేకాని శాశ్వతం కాదని దాన్ని రద్దుచేసే అధికారి రాష్ట్రపతికి ఉందని స్పష్టంచేసారు. కాగా జమ్ముకామ్మీర్‌ఖు గత ఏడాదిజరిగిన ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ కాంగ్రెస్‌కూటమి విజయం సాధించగా కేంద్రపాలితప్రాంతంగా ఉన్న జమ్ముకాశ్మీర్ తొలి సిఎంగా ఓమర్ అబ్దుల్లా బాధ్యతలుచేపట్టారు. అప్పటినుంచి రాష్ట్రహోదాకోసం ఆయన కేంద్రంపై ఒత్తిడి తెస్తూనే ఉన్నారు. 2014లో మీరు ఇక్కడికి వచ్చినపుడు నేను రాష్ట్రానికి సీఎంగా ఉన్నానని, కానీ ఇపుడు ఒక కేంద్రపాలితప్రాంత సీఎంగా డిమోట్ అయ్యాయనని అన్నారు. అప్పుడు రైల్వేశాఖసహాయ మంత్రిగాఉన్న వ్యక్తికి లెఫ్టినెంట్ గవర్నర్‌గా పదోన్నతి వచ్చిందని, త్వరలోనే నాకు ప్రమోషన్ వస్తుందని భావిస్తున్నానని దీన్ని సరిదిద్దేందుకు ఎక్కువ అవధి పట్టదనే భావిస్తున్నానని మోడీని ఓమర్ నేరుగా ప్రశ్నించిన సంగతి కూడా తెలియందికాదు.


# కొంతమంది బిఆర్‌ఎస్ నేతలను అరెస్ట్ చేయొచ్చు, భయపడొద్దు : కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,ఆగస్టు4:** అది కాళేశ్వరం కమిషన్ కాదు, కాంగ్రెస్ కమిషన్ అని బిఆర్‌ఎస్ అధినేత, మాజీ సిఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావు వ్యాఖ్యానించారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ ఊహించి నదేనని స్పష్టం చేశారు. దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కాళేశ్వరంపై పీసీ ఘోష్ నివేదిక బయటకు వచ్చిన నేపథ్యంలో సోమవారం ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్‌లో పార్టీ ముఖ్యనేతలతో ఆయన సమావేశమయ్యారు. ఆరు గంటలకు పైగా జరిగిన ఈ సమావేశంలో హరీశ్‌రావు, కెటిఆర్, జగదీష్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి తదితరులు ఉన్నారు. కొంత మంది బీఆర్‌ఎస్ నేతలను అరెస్ట్ చేయవచ్చు.. భయపడ వద్దని వారికి సూచించారు. కమిషన్ నివేదిక ఊహించిందనట్లేగానే వచ్చిందని, దానిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికిరాదన్నవాడు అజ్ఞాని అని ఆయన అభివర్ణించారు. కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని బీఆర్‌ఎస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని సూచించారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అందరిదీ

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

### 'ఇందిరా భవన్'గా నామకరణం



**నల్గొండ ప్రతినిధి, ఆగస్టు 4, ప్రభాతవార్త:** 5 బెడ్ రూములు, విడియో కాన్ఫరెన్స్ హాల్, స్టాఫ్ క్వార్టర్స్, సెక్యూరిటీ గదులతో అత్యంత అధునాతన సౌకర్యాలతో నల్గొం పట్టణం నడిబొడ్డున నిర్మించిన నల్గొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, మినిస్టర్ బంగ్లాకు 'ఇందిరాభవన్' అని పేరు పెడుతున్నట్లు రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. నల్గొండ క్లాక్ టవర్ సెంటర్లో రూ. 13 కోట్లతో నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సోమవారం అయన ప్రారం భించారు. పూజా కార్యక్రమాలు నిర్వహించాక మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉండేవిధంగా క్లాక్ టవర్ సెంటర్లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని నిర్మించామని, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎమ్మెల్యే ఒక్క డిదే కాదని అందరిదని ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు నల్గొండకు వచ్చిన ప్పుడు వసతి ఉండే విధంగా క్యాంపు కార్యాలయాన్ని నిర్మించామని తెలిపారు. అందుకే ఈ కార్యా లయానికి 'ఇందిర భవన్' అని నామకరణం చేసినట్లు వెల్లడించారు. నల్గొండ జిల్లాలో అభివృద్ధి కార్యక్ర మాలు శరవేగంగా నడుస్తు న్నాయని, అంతే కాక ఆయా నియోజక వర్గాలలో కొత్త పనులు మంజూర య్యాయని తెలిపారు. నకిరేకల్ నియో జకవర్గంలో తహసీల్దార్, ఎంపీడీవో మ, పోలీస్ స్టేషన్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలకు 20 కోట్ల రూపాయలను మంజూరు చేస్తూ మంత్రి క్యాంప్ కార్యాలయంలో మొదటి ఫైల్‌పై సంతకం పెట్టారు. అలాగే నకిరేకల్ వంద పడకల ఆసుపత్రిని నవంబర్లో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.మిర్యాలగూడ నియోజకవర్గంలో చింతపల్లి, నంది పాడు 2 బ్రిడ్జిలను హామ్ విధానంలో చేపట్టనున్నామని, పది రోజుల్లో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. నల్గొండ జిల్లా ప్రభుత్వ ప్రధానాస్పత్రిలో నెలకు 750 ప్రసవాలు అవుతున్నాయని, ఉస్మానియా తర్వాత ఇదే అతి పెద్ద ఆసుపత్రి అని అన్నారు. తిప్పర్తి, కనగల్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలను 30 పడకల ఆసుపత్రులుగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. నల్గొండలో 200 కోట్ల రూపాయలతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామన్నారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను వచ్చే మూడు సంవత్సరాల్లో పూర్తి చేసేందుకు ప్రణాళికతో ముందుకెళ్తున్నామని తెలిపారు.

# గ్యాస్ సిలిండర్ పేలి ఒకరి మృతి

### మరో నలుగురికి గాయాలు

**హైదరాబాద్ (మేడ్చల్), ఆగస్టు 4, ప్రభాతవార్త:** మేడ్చల్ పట్టణంలో సోమవారం రాత్రి ఘోర ప్రమాదం సంభవించింది. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం సమీపంలో ఉన్న ప్రధాన కూడలి వద్ద మాజీ ఎంపీటీసీ మురళి ఇంటిలో ఒక్కసారిగా గ్యాస్ సిలిండర్ పేలడంతో, ఆ భారీ పేలుడు ధాటికి ఇల్లు పూర్తిగా కూలిపోయింది. ఇంటి కింద ఉన్న పూల దుకాణంతో పాటు, మరో మొబైల్ దుకాణం సహా మొత్తం మూడు దుకాణాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ప్రమాద సమయంలో అటుగా నడుచుకుంటూ వెళ్తున్న బీహార్‌కు చెందిన ఓ వ్యక్తిపై శిథిలాలు పడడంతో వాటి కింద చిక్కుకుపోయి అతడు అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ ప్రమాదంలో మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వారందరినీ స్థానికుల సహాయంతో పోలీసులు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. సిలిండర్ పేలుడుకు గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. గ్యాస్ లీకేజీ వల్ల ప్రమాదం జరిగిందా? లేక షార్ట్ సర్క్యూట్ కారణమా అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# బాలికపై ఉపాధ్యాయుడు లైంగిక వేధింపులు

### పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** చిన్నారీ బాలికపై ఉపాధ్యాయుడు లైంగిక వేధింపులకు పాల్పడడమే కాకుండా బూతులు తిడుతూ నానా చిత్రహింసలకు గురి చేశాడని సోమవారం పాఠశాల ముందు తల్లిదండ్రులు, బంధువులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. సంగారెడ్డి శాంతినగర్‌లోని ఓ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న ఓ బాలికపై ఇంగ్లీష్ టీచర్ లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని కుటుంబసభ్యులు ఆరోపించారు. తన కుమార్తె తమకు చెప్పిందని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే విషయమై పాఠశాల ప్రిన్సిపల్‌కు చెప్పగా నిర్లక్ష్యపు సమాధానమిస్తున్నారని మండిపడ్డారు. సదరు టీచర్ నిత్యం వేధింపులకు గురి చేసేవాడని, బూతులు మాట్లాడతాడని చెప్పున్నారు. అయితే టీచర్‌కు భయపడి తమకు చెప్పలేదని ఆవేదన వ్యక్తం చేశారు. లైంగిక వేధింపులకు పాల్పడిన టీచర్‌ను అప్పగించాలని ఒత్తిడి తీసుకరావడంతో సదరు పాఠశాల యజమాన్యం పోలీసులకు సమాచారం అందించడంతో అక్కడికి చేరుకొని పరిస్థితిని అదుపు చేశారు. టీచర్‌ను సంగారెడ్డి పోలీస్‌స్టేషన్‌కు తరలించి పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

# రామగుండం అధికారులకు కేంద్రం ఆదేశాలు

# రాష్ట్రానికి 65 వేల టన్నుల యూరియా

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** ప్రస్తుత ఖరీఫ్ సీజను ముమ్మరంగా సాగుతున్న తరుణంలో తెలంగాణలో యూరియా కొరత ఏర్పడటంపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ఈ కొరతను అధిగమించేందుకు రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లాలోని రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్‌ఎఫ్‌సీఎల్) నుంచి ఈ నెలలో తెలంగాణకు 65 వేల టన్నుల యూరియా సరఫరా చేయాలని కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ ఆదేశించింది. ఈ మేరకు దీనికి సంబంధించి కేంద్రం రామగుండం ఎరువుల కర్మాగారం అధికారులకు ఉత్తర్వులు జారీ చేసింది. కాగా జూన్‌లో 30 వేల టన్నులకు 14 వేల టన్నులు, జూలైలో 30 వేల టన్నులకు 16 వేల టన్నుల యూరియాను మాత్రమే సరఫరా రాష్ట్ర వినియోగం నిమిత్తం సరఫరా చేశారు. అయితే మే, జూన్ నెలల్లో వార్షిక మరమ్మతులతో 40 రోజులతో పాటు, గత నెలలో అమ్మోనియా పైపులైన్ లీకేజీతో 18 రోజులు ప్లాంట్ షట్‌డౌన్ కావడంతో యూరియా ఉత్పత్తికి తీవ్ర అంతరాయం ఏర్పడింది.

గత రెండు నెలల్లో 65 వేల టన్నుల యూరియా రవాణాకు అవకాశముండేదని తెలుస్తోంది. ఫలితంగా తెలంగాణకు సరఫరా అయిన యూరియాను గతేడాదితో పోలిస్తే 25 శాతం మాత్రమే ఈ సారి సరఫరా అయ్యింది. దీంతో తెలంగాణకు యూరియా కోటా తగ్గించారని, అవసరాలకు సరిపడా ఇవ్వాలని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డాకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# సంక్షేమ గురుకులాల్లో ఆగని ఫుడ్‌పాయిజనింగ్

### ఆసిఫాబాద్‌లో విద్యార్థులకు అస్వస్థత

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త :** తెలంగాణలోని ప్రభుత్వ, గిరిజన గురుకుల పాఠశాలల్లో ఆహారం నాణ్యత లేక తరచూ అస్వస్థతకు గురికావడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులుఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నా, ఫుడ్ పాయిజనింగ్ సమస్యకు మాత్రం శాశ్వత పరిష్కారం కనిపించడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఇటీవల కాలంలో రాష్ట్రంలోని మంచిర్యాల, భద్రాచలం, నాగర్ కర్నూల్, సంగారెడ్డి జిల్లాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలు వెలుగుచూశాయి. పురుగుల అన్నం, కలుషిత ఆహారం తిని విద్యార్థులు ఆస్పత్రుల పాలవుతున్నారు. కరీంనగర్ జిల్లాలో విద్యార్థినులు నాసిరకం భోజనంపై ఎమ్మెల్యే కవ్వంపల్లి ఎదుటే కన్నీళ్లు పెట్టుకున్నారు. తాజాగా ఆదివారం రాత్రి ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల వసతి గృహంలో భోజనం తిని ముగ్గురు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. అక్కడి సిబ్బంది విద్యార్థులను వెంటనే స్థానిక సర్కార్ దవాఖానకు తరలించి ప్రాథమిక చికిత్స చేయించారు. మెరుగైన వైద్యం కోసం విద్యార్థినులను బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి 108 వాహనంలో తరలించారు. అయితే వాహనం అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. చివరకు ఒక గంట తర్వాత రెండు అంబులెన్స్ రావడంతో విద్యార్థినులను బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా గత వారం రాష్ట్రంలోని నాగర్‌కర్నూల్ లో కలుషితాహారం తినడంతో 111 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటన నాగర్‌కర్నూల్ పట్టణం ఉయ్యాలవాడలోని బీసీ బాలికల గురుకులంలో జరిగింది. స్నాక్స్ కింద స్టూడెంట్లకు పకోడి ఇవ్వగా రాత్రి భోజనంలో క్యాబేజీ కూర, పెరుగు ఇచ్చారు. తర్వాత స్టూడెంట్లు వాంతులు చేసుకోవడంతో పాటు కడుపునొప్పితో ఇబ్బంది పడ్డారు. దీంతో గమనించిన గురుకులం సిబ్బంది 108లో జిల్లా జనరల్ హాస్పిటల్‌కు తరలించి వైద్య చికిత్సలు అందించారు. ఇలా సంక్షేమ గురుకులాల్లో తరచూ ఆహారం పాయిజన్ కావడంతో ప్రభుత్వం అప్రమత్తమై సీరియస్‌గా చర్యలు చేపట్టినా, ఘనటనలు మాత్రం కొనసాగుతుండటం విశేషం.

# మేడిగడ్డ లోపాలకు అన్నింటికీ మాజీ సిఎం కెసిఆర్ బాధ్యుడు



సోమవారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతున్న దృశ్యం

### కాళేశ్వరంతో ప్రజాధనం దుర్వినియోగం జరిగినట్లు పిసి ఘోష్ నిర్ధారణ

### తుమ్మడిహట్టి వద్ద నీటిలభ్యత లేదనడం అవాస్తవం

### మీడియా సమావేశంలో ఉత్తమ్ పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్

**హైదరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** మేడిగడ్డ లోపాలన్నింటికీ మాజీ సిఎం కెసిఆరే బాధ్యుడు అని పిసి ఘోష్ కమిషన్ జ్యుడిషియల్ విచారణ కమిటి నిర్ధారించిందని తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు.సోమవారం తెలంగాణ కేబినెట్ భేటీ ముగిసిన అనంతరం ఉత్తమ్ మీడియాతో మాట్లాడుతూ మేడిగడ్డ బ్యారేజ్లో చాలా లోపాలున్నట్లు సిడబ్ల్యుసి చెప్పిందని, తుమ్మిడిహట్టి దగ్గర నీటి లభ్యత లేదనడం సరైంది కాదని ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికలో స్పష్టమైనట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మీడియాకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ప్రజాధనం దుర్వినియోగం అయినట్లు పిసి ఘోష్ కమిషన్ నివేదిక ఇచ్చిందని, మేడిగడ్డ బ్యారేజ్ వద్దని హై పవర్ కమిటీ ఇచ్చిన నివేదికను కెసి ఆర్ పట్టించుకోలేదని ఉత్తమ్ విమర్శించారు. మొత్తం ఆర్థిక అవతవకలు, అవినీతి, ప్లానింగ్, డిజైనింగ్ అంతా కెసిఆర్ పర్యవేక్షణలోనే జరిగింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ప్రమాదంలో పడేలా మేడిగడ్డ బ్యారేజ్ అంచనాలు పెంచి నిర్మిం చారు. కాళేశ్వరం కమిషను హరీశ్‌రావు సరైన సమాచారం ఇవ్వలేదు. మేడిగడ్డ కరెక్ట్ ప్రదేశంలో కట్టలేదు. కాంట్రా క్టర్లకు అనుకూలంగా చూడటానికి ప్రజాధనం దుర్వినియోగం చేశారు అని ఉత్తమ్ తెలిపారు కాగ్, ఎన్డీఎస్ఏ నివేదికలను ఘోష్ కమిషన్ పరిశీలించింది. కమిషన్ నివేదికపై కేబినెట్లో చర్చించాం. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల పునాదుల్లోనే సమస్యలు. కెసిఆర్ ఇష్టాను సారం ప్రాజెక్ట్ డిజైన్ మార్చేశారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టును గతంలోనే నిర్ణయించారు. 16 లక్షల ఎకరాలకు నీరు ఇచ్చేలా డిజైన్ చేశారు. కెసిఆర్ ఇష్టానుసారం ప్రాజెక్టు డిజైన్లు మార్చేశారు. అధిక వడ్డీకి ఎస్బీఎఫ్ దగ్గర లోన్లు తెచ్చారు. అధిక వడ్డీలకు రూ.84 వేల కోట్ల కు రుణాలు తీసుకొచ్చారు. రుణాలు తెచ్చే విషయంలో అవతవకలకు పాల్పడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాళేశ్వరంపై విచారణ. పిసి ఘోష్ కమిషన్ నివేదికను 25 పేజీలకు కుదించామని అని ఉత్తమ్ వెల్లడించారు. తుమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్ట్ కట్టాలని గతంలో నిర్ణయించినట్లు మంత్రి ఉత్తమ్ గుర్తు చేశారు. రూ.38వేల కోట్లతో తుమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్ట్ చేపట్టాల్సి ఉందన్నారు. కానీ బిఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చి స్థలాన్ని మార్చిందన్నారు. 16 లక్షల ఎకరాలకు నీరు ఇచ్చేలా డిజైన్ చేశారని పేర్కొన్నారు. కానీ కెసిఆర్ సిఎం అయ్యాక ఇష్టానుసారం డిజైన్లు మార్చేశారని మండిపడ్డారు. మేడిగడ్డ డిజైన్, నిర్మాణం అన్నీ కేసీఆరే చేశారని స్పష్టం చేశారు. అప్పుడు సీఎం, నీటిపారుదల మంత్రి రెండు ఆయనే అని తెలిపారు. 2016లో కాళేశ్వరం అగ్రిమెంట్ జరిగిందని, 2019లో పనులు ప్రారంభమయ్యాయని మంత్రి ఉత్తమ్ కుమార్ చెప్పుకొచ్చారు. 2023 అక్టోబర్‌లో మేడిగడ్డ కుంగిపోయిందన్నారు. కేంద్రమంత్రి ఉమభారతి నీటిలభ్యత 220టిఎంసిలు 75శాతం డిపెండబులిటి వాటర్ ఉందని రాష్ట్రప్రభుత్వంకు తెలిపిందని పిసిఘోష్ నివేదికలో తెలిపినట్లు మంత్రి వివరించారు.

**ఎల్ అండ్ టి నవయుగ సంస్థలను తప్పు పట్టిన పిసి ఘోష్**

డిపిఆర్ తయారీకి వాప్కోస్ సంస్థకు ఇచ్చిన రూ.6.77 కోట్లు వసూలు చేయాలని కమిషన్ సిఫారసు చేసిందని తెలిపారు.. కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా ఆర్థిక అవకతవకలు జరిగాయని, ప్రజాధనం దుర్వినియోగం కావడానికి బోర్డు సభ్యులు బాధ్యులని నివేదించింది. క్రిమినల్ బీచ్ ఆఫ్ ట్రస్ట్ కింద అధికారులపై చర్యలు తీసుకోవాలని కమిషన్ సిఫార్సు చేసింది. మేడిగడ్డ ఆనకట్ట నిర్మించిన ఎల్ అండ్ టీని తప్పుపట్టింది. ఆనకట్టకు సంబంధించి ఆ సంస్థకు ఏ సర్టిఫికెట్ ఇవ్వరాదని, ఏడో బ్లాక్ పునరుద్ధరణతో పాటు మిగిలిన లోపాల సవరణకు అయ్యే వ్యయాన్ని ఎల్ అండ్ టీ భరించాలని కమిషన్ స్పష్టం చేసిందనిమంత్రి తెలిపారు. కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణానికి సంబంధించి డీపీఆర్ మొదలుకొని నిర్మాణం, నాణ్యత, నిర్వహణ వరకు అనేక లోపాలు, అక్రమాలు జరిగినట్లు మూడు ఆనకట్టల ప్రణాళిక మొదలు నిర్మాణం, నిర్వహణ వరకు జరిగిన లోపాలను జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఎత్తిచూపింది. అందుకు బాధ్యుల్ని కూడా పేర్కొంది.

భారీ అంచనాల నడుమ జులై 31వ తేదీన విడుదలైన 'కింగ్‌డమ్' చిత్రం.. ప్రేక్షకులను మెప్పు పొందుతూ భారీ వసూళ్లను రాబడుతోంది. అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో గ్యాంగ్ స్టర్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా.. వెండితెరపై ఓ కొత్త అనుభూతిని కలిగిస్తోందని, తాజాగా పాత్రికేయులతో ముచ్చటించిన చిత్ర దర్శకుడు గౌతమ్ తిన్ననూరి, పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

## విజయానికి బలమైన భావోద్వేగాలే కారణం



దర్శకుడు గౌతమ్

**కింగ్‌డమ్ విడుదలకు ముందు, విడుదల తరువాత ఎలా ఉన్నారు?**

– విడుదలకు ముందు చివరి నిమిషం వరకు కూడా తుది మెరుగులు దిద్దడానికి ప్రయత్నిస్తుంటాం. దాని వల్ల నిద్ర కూడా సరిగా ఉండదు. విడుదల తర్వాత ప్రేక్షకుల నుంచి వస్తున్న స్పందన చూశాక ప్రశాంతంగా నిద్రపోయాను.

**కింగ్‌డమ్ అనే టైటిల్ పెట్టడానికి కారణం?**

– ఏ సినిమాకైనా కథ రాసేటప్పుడు మొదట ఒక టైటిల్ అనుకుంటాం. అలాగే, కింగ్‌డమ్ కథ రాసే సమయంలో కూడా కొన్ని టైటిల్స్ అనుకున్నాం. 'యుద్ధకాండ' అనే టైటిల్ ను పరిశీలించాం కానీ, చివరికి 'కింగ్‌డమ్'ని ఖరారు చేశాం.

**ఈ కథ రాసుకున్నప్పుడే విజయ్‌తో చేయాలి అనుకున్నారా?**

–ఈ కథ ఆలోచన ఎప్పటి నుంచో ఉంది. షూటింగ్ విషయంలో స్పష్టత వచ్చిందో. .అప్పుడు సత్యదేవ్‌ని కలవడం జరిగింది. ఆయన కూడా కథ విని, సినిమా చేయడానికి వెంటనే అంగీకరించారు.

**కింగ్‌డమ్ రెండో భాగం ఎప్పుడు మొదలవుతుంది?**

–రెండో భాగానికి సంబంధించిన మూల కథ ఉంది. త్వరలోప్రారంభిస్తాం

**దర్శకుడిగా ఈ ఎనిమిదేళ్ల ప్రయాణం ఎలా ఉంది?**

–ఇంకొన్ని ఎక్కువ సినిమాలు చేసి ఉండాల్సింది అనిపించింది. అలాగే ఒక్కోసారి స్క్రిప్ట్ కోసం ఎక్కువ సమయం కేటాయించాల్సి వస్తుంది. నా తదుపరి సినిమాలను వేగంగా పూర్తి చేయడానికి ప్రయత్నిస్తాను.

# కూలీ విజయం సాధించాలని కోరుకుంటున్నా

సూపర్ స్టార్



రజనీకాంత్, లోకేశ్ కనగరాజ్ కాంబినేషన్ లో ప్రతిష్టాత్మక సన్ పిక్చర్స్ బ్యానర్ పై కళానిధి మారన్ నిర్మించిన క్రేజీ పాన్ ఇండియా యాక్షన్ మూవీ కూలీన. 'కింగ్ నాగార్జున కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆమీర్ ఖాన్, సత్యరాజ్, సౌబిన్ షాహిర్, ఉపేంద్ర, శ్రుతిహాసన్ ముఖ్య పాత్రల్లో కనిపిస్తున్నారు. ప్రమోషనల్ కంటెంట్ తో సినిమా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. డి. సురేష్ బాబు, దిల్ రాజు, సునీల్ నారంగ్, భరత్ నారంగ్ యాజమాన్యంలోని ఆసియన్ మల్టీప్లెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా తెలుగు రాష్ట్రాల్లో ఆగస్టు 14న ఈ చిత్రం గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రీరిలీజ్ ఈవెంట్ కి కింగ్ నాగార్జున మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. నిన్నేపెళ్లాడతా చేసిన తర్వాత 'అన్నమయ్య' చేస్తుంటే.. రజనీ సర్ చెప్పినట్లు ఎప్పుడూ మంచి వాళ్లగానే సినిమాలో నటిస్తే బాగుండదు కదా వైజాగ్‌లో మా ఫస్ట్ షూట్ జరిగింది. ఇందులో బ్యాగ్రౌండ్ స్కోర్ అద్భుతంగా ఉంటుంది. ఈ సినిమాలో పని చేసిన అందరికీ థాంక్ యూ. ఇది నాకు చాలా పాజిటివ్ ఎక్స్పీరియన్స్ ఇచ్చిన సినిమా. చాలా న్యూ ఎక్స్పీరియన్స్ ఇచ్చింది. సినిమా చేస్తూ ఒక బెటర్ యాక్టర్ గా ఫీల్ అయ్యాను. ఈ సినిమా చాలా పెద్ద విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను అన్నారు. సూపర్ స్టార్ రజనీకాంత్ మాట్లాడుతూ, తెలుగు సినిమా ప్రేక్షకులకు. నమస్కారం నేను ఇండస్ట్రీకి 50 ఏళ్లు. ఈ సంవత్సరంలో లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో నేను నటించిన కూలీఆగస్టు 14న రావడం సంతోషంగా ఉంది. కూలీ నా డైమండ్ జూబ్లీ పిక్చర్. తెలుగులో రాజమౌళి ఎలాగో తమిళంలో లోకేశ్ కనగరాజ్ అలా. ఆయన చేసిన సినిమాలన్నీ సూపర్ హిట్స్. చాలాఏళ్ల తర్వాత సత్యరాజ్‌తో చేస్తున్నా. ఇక శ్రుతిహాసన్, ఉపేంద్ర, సౌబిన్‌లతో పాటు అమీర్‌ఖాన్ స్పెషల్ అపియరెన్స్ ఉంది. సౌత్ ఫిలిమ్స్ ఆయన ఫస్ట్ టైం యాక్ట్ చేస్తున్నారు. ముఖ్యంగా నాగార్జున ఇందులో విలన్‌గా చేస్తున్నారు. సైమన్‌గా నా నాగార్జున అదరగొట్టేశారు. అనిరుధ్ రవిచంద్రన్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు.





## స్పెషల్ సాంగ్ పై బోయపాటి ఫోకస్ !

నటసింహం బాలయ్య – బోయపాటి శ్రీను కాంబినేషన్లో వచ్చిన అఖండ చిత్రం అద్భుత విజయాన్ని సాధించింది. దీంతో, 'అఖండ 2 – తాండవమ్' పై భారీ అంచనాలు నెలకొన్నాయి.

ఐతే, తాజాగా ఈ సినిమా గురించి వినిపిస్తున్న అప్ డేట్ ప్రకారం ఈ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ ను డిజైన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సాంగ్ కోసం ఓ స్టార్ హీరోయిన్ని ఎంపిక చేయాలని బోయపాటి ప్లాన్ చేస్తున్నాడట. కమర్షియల్ ఎలిమెంట్స్ ను దృష్టిలో పెట్టుకుని బోయపాటి ఈ సాంగ్ పై ఫోకస్ పెట్టినట్టు తెలుస్తోంది. కాగా ఈ సినిమాను 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంట ప్రొడ్యూస్ చేస్తున్నారు. థమన్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. ఇక ఈ సినిమాలో బాలయ్య మరోసారి అఘోరి పాత్రలో సెన్సేషన్ క్రియేట్ చేసేందుకుసిద్ధమవుతున్నాడు. అందాల భామ సంయుక్త మీనన్ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుండగా యంగ్ హీరో ఆది పినిశెట్టి విలన్ పాత్రలో నటిస్తున్నాడు.



శ్రీలీల

## "రాజా సాబ్" హీరోయిన్ మాళవిక మోహనన్ బర్త్ డే పోస్టర్ రిలీజ్..



బ్యూటిఫుల్ టాలెంటెడ్ హీరోయిన్ మాళవిక మోహనన్ రెబల్ స్టార్ ప్రభాస్ "రాజా సాబ్"తో టాలీవుడ్ లోకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తోంది. ఈ రోజు ఆమె పుట్టినరోజు సందర్భంగా మూవీ టీమ్ బర్త్ డే విశెస్‌తో స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేసింది. ఈ పోస్టర్‌లో చీరకట్టులో ట్రెడిషనల్‌గా కనిపించి ఆకట్టుకుంటోంది మాళవిక. కొద్ది రోజుల క్రితం రిలీజ్ చేసిన "రాజా సాబ్" టీజర్‌లో మాళవిక స్టన్నింగ్ లుక్స్, బ్యూటిఫుల్ అప్పీయరెన్స్ ఆడియెన్స్ ను మెస్మరైజ్ చేసింది. ఈ మూవీలో మాళవిక నటన, అందం ప్రత్యేక ఆకర్షణ కానుంది. 'రాజా సాబ్' లాంటి క్రేజీ మూవీతో తెలుగు ఆడియెన్స్ కు పరిచయం కావడం ఎంతో ప్రత్యేకంగా భావిస్తోంది మాళవిక మోహనన్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న "రాజా సాబ్" సినిమాను టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి రూపొందిస్తున్నారు. ఈ సినిమా త్వరలో హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం.. ఐదు భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది.

## 'బాలుగాడి లవ్ స్టోరీ' ఆగస్టు 8న విడుదల



ఆకుల అఖిల్, దర్శిక మీనన్, చిత్రం శ్రీను, గడ్డం నవీన్, చిట్టిబాబు, రేవతి ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న చిత్రం 'బాలుగాడి లవ్ స్టోరీ'. శ్రీ ఆకుల భాస్కర్ సమర్పణలో భామ క్రియేషన్స్ పతాకంపై ఆకుల మంజుల నిర్మిస్తున్న చిత్రానికి యల్. శ్రీనివాస్ తేజ్ దర్శకుడిగా పరిచయం కాబోతున్నాడు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న బాలుగాడి లవ్ స్టోరీ సినిమా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆగస్ట్ 8న విడుదల కాబోతోంది. ఈ సినిమాను 'సిల్వర్ స్క్రీన్' గణేష్ భారీ రిలీజ్ చేయబోతున్నారు. ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది, ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులతో పాటు జర్నలిస్ట్ ప్రభు, కిషోర్ దాస్, వినోద్ చౌదరి, శబరి నిర్మాత మహేంద్రనాథ్ హీరోయిన్ మేఘన, మా అసోసియేషన్ ఈసీ మెంబర్ మానిక్, డైరెక్టర్ తల్లాడ సాయి తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు. .దర్శకుడు ఎల్.శ్రీనివాస్ తేజ్ మాట్లాడుతూ, మెగాస్టార్ చిరంజీవిని ఆదర్శంగా తీసుకొని నేను ఇండస్ట్రీకి వచ్చాను. ఆయన స్ఫూర్తి తోనే సినిమాను డైరెక్ట్ చేశాను, ఈ సినిమాలో కామెడీ, లవ్, యాక్షన్ ఇలా అన్ని ఎలిమెంట్స్ ఉన్నాయి. అందరూ నటీనటులు చాలా అనుభవం కలిగిన వారిలాగా బాగా చేశారు. హీరో ఆకుల అఖిల్ మాట్లాడుతూ, మేము అందరూ వెయిట్ చేస్తున్న బాలుగాడి లవ్ స్టోరీ సినిమా ఆగస్ట్ 8న థియేటర్స్ లో రాబోతోంది, ప్రేక్షకులు మా సినిమాకు కనెక్ట్ అవుతారని నమ్మకం ఉంది, డైరెక్టర్ ఎల్.శ్రీనివాస్ తేజ్ సినిమాను రియల్ ఇంసిడెన్స్ తో బాగా తీశారు, మా అందరికి మీ సపోర్ట్ కావాలని కోరుకుంటున్నాను అన్నారు.

హీరోయిన్ దర్శిక మీనన్ మాట్లాడుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన నిర్మాతలు ఆకుల భాస్కర్‌కి ఆకుల మంజులకి దర్శకులు ఎల్.శ్రీనివాస్ తేజ్ గారికి ప్రేత్యేక కృతజ్ఞతలు. నమ్ముతున్నాను, సాంగ్స్ అందరికి నచ్చుతుందని భావిస్తున్నాను అన్నారు. ఆకుల అఖిల్, దర్శక మీనన్, చిత్రం శ్రీను, జబర్దస్త్ గడ్డం నవీన్, జబర్దస్త్ చిట్టిబాబు, రేవతి, లక్ష్మీ, రాఘవరావు, మహేష్, సూరజ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సమర్పణ శ్రీ ఆకుల భాస్కర్, బ్యానర్ భామ క్రియేషన్స్, రైటర్, డైరెక్టర్ యల్. శ్రీనివాస్ తేజ్, నిర్మాత ఆకుల మంజుల, డి.ఓ.పి రవి కుమార్ నీర్ల, లుగా వ్యవహరిస్తున్నారు.

## శ్రీ చిదంబరం గ్లింప్స్ విడుదల

చిత్రం మేకర్స్ నుండి రాబోతున్న మరో డిఫరెంట్ న్యూఏజ్ కాన్సెప్ట్ చిత్రం 'శ్రీ చిదంబరం' టైటిల్ గ్లింప్స్ విడుదల

వీ కిరణ్ అబ్బవరం హీరోగా రూపొందిన 'క చిత్రం ఎంతటి సన్సేషనల్ బ్లాక్‌బస్టర్ హిట్ చిత్రంగా నిలిచిందో అందరికి తెలిసిందే. ఇప్పుడు 'క' చిత్రాన్ని నిర్మించిన మేకర్స్ మరో డిఫరెంట్ అండ్ న్యూ ఏజ్ కాన్సెప్ట్ ఫిల్మ్‌తో రాబోతున్నారు. శ్రీ చక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై శ్రీమతి చింతా వరలక్ష్మి సమర్పణలో చింతా వినీషా రెడ్డి, చింతా గోపాలకృష్ణ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రానికి వినయ్ రత్నం దర్శకుడు. వంశీ తుమ్మల, సంధ్య వశిష్ట హీరో, హీరోయిన్స్‌గా నటిస్తున్న ఈ చిత్రం టైటిల్ గ్లింప్స్‌ను సోమవారం కథానాయకుడు కార్తికేయ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర బృందానికి శుభాకాంక్షలు అందజేశాడు. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ, యంగ్‌స్టర్స్ అంతా కలిసి చేసిన ఫ్రెష్ ఫీల్ వున్న చిత్రమిది. మెల్లకన్ను ఉన్న యువకుడు ఇన్‌సెక్యూర్‌తో కళ్లద్దాలు పెట్టుకుని లైఫ్‌ని మేనేజ్ చేస్తుంటాడు. అలాంటి అబ్బాయి లవ్‌లో పడితే ఏం జరుగుతుంది అనే ఓ ఫన్ డ్రామా చుట్టు జరిగే కథ ఇది. బ్యూటిఫుల్ విలేజ్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రంలో ప్రతి పాత్ర, ప్రతి సన్నివేశం ఎంతో సహజంగా ఉంటుంది. చిత్రంలో అన్ని ఎమోషన్స్ ఉంటాయి. కొత్తదనం కోరుకునే ప్రేక్షకులకు పూర్తి సంతృప్తినిచ్చే చిత్రమిది అన్నారు. వంశీ తుమ్మల, సంధ్య వశిష్ట, కల్పలత గార్లపాటి, తులసి, కిట్టయ్య, గోపీనాథ్ (గోపీ హ్యాపీ), శివకుమార్ మట్ట, అరుణ్‌కుమార్, శంకర్, నాయుడు ఫణి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి




రచన, దర్శకత్వం : వినయ్ రత్నం, నిర్మాత :చింతా వినీషా రెడ్డి, చింతా గోపాలకృష్ణ రెడ్డి , సహనిర్మాత : చింతా రాజశేఖర్ రెడ్డి ,సినిమాటోగ్రాఫర్ : అక్షయ్‌రామ్, పొడిశెట్టి: కూడా ఎడిటర్: అన్వర్ అలీ, సంగీతం, చందు రవి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : షేక్ రజాక్, టి.కార్తీక్ రెడ్డిసింక్ సౌండ్ డిజైన్ .వి.స్వప్నిక్ రావ్ ఆర్ట్ డైరెక్టర్ ,విష్ణువర్ధన్ పుల్ల, సౌండ్ మిక్సింగ్, విష్ణు సుజాతన్ కోరైటర్ రామ్‌చరణ్, సత్తిరాజు .

## నేచురల్ థ్రిల్లర్ జటాధర ఫస్ట్‌లుక్

సుధీర్ బాబు, సోనాక్షి సిన్హా మైథికల్ సూపర్ నేచురల్ థ్రిల్లర్, 'జటాధర' థండరస్ ఫస్ట్ లుక్ రిలీజ్‌సుధీర్ బాబు, సోనాక్షి సిన్హా లీడ్ రోల్స్‌లో జీ స్టూడియోస్ , ప్రెర్నా అరోరా ఎస్ కే గీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్ పై నిర్మిస్తున్న మోస్ట్ అవైటెడ్ మైథికల్ సూపర్ నేచురల్ థ్రిల్లర్ 'జటాధర' ఫస్ట్ లుక్ ని రిలీజ్ చేశారు మేకర్స్. భారతీయ పురాణాల్ని అద్భుతమైన గ్రాఫిక్స్‌తో బ్లెండ్ చేస్తూ, విజువల్ వండర్‌గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. పోస్టర్ అద్భుతంగా వుంది. మానవాళి దైవత్వం, శాపం శక్తి మధ్య సంగ్రామానికి చిహ్నంగా నిలిచింది. మెరుపుల మధ్య ఆకాశాన్ని చీల్చుకుంటూ త్రిశూలం దూసుకెళ్తుంటే, సుధీర్ బాబు యుద్ధానికి సిద్ధమవుతాడు. అతని వెనుక ఉగ్ర శివుడి రూపం కనిపిస్తుంది. ఈ ఫస్ట్ సినిమాపై చాలా క్యురియాసిటీ పెంచింది. టీజర్ ఆగస్ట్ 8, 2025న వస్తోంది. ఈ సినిమాకు వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహిస్తున్నారు. వరల్డ్ క్లాస్ గ్రాఫిక్స్, ఏఐఎన్‌హాన్స్‌డ్ స్టోరీటెల్లింగ్, గొప్ప స్క్రీన్‌ప్లేతో సిమిమా విజువల్ గ్రాండియర్ గా వుండబోతుంది. మ్యూజిక్ జీ మ్యూజిక్ కో మ్యూజిక్ లో రూపొందుతోంది. సినిమా ఏడాదిలోనే పాన్ ఇండియా విడుదలకు సిద్ధమవుతోంది. జీ స్టూడియోస్ ఇప్పటికే ఎన్నో విభిన్న కథలతో ఆకట్టుకుంది. ఈ ప్రాజెక్టు ను జీ స్టూడియోస్ సీబీవో ఉమేష్ కుమార్ బన్సల్ ఆయన విజన్, స్పెషల్ కాన్సెప్ట్‌ల మీద ఆసక్తి, ఈ సినిమాని ప్రత్యేకంగా నిలిపేలా చేస్తోంది.

ప్రెర్నా అరోరాకి ఇది జీ స్టూడియోస్‌తో రెండవ భారీ ప్రాజెక్ట్. ఇంతకుముందు "రుస్తమ్"తో పని చేశారు. 'టాయిలెట్: ఎక్ ప్రేమ్ కథ', "ప్యాడ్‌మ్యాన్", "పరి", "బట్టి గుల్ మీటర్ చాలు" వంటి అవార్డు విన్నింగ్ సినిమాలను నిర్మించారు. జటాధర సినిమాను ఉమేష్ కుమార్ బన్సల, శివిన్ నారంగ్, అరుణ అగర్వాల్, ప్రెర్నా అరోరా, శిల్పా సింగాల్, నిఖిల్ నందా కలిసి నిర్మిస్తున్నారు. సహ నిర్మాతలుగా అక్షయ్ కేజ్రీవాల్, కుసుమ్ అరోరా ఉండగా, దివ్య విజయ్ క్రియేటివ్ ప్రొడ్యూసర్. జటాధర ప్రేక్షకులు అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ని అందించబోతోంది



## ఎస్ఎల్‌వి ఫిల్మ్10 పూజా కార్యక్రమంలో నాని




ఎస్ఎల్‌వి సినిమాస్ పాన్ ఇండియా ఫిల్మ్ 10 పూజాకార్యక్రమాలతో ఘనంగా ప్రారంభం ముహూర్తపు షాట్‌కు క్లాప్ కొట్టిన నేచురల్ స్టార్ నాని రెగ్యులర్ షూటింగ్ ఈరోజు ప్రారంభంవెర్సటైల్ హీరో దుల్కర్ సల్మాన్ అద్భుతమైన స్క్రిప్ట్ సెలెక్షన్స్ తో ఎప్పుడూ యూనిక్ కథలు, చాలెంజింగ్ రోల్స్ తో అలరిస్తున్నారు. తన 41వ చిత్రం డిక్యూ 41 కోసం దుల్కర్, నూతన దర్శకుడు రవి నేలకుదిటితో చేతులు కలిపారు. లవ్ స్టోరీ తో పాటు అద్భుతమైన హ్యూమన్ డ్రామా గా రూపొందనున్న ఈ చిత్రాన్ని ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తారు. ఇది నిర్మాణ సంస్థ 10వ వెంచర్. ఎస్ఎల్‌వి10 మైల్ స్టోన్ గా నిలుస్తుంది. ఈ రోజు హైదరాబాద్లో ప్రాజెక్ట్‌ను గ్రాండ్‌గా లాంచ్ చేశారు. ముహూర్తపు షాట్‌కు నేచురల్ స్టార్ నాని క్లాప్ కొట్టారు. దర్శకుడు బుచ్చి బాబు సానా కెమెరా స్విచ్ ఆన్ చేయగా, గుణ్ణం సందీప్, నాని, రమ్య గుణ్ణం స్క్రిప్ట్‌ను టీంకు అందజేశారు. ఫస్ట్ షాట్‌ను రవి నెలకుడిటి స్వయంగా దర్శకత్వం వహించారు. దసరా, ది ప్యారడైజ్ చిత్రాల దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ ఈరోజుప్రారంభంఅవుతుంది. మలయాళం, తెలుగు సినిమాల్లో వరుస విజయాలతో దూసుకుపోతున్న దుల్కర్ సల్మాన్ లాంటి హీరోని ఒప్పించడం మామూలు విషయం కాదు. దర్శకుడు రవి నెలకుడిటి ఒక అద్భుతమైన కథ, కాన్సెప్ట్ తో దుల్కర్ ని ఇంప్రెస్ చేశారు.

హై ప్రొడక్షన్ అండ్ టెక్నికల్ వాల్యూస్ తోమలయాళం, హిందీ, కన్నడ, తమిళ భాషలలో పాన్ ఇండియా విడుదల కానుంది.

## రాజమౌళి, మహేష్‌పై క్రేజీ అప్ డేట్

రాజమౌళి

–మహేష్‌సినిమాపై క్రేజీ అప్ డేట్ దర్శకధీరుడు రాజమౌళి – మహేష్ బాబు సినిమాను



హాలీవుడ్‌స్థాయిలో నిర్మించబోతున్నారు. ఈ సినిమాలో హీరోయిన్ గా ప్రియాంక చోప్రా నటిస్తోంది. ఐతే, ఇప్పుడు ఈ సినిమా పై మరో క్రేజీ గాసిప్ వినిపిస్తోంది. అయితే, ఈ సినిమా ఇంటర్వెల్ సీక్వెన్స్ మొత్తం ఓ లోయలో జరుగుతుందని.. ముఖ్యంగా ఫారెస్ట్‌విజువల్స్ అద్భుతంగా ఉంటాయని తెలుస్తోంది. లోయ లోపల చేసే ఛేజింగ్ యాక్షన్ సీక్వెన్స్ ఓ రేంజ్ లో ఉంటుందట. అన్నట్టు ఈ సినిమాలో మహేష్ చేస్తున్న రోల్ లో చాలా వేరియేషన్స్ ఉంటాయట. కాగా ఆ మధ్య విజయేంద్రప్రసాద్ ఈ సినిమా కథ గురించి ఓ ఇంటర్వ్యూలో చెబుతూ..నేను, రాజమౌళి ఇద్దరం దక్షిణాఫ్రికా నవలా రచయిత విల్బర్ స్మిత్ కు పెద్ద అభిమానులం. అందుకే ఆయన పుస్తకాల ఆధారంగానే ఈ సినిమా స్క్రిప్ట్ ను రాశాను అంటూ చెప్పుకొచ్చారు.

# వర్షాకాలం వంటింట్లో !

**ఈ సీజన్‌లో నిత్యావసర వస్తువులు, కాయగూరలు, పండ్లు, ఆకుకూరలు, మిగిలిన ఆహార పదార్థాలను సరైన పద్ధతిలో నిల్వ చేయాల్సి ఉంటుంది. లేదంటే త్వరగా పాడయ్యే ప్రమాదం ఉంది.**



అత్యవసరానికి ఉపయోగపడేలా కట్ చేసి ఫ్రిజ్‌లో భద్రపరిచే క్యారెట్, బీన్స్, అలాగే ఒలిచిన బఠాణీ, మొక్కజొన్న గింజలను పొడి డబ్బాల్లో నింపాలి. తడి లేదా చెమ్మను పీల్చే సిలికకా జెల్ ప్యాకెట్స్ మార్కెట్‌లో లభ్యమవుతున్నాయి. వీటిని ఈ డబ్బాల్లో ఉంచితే చాలు. కట్ చేసిన కూరగాయల నుంచి వచ్చే తేమను ఈ ప్యాకెట్స్ పీల్చు కోవడంతో పాడవకుండా ఉంటాయి.

అలాగే కూరగాయలను ముందుగా తడి లేకుండా పొడి వస్త్రంతో తుడిచి గాలికి ఆరనివ్వాలి. ఆ తర్వాత పొడిగా ఉండే ప్లాస్టిక్ కవర్‌లో నింపి లోపల కాస్తంత చోటు ఉండేలా వదులు చేసి అందులో టిష్యూ ఉంచాలి. కవర్‌ను గాలి చొరబడకుండా ముండి వేయాలి. వీటని ఫ్రిజ్‌లో ఉంచితే చాలు. కాయగూరల నుంచి వచ్చే తేమను టిష్యూ పీల్చుకుంటుంది. దీంతో వారం రోజులపాటు కవర్లలో ఉన్నవి తాజాగా ఉంటాయి. అలాగే ఆకుకూరలను పేపర్‌టవల్‌లో చుట్టి, ఆ తర్వాత పొడి ప్లాస్టిక్ కవర్లలో ఉంచి ఫ్రిజ్‌లో నిల్వ ఉంచితే చాలు. వారం రోజులైనా పాడవకుండా ఉంటాయి. అంతేకాదు, ఓ డబ్బాలో అడుగున టిష్యూ పరిచి కరివేపాకు లేదా కొత్తిమీర నిపాలి. తిరిగి పైన మరో పేపర్‌టవల్ కప్పి డబ్బా మూత పెట్టాలి. భద్రపరిస్తే రెండు వారలకు పైగా తాజాగా ఉంటాయి.

**ఆహార పదార్థాలు..** అన్నం మిగిలిన కూరలు తదితర ఆహార పదార్థాలనుఫ్రిజ్‌లో భద్రపరచాలనుకుంటే ముందుగా చల్లార్చి ఆ తర్వాతే నిల్వ ఉంచాలి. అలా కాకుండా వేడివేడి పదార్థాలను ఉంచితే వాటి నుంచి వచ్చిన ఆవిరి అందులోనే ఉండి ఆహారాన్ని పాడయ్యేలా చేస్తుంది. అలాగే ఫ్రై చేసిన ఆహారపదార్థాలు ఈ సీజన్‌లో త్వరగా మెత్తబడతాయి. అలా కాకుండా ఉండాలంటే అడుగున పేపర్‌టవల్ పీల్చుకొని ఆహారపదార్థాన్ని మెత్తబడనివ్వకుండా, క్రిస్పీగా ఉంచుతుంది. అలాగే పప్పుదినుసులు నింపే డబ్బాల్లో ఒక ఎడుమిర్చి లేదా బిరియానీ ఆకు వేసి మూత పెడితే మంచిది. వాతావరణంలోని తేమకు పురుగుపట్టదు. వంటింటి దిమ్మ, కబోర్డుల వద్ద పరిశుభ్రత పాటించాలి. కడిగిన గిన్నెలను అరనిచ్చి పొడి వస్త్రంతో తుడిచిన తర్వాతే అలమరలలో సర్దుకోవాలి. లేదంటే ఆ చెమ్మకు బొద్దింకలు లేదా చిన్నచిన్న పురుగులు చేరతాయి. వంటగదికి ఎగ్జాస్ట్ ఫ్యాన్ తప్పనిసరి. అప్పుడే వంటగది పొడిగా పొడిగా ఉండి, బ్యాక్టీరియాలకు నివాసం కానివ్వదు.

# ఐదు గిన్నిస్ రికార్డులు ఆమె సొంతం



**తమకు ఆసక్తి ఉన్న రంగంలో రాణించడమే కాదు.. అంతర్జాతీయ గుర్తింపు తెచ్చుకోవాలని ఆరాటపడుతున్నారు. ఈతరం అమ్మాయిలు. చండీగఢ్ టీన్ జాన్వీ జిందాల్ కూడా ఇదే కోవకు చెందుతుంది. ఫ్రీస్టైల్ స్కేటింగ్‌లో అద్భుతాలు సృష్టిస్తున్న ఆమె.. ఒకటి కాదు, రెండు కాదు.. ఏకంగా ఐదు గిన్నిస్ రికార్డులు తన పేరిట లిఖించుకుంది. ఈ క్రీడలో భాగంగా ఐదు విభాగాల్లో ఉత్తమ ప్రదర్శన చేసి ఈ ఘనత సాధించిన ఆమె.. వీటికి సంబంధించిన రికార్డులను ఇటీవలే అందుకుంది. దీంతో ఆమె సాధించిన విజయాల గురించి ప్రపంచవ్యాప్తంగా తెలిసింది. ఇలా ఐదు గిన్నిస్ రికార్డులు అందుకున్న అతిపిన్న భారతీయ అమ్మాయిగా చరిత్ర లిఖించిన జాన్వీ అడ్వెంచర్ జర్నీ గురించి తెలుసుకుందాం..!** అందరిలా రొటీన్ లైఫ్‌స్టైల్ అలవాటు పడి పోకుండా.. సాహసాలు చేయడానికి ఇష్టపడుతుంటారు కొందరు. జాన్వీ కూడా ఇలాంటి అడ్వెంచర్ లవరే! స్కూల్లో అటు చదువుతో పాటు.. ఇటు సాహస క్రీడల పైనా మక్కువ చూపేది. ఈ ఇష్టంతోనే నదిలో ర్యాఫ్టింగ్, కొండలెక్కడం.. వంటి యాక్టివిటీల్లో తరచూ పాల్గొనేది. మరోవైపు స్కేటింగ్ పైనా ఇష్టం పెంచుకున్న జాన్వీ.. ఎనిమిదేళ్ల వయసులోనే కాళ్లకు రోలర్ స్కేట్స్ కట్టుకొని సాధన చేయడం ప్రారంభించింది.

**నాన్నే కోచ్!** తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆసక్తి ఉన్న అంశాల్లో ప్రోత్సహిస్తే వాళ్ళు అద్భుతాలు సృష్టించారు. తన పేరెంట్స్ కూడా తనను స్కేటింగ్‌లో ఇలాగే ప్రోత్సహించారని చెబుతోంది జాన్వీ. 'అప్పుడు నాకు ఎనిమిదేళ్లు. స్కేటింగ్‌పై ఇష్టంతో నాకు రోలర్ స్కేట్స్ కొనివ్వమని మా నాన్నను అడిగా. వెంటనే కొనిచ్చాడు. అంతేకాదు.. నేను యూట్యూబ్ వీడియోలు చూస్తూ సొంతంగా ఈ క్రీడల్లో మెలకువలు నేర్చుకోవడం చూసి తనే నాకు కోచ్‌గా మారాడు. ఈ వీడియోల ద్వారానే రోలర్ ఫ్రీస్టైల్ స్కేటింగ్, ఇన్‌లైన్ ఫ్రీస్టైల్ స్కేటింగ్‌లలో నాకు శిక్షణ ఇచ్చాడు. మొదట్లో వీటిని సాధన చేసే రోజుకి కనీసం 50 సార్లైనా కింద పడేదాన్ని. అయినా ప్రాక్టీస్ ఆపలేదు. కాళ్లకు రోలర్ స్కేట్స్ కట్టుకొని ముందుగా నా శరీరాన్ని బ్యాలన్స్ చేసుకోవడంపై దృష్టి పెట్టా. ఆపై స్కేటింగ్ చేస్తూ వివిధ విన్యాసాలు చేయడం నేర్చుకున్నా.. అంటోంది యువ స్కేటర్,

**పతకాల పంట పండించి...!** ఫ్రీస్టైల్ స్కేటింగ్ (స్కేటింగ్ చేస్తూ ఎగిరి దూకడం, గుండ్రంగా తిరగడం, నృత్యం చేయడం.. ఇతర విన్యాసాలు), ఇన్‌లైన్ స్కేటింగ్ (వరుసగా నాలుగు రోలర్స్ ఉండే ఇన్‌లైన్ స్కేట్స్ ధరించి స్కేటింగ్). వంటి క్రీడాంశాల్లో పూర్తి పట్టు సాధించిన జాన్వీ. 2019లో తొలిసారి జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీల్లో పాల్గొని సత్తా చాటింది. విశాఖపట్నంలో జరిగిన 'జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్'లో తొలి పతకం గెలుచుకున్న ఆమె.. ఆపై పలు నేషనల్ కాంపిటీషన్స్‌లో పసిడి, కాంస్య పతకాలు సొంతం చేసుకుంది. బెంగళూరులో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో ఇన్‌లైన్ ఫ్రీస్టైల్ ఈవెంట్‌లో కాంస్య పతకంతో సత్తా చాటింది యువ స్కేటర్. 'స్కేటింగ్‌లో పతకాలు గెలిచే కొద్దీ నాలో ఆత్మవిశ్వాసం పెరుగు తుంది. ఇందులోనే సరికొత్త విన్యాసాలు సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నా. అయితే ఇదంత సులభం కాదు. ఆయా విన్యాసాల్ని బట్టి శరీరాన్ని బ్యాలెన్స్ చేయాలి. ఈ ఆలోచనతోనే ఇటు స్కేటింగ్ సాధన చేస్తూనే .. అటు శారీరక దృఢత్వం కోసం యోగా, వ్యాయామాలు చేసేదాన్ని. స్కేటింగ్‌తో పాటు



వివిధ రకాల విన్యాసాలు చేస్తుంటే మనసుకు ఎంతో సంతృప్తిగా అనిపిస్తుంటుంది. అని చెబుతోంది జాన్వీ.

**ఒక ఈవెంట్ .. ఐదు గిన్నిస్‌లు !**

అయితే తన స్కేటింగ్ నైపుణ్యాలతో ఇటు పతకాలు సాధిస్తూనే.. మళ్లీ గిన్నిస్ రికార్డు సాధించాలన్న లక్ష్యాన్ని పెట్టుకుంది జాన్వీ. ఈ విధంగానే గిన్నిస్ నిర్వాహకులు ఏర్పాటు చేసిన ఈవెంట్‌లో సత్తా చాటింది అడ్వెంచరస్ గర్ల్. ఒకటి కాదు, రెండు కాదు.. ఐదు స్కేటింగ్ విన్యాసాల్ని అలవోకగా ప్రదర్శించి.. ఐదు గిన్నిస్ రికార్డుల్ని తన పేరుతో లిఖించుకుంది. జాన్వీ ఇన్‌లైన్ స్కేట్స్ ధరించి 30 సెకన్లలో 27 భ్రమణాలు తిరిగింది. తద్వారా తక్కువ సమయంలో ఎక్కువ భ్రమణాలు చేసిన రికార్డును సొంతం చేసుకుంది. నిర్ణీత దూరాల్లో వరుసగా అమర్చిన 20 కోన్స్ మధ్య జిగ్‌జాగ్‌గా స్కేటింగ్ చేసింది. ఫ్రీస్టైల్ స్లోలోమ్'గా పిలిచే ఈ అరుదైన ఫీట్‌ను కేవలం 8.85 సెకన్లలోనే పూర్తిచేసి.. అత్యంత వేగంగా పూర్తి చేసిన రికార్డును అందుకుంది. ఇన్‌లైన్ స్కేట్స్ ధరించి 30 సెకన్లలో 27 భ్రమణాలు తిరిగింది. తద్వారా తకునకవ సమయంలో ఎక్కువ భ్రమణాలు చేసిన రికార్డును సొంతం చేసుకుంది. నిర్ణీత దూరాల్లో వరుసగా అమర్చిన 20 కోన్స్ మధ్య జిగ్‌జాగ్‌గా స్కేటింగ్ చేసింది. ఫ్రీస్టైల్ స్లోలోమ్'గా పిలిచే ఈ అరుదైన ఫీట్‌ను కేవం 8.85 సెకన్లలోనే పూర్తిచేసి.. అత్యంత వేగంగా పూర్తిచేసిన రికార్డును అందుకుంది. ఇన్‌లైన్ స్కేట్స్ ధరించి ఒక కాలిపై నిల్చొని.. 30సెకన్లలో 42 భ్రమణాలు తిరిగింది జాన్వీ. తద్వారా ఈ భంగిమలో తక్కువ సమయంలోనే ఎక్కువ భ్రమణాలు పూర్తిచేసిన రికార్డును సొంతం చేసుకుంది. ఆపై ఇదే భంగిమలో ఒక నిమిషంలో 72 భ్రమనాలు తిరిగి.. మరో రికార్డును నెలకొల్పింది జాన్వీ. ఒంటి కాలిపై ల్చొని ఆగకుండా 22 భ్రమణాలు తిరిగింది జాన్వీ. దీంతో ఇలా వరుసగా ఎక్కువ స్కైటింగ్ భ్రమణాలు చేసిన రికార్డునూ తన పేరిట లికించుకుంది.



# తేనెతో ఆ మచ్చలు దూరం

ఇవి

తేనె వల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయన్న విషయం తెలిసిందే. ఆరోగ్యానికే కాదు.. సౌందర్య పరిరక్షణలోనూ తేనె ఎంతగానో ఉపయోగపడుతుంది. మరి అదెలాగో తెలుసుకోవాలనుకుంటున్నారా?

- కాలి గాయాల పైన తేనెను పూయడం నల్లమచ్చలు పడవు.
- మొటిమల మీద తేనెను రాయడం వల్ల అతి త్వరగా తగ్గుతాయి.
- తేనె రాయడం వల్ల మొటిమల మచ్చలు చర్మపు రంగులో కలిసిపోతాయి.
- తేనె చర్మకాంతిని పెంచడమే కాకుండా చర్మంలో తేమ ఉండేలా చేసి మృదువుగా మారుస్తుంది. అంటే చక్కటి మాయిశ్చరైజర్‌గా ఉపయోగపడుతుందన్న మాట.
- మోచేతులు, మోకాళ్ల దగ్గర చర్మం నల్లగా మారిందా..? తేనెను పూయడం వల్ల ఈ నలుపు తగ్గి మృదువుగా మారుతుంది. పరగడుపున తేనె, నిమ్మరసం కలిపి తీసుకోవడం వల్ల త్వరగా సన్నబడే అవకాశాలు ఎక్కువ.
- రోజూ తేనెను తీసుకోవడం వల్ల రక్తశుద్ధి జరిగి చర్మం కాంతులీనుతుంది.



**కూడా...**

- తేనె జుట్టుకు సహజ కండిషనర్‌గా ఉపయోగపడుతుంది.
- తేనె, ఆలివ్ ఆయిల్ కలిపి జుట్టుకు పట్టించి అరగంట తర్వాత తల స్నానం చేయడం వల్ల జుట్టు పట్టులా మెరుస్తుంది.
- తలస్నానం చేసేముందు తేనె, పాలు కలిపి తలకు పట్టిస్తే జుట్టు ఒత్తుగా, ఆరోగ్యంగా తయారువుతుంది.
- టీ, కాఫీ, జ్యూస్, స్వీట్స్, సలాడ్స్‌లో చక్కెరకు బుదులుగా తేనెను వాడొచ్చు. దీనివల్ల బరువు తగ్గే అవకాశాలుంటాయి.

# సాధనం చిన్నది.. సాయం పెద్దది

ఘాటైన పరిమళాలు వెదజల్లే వెల్లుల్లిని అనేక వంటల్లో ఉపయోగిస్తాం. వీటిని వంటకు అనుకూలంగా మెదిపేందుకు వీలుగా ఉండే పరికరం మాన్యువల్ గార్లిక్ గ్రైండర్ అతి తక్కువ బరువుతో, ఆకర్షణీయంగా కనిపించే ఈ సాధనానికి కరెంట్‌తో పనిలేదు.



దీంతో వెల్లుల్లి మాత్రమే కాదు పండ్లు, అల్లం, ఉల్లి, టొమాటోలు-ఇలా అన్నిటికీ ఉపయోగించ వచ్చు. ఈ చిన్న సాధనం వంటలో ఎంతో సాయం చేస్తుంది. సిలికాన్ బేస్ వల్ల స్థిరంగా ఉంటుంది. ఎక్కువకాలం

# రక్తహీనత లేకుండా..



వర్షం సాక్షిగా వీలైనప్పుడల్లా వేడివేడి మొక్కజొన్న పొత్తును లాగిం చేస్తాం కదా.. ఏదో కాలక్షేపానికి తినడమే కాదు. ఇది ఆరోగ్యాని కీ ఎంతో మేలు చేస్తుంది. ఎలాగంటే..

- మహిళలు ఎక్కువగా ఎదుర్కొనే రక్తహీనత సమస్య నుంచి రక్షిస్తుంది. రక్తాన్ని వృద్ధిచేస్తుంది.
- దీన్ని తరచూ తింటే పేగులకు బలం చేకూరుతుంది.
- మూత్రపిండాల సమస్యలను నివారించడానికి తోడ్పడుతుంది.
- మూత్రపిండాల్లోని రాళ్లను కరిగించడానికీ సాయపడు తుంది.
- పక్క తడిపే అలవాటును మాన్పించాలంటే.. తరచూ దీన్ని పిల్లలకు తినిపించాలంటారు నిపుణులు.
- ఇది మూత్రంలో మంటను తగ్గిస్తుంది.
- ఈ కాలంలో తరచూ వచ్చే జలుబూ, దగ్గుల నివారణకు ఉపయోగపడు తుంది.

# ఒక్క ఆపిల్‌లో..

ఒక్క ఆపిల్ లో పదికోట్ల బ్యాక్టీరియా ఉంటుంది. రోజుకో ఆపిల్ తింటే.. ఎన్నో రకాల వ్యాధుల నుంచి తప్పించుకో వచ్చని మనకు తెలుసు. కానీ, ఒక్క ఆపిల్‌ను తింటే 10 కోట్ల బ్యాక్టీరియాలు మన పొట్టలోకి చేరినట్టే అని మీకు తెలుసా! మరీ అంత ఆశ్చర్య పోకండి. అదంతా మనకు మంచి చేసే బ్యాక్టీరియానే! అవును .. 240 గ్రాముల బరువున్న ఒక ఆపిల్‌లో సుమారు 10 కోట్ల బ్యాక్టీరియా ఉంటుందట. తాజాగా ఆస్ట్రియాలోని గ్రాజ్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ చేసిన పరిశోధనలో ఈ విషయం వెల్లడైంది. ఆపిల్‌లోని కాడ, గుజ్జు, విత్తనాలు, తొక్క.. ఇలా ప్రతి భాగమూ.. బ్యాక్టీరియా మయమేనట. ఇక గుజ్జు, విత్తనాలైతే బ్యాక్టీరియా హాట్‌స్పాట్‌లే. అయితే, సేంద్రి య పద్ధతుల్లో పండించిన ఆపిల్ రకాలే ఉత్తమం అంటు న్నారు పరిశోధ నలు. ఎందుకంటే,



ఈరెండు రకాల ఆపిల్ పండ్లలో బ్యాక్టీరియా సంఖ్యలో పెద్దగా మార్పు లేనప్పటికీ, అందులో ఉండే మంచి బ్యాక్టీరియాలో మాత్రం తేడా ఉంటుందట. పంట పండే ప్రాంతం, భద్రపరిచే విధానాలను బట్టి వాటిలోని మైక్రోబయోమ్‌ల కంపోజిషన్ మారిపోతుందట. దాన్నిబట్టే ఆపిల్ రంగూ, రుచీ, రూపంలోనూ మార్పులొస్తాయట. ఏదిఏమైనా ఈ ఆపిల్‌లో ఓ బ్యాక్టీరియా సామ్రాజ్యమే ఉందన్నమాట! ఇంతకూ ఈరోజు మీరు మీ పొట్టలోకి ఎన్ని కోట్ల బ్యాక్టీరియాను పంపారు.

**ఏం తల్లో ఏమో! పిల్లలను సరిగా పట్టించుకోదు.. సమయానికి వండి పెట్టదు.. అంత చిన్న వాళ్లపై దెబ్బ ఎలా వేయాలనిపిస్తుందో.. పక్కవాళ్లు తమ చిన్నారులతో ప్రవర్తించే తీరుపై ఇలా ఎప్పుడోకప్పుడు ఇంట్లో మాట్లాడుకుంటూనే ఉంటాం కదా? మన పెంపకంతో పోలిస్తే ఆ పిల్లలకు ఏదో అన్యాయం జరిగి పోతోందని భావిస్తాం కానీ.. అది మనవాళ్లపై చెడు ప్రభావం పడేలా చేస్తుందని తెలుసా?**

తమ పిల్లలు ఆరోగ్యంగా, సంతోషంగా పెరగాలనే ఏ తల్లి అయినా కోరుకునేది. ఎంత ఓపికగా ఉందామనుకున్నా కొన్నిసార్లు శరీరం సహకరించకపోవడం, కుటుంబ పరిస్థితులు వగైరా సహనాన్ని కోల్పోయేలా చేస్తాయి. దాంతో ఓ దెబ్బ వేస్తారు. పోనీ.. ఆఫీసులోనో, బయటికి వెళ్లినప్పుడో ఆలస్యమవుతుంది. దీంతో కాస్త ఆలస్యంగా వండి పెట్టారు. ఇవన్నీ తప్పా ఒప్పా అన్నది పక్కన పెడితే. వీటి గురించి పదే పదే మాట్లాడితే ఆ దుష్ప్రభావం పడేది మీ పిల్లల

# వారిపై చెడు ప్రభావం పడేలా..



మీదే చిన్నారులకు అమ్మానాన్నలే తొలి మార్గదర్శకులు. చాలా విషయాలు మిమ్మల్ని చూసే నేర్చుకుంటారు. మీరిలా వాళ్ల తీరు బాలేదు అని అసహనాన్ని చూపిస్తున్నాం అనుకుంటున్నారు కానీ. పిల్లలకీ ఆ అసహనాన్ని తెలియకుండానే అలవాటు చేస్తున్నారు. దీంతో వాళ్లు అన్నకున్నది ఏది జరగకపోయినా దాన్నే ఇంట్లోనూ ప్రదర్శిస్తుంటారు. ఆ ఇంటి పరిస్థితులు మనకు తెలియదు.. అయినా జడ్జ్ చేసేసైతం. అంటే అవతలివాళ్లవైపు నుంచి ఆలోచించాల్సిన అవసరం లేదన్నది నేర్పిస్తున్నట్లేగా? పైగా వాళ్లకి ఏది ఇవ్వకపోయినా మంచి అమ్మానాన్నలేనా అని ఆలోచిస్తారట. ఇతరుల తల్లిదండ్రులు అన్నీ అమరుస్తుంటే వాళ్లే సరైన అమ్మానాన్నలు అనీ భావిస్తారట. అంతేకాదు, చిన్న చిన్న విషయాలకే నెగెటివ్‌గా ఆలోచించడం నేర్చుకుంటారనీ చెబుతున్నారు నిపుణులు. కాబట్టి, పిల్లల ముందు అలా ఇతర తల్లిదండ్రుల గురించి నిందిస్తూ మాట్లాడొద్దు. ఇంకా వీలుంటే వాళ్లు లేనప్పుడో, ఆరోగ్యం బాలేనప్పుడో వీలైనంత సాయం చేయండి. ఇతరులతో మంచిగా మెలగడం, సాయం చేయడం వంటివి నేర్పినవారవుతారు.

# శుభసూచకం

ఆధ్యాత్మికం



మాసాలలో శ్రావణం అత్యంత ఫల ప్రదమైనదని పలువురి నమ్మకం ఈ మాసములో వచ్చే పండుగలు, శుభమూహుర్తాలు మిక్కుటం. నాగపంచమి ఈ మాసంలోనే ఎక్కువగా ఆచరిస్తారు. రక్షాబంధన్ కూడా శ్రావణంలోనే రావడం, అక్కాతమ్ముడుల అపూర్వ బంధనానికి ప్రతీక. ఇక ప్రతి సోమవారంలలో శివాలయాలు కిక్కరిసి పోతుంటాయి. ఓం నమంః శివాయ అని భక్తులు తమ భక్తిని ప్రదర్శిస్తూ పునీతమైతారు. ప్రతి మంగళవారం గౌరీదేవి పూజలు మగువలు, పెళ్లికాని స్త్రీలు, వివాహ బంధం పటిష్టం కావడానికి ఆలు మగల మధ్య వచ్చే సంఘర్షణలు సమసి పోవాలని గౌరి పూజ చేస్తారు. గౌరి అంటే పార్వతి దేవి ఆ దేవి కటాక్షం ఎల్ల వేళలా ఉండాలని కోరుకుంటారు. భర్త ఉన్న స్త్రీలే కాకుండా కోల్పయిన వారు కూడా గౌరి దేవతను కొలు స్తారు అందరిని కరుణించే స్త్రీ మూర్తి గౌరి. అందుకే మంగళగౌరి వ్రతం ప్రతి వారం అందులో ఈ మాసంలో మంగళ వారం ఆచరిస్తే పుణ్యం ఉంటుం దని ఓ విశ్వాసం.



చాలామంది స్త్రీలు, యువతులు వారి పేర్లు మంగళ అని మంగళగౌరి అని, గౌరిశ్రీ అని పార్వతి అని ఇలా దేవతల పేర్లు పెట్టుకుంటారు. ఊరికే దేవి పేర్లు పెట్టుకుంటే చాలదు. ఆ దిశలో వారి ప్రవర్తన మాట తీరు కూడా సౌమ్యంగా ఉండాలి. మొత్తానికి స్త్రీలు కోపం ప్రదర్శించకుండ సంయమనం పాటించి సంసారంలో తగిన జాగ్రత్తలు పాలిస్తే అది శ్రావణంలో పాటిస్తే బాగుంటుంది. అది క్రమంగా అలవాటుగా మారి ప్రతి గృహంలో నిత్య శోభ ఉంటుందని విశ్వాసం.

# నవ్వడానికి కారణం అవసరం లేదు



ఉదయం లేచింది మొదలు పిల్లల్ని స్కూళ్లకు తయారుచేయాలి. టిఫిన్, లంచ్ సిద్ధం చేయాలి... బస్సు వచ్చేలోగా బ్యాగులతో సహా వాళ్లని బయటికి పంపాలి. ఇవన్నీ జరుగు తుండ గానే... ఏమోయ్ నా టైం ఎక్కడ... ఆ అను నా మందులు ఇవ్వవా! కళ్లజోడు ఎక్కడ... ప్రశ్నల ప్రవాహం. తొమ్మిదయ్యేదాకా ఎన్ని పనులో... అన్నీ ఒంటి చేత్తో చక్కబెట్టి కాఫీ కప్పు పట్టుకుని ఒక్క సిప్ తాగేసరికి ఆఫీస్‌లో ప్రాజెక్టు గుర్తొస్తుంది. మెయిల్ పంపాలి. డెడ్‌లైన్ దగ్గరకొస్తోంది అంటూ ఎన్ని ఆలోచనల్లో, తీరా కార్యాలయానికి చేరుకున్నాక... రిపోర్టులు, గ్రాఫ్‌లు, బాస్ తిట్లు... అదో రసాభాస ఇవన్నీ తెచ్చే ఒత్తిడి ఒకవైపైతే... పిల్లలు తిన్నారా లేదా... అన్న సందేహాలు మనసుని తొలిచేస్తుంటాయి. ఇది అను పరిస్థితి మాత్రమే కాదు. ఉద్యోగం చేస్తోన్న ఆడవాళ్లంతా ఎదుర్కొంటున్నదే. ఇదంతా ఎంత ఒత్తిడి మరి దీన్ని మార్చాలంటే ఓ మంత్రం కావాలి కదా! అదే నవ్వు... అవును రోజూ మనకి ఎదురవుతున్న ఆందోళనలకు చక్కని నవ్వే నిపుణులు, అధ్యయనాలు చెబుతున్న మాట ఇది. రోజులో కాసేపయినా ఏదో విధంగా నవ్వడానికి ప్రయత్నించండి. ఇది మీ మనసుకే కాదు శరీరానికీ ఒత్తిడి నుంచి ఉపశమనం ఇస్తుంది. ఇందుకోసం పెద్ద పెద్ద టాస్క్‌లు, ప్రణాళికలు ఏం అవసరం లేదు. ప్రయాణాల్లోనో, బ్రేక్ దొరికినప్పుడో... ఫోన్లో రీల్స్, కామెడీ క్లిప్స్, మీమ్స్ లాంటివి చూస్తే చాలు, ఎండార్ఫిన్లు విడుదలై ఆందోళన తగ్గి, రోజంతా సాఫీగా సాగిపోతుంది. ప్రయత్నించారు.

# పాత్రలు శుభ్రంచేసే బ్రష్

**ఉదయం టిఫిన్లు,** మధ్యాహ్నం భోజనం, రాత్రికి మళ్లీ ఏ చపాతీలో, పుల్కాలో చేసుకుంటాం. ఇదంతా ఒక ఎత్తయితే వంట అయిన తర్వాత పాత్రలు శుభ్రం చేసుకోవడమైతే పెద్ద ప్రవాసమే. గిన్నెలో డిష్‌వాష్ లిక్విడ్ పోసుకుని దాంట్లో స్పాంజి ముంచి పాత్రలను గట్టిగా రుద్దితే గానీ మురికిపోదు. ఈ పనులన్నీ ఎంత జాగ్రత్తగా చేసినా.. లిక్విడ్ అంటుకుని కొన్నాళ్లకు మెత్తగా ఉండే అరచేతులు కాస్తా గరుగ్గా మారిపోతాయి. కొందరికైతే అలర్జీలూ వచ్చేస్తాయి. ఈ బాధలన్నీ లేకుండా ఉండాలంటే ఇలాంటి బ్రష్ మన దగ్గర ఉంటే చాలా సౌకర్యంగా ఉంటుంది. పాత్రలను శుభ్రంచేసే లిక్విడ్‌ను దీంట్లోనే పోసుకుని పైన పట్టుకుని పాత్రలను రుద్దుకుంటే సరిపోతుంది.



పైగా జారిపోకుండా పట్టుకోవడానికి ఇది అనువుగానూ ఉంటుంది.

# ఉత్కంఠ పోరులో.. టీమిండియా సంచలనం



## 6 రన్స్‌తో ఇంగ్లండ్ ఓటమి
## సిరీస్ 2-2తో సమం

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో జరిగిన ఐదో టెస్టులో టీమిండియా సంచలన విజయాన్ని నమోదు చేసింది. లండన్‌లోని ఓవల్ వేదికగా సోమవారం ఇంగ్లండ్‌తో జరిగిన ఐదో టెస్టు చివరి మ్యాచ్ ఉత్కంఠ పోరులో 6 పరుగుల తేడాతో టీమిండియా హ్యాట్రిక్ విక్టరీ కొట్టింది. దీంతో ఐదు మ్యాచ్‌ల అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీని 2-2తో భారత్ సమంచేసింది. 374 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ 367 పరుగులకు ఆల్‌ఔట్ అయింది. ఆఖరి రోజు ఆటలో భారత్ స్టార్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్ అద్భుతంచేశాడు. ఇంగ్లండ్ విజయానికి 35 పరుగులు, 3 వికెట్లు అవసరం కాగా, సిరాజ్ 3వికెట్లు పడగొట్టి ఇంగ్లండ్ పతనాన్ని శాసించాడు. ఓవరాల్‌గా సిరాజ్ 5 వికెట్లుతో చెలరేగాడు. అతడితో పాటు, ప్రసిద్ధ్ కృష్ణ 4 వికెట్లతో సత్తాచాటాడు. ఇంగ్లండ్ బ్యాటర్లలో జో రూట్ (105), హ్యారీ బ్రూక్ (111) అద్భుతమైన సెంచరీతో రాణించారు. ఓ దశలో వీరిద్దరూ తమ జట్టును సునయాసంగా గెలిపించేలా కన్పించారు. కానీ ప్రత్యర్థి జట్టు వరుస క్రమంలో వికెట్లు కోల్పోవడంతో కథ తారుమారైంది.

ఇంగ్లండ్ ఓటమిపాలవ్వడంతో రూట్, బ్రూక్ సెంచరీలు వృధాఅయ్యాయి.కాగా తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 224 పరుగులకు ఆలౌట్ కాగా, ఇంగ్లండ్ తమ మొదటిఇన్నింగ్స్‌ను 247 పరుగులకు ముగించింది. ఆ తర్వాత సెకండ్ ఇన్నింగ్స్‌లో మాత్రం భారత్ అదరగొట్టింది. యశస్వి జైస్వాల్ (118) సెంచరీ, ఆకాష్ దీప్ (66), రవీంద్ర జడేజా (53), వాషింగ్టన్ సుందర్ (53) అర్థ సెంచరీలతో చెలరేగడంతో భారత్ 396పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో ఇంగ్లండ్‌కు 374 పరుగుల లక్ష్యాన్ని భారత్ నిర్దేశించింది. ఈ భారీ లక్ష్యాన్ని ఇంగ్లండ్ జట్టు ఛేదించడంలో చదికలపడింది. కాగా సిరీస్ డ్రా గా ముగియడంతో ట్రోఫీ ఇంగ్లాండ్‌లోనే ఉంటుందా లేదా టీం ఇండియాతో కలిసి భారత్‌కు వస్తుందా అనేది ప్రశ్న. సిరీస్ డ్రా అయినప్పుడు, చివరిసారి ఈ ట్రోఫీని గెలుచుకున్న జట్టుకు ట్రోఫీని అందజేస్తారు. భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య జరిగిన అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీని గతంలో పటౌడి ట్రోఫీ అని పిలిచేవారు. ఈ సిరీస్ చివరిసారిగా 2021-22 సంవత్సరంలో జరిగింది. అప్పుడు డ్రాగా ముగిసింది. గతంలో ఈ సిరీస్ 2018లో జరిగింది. అప్పుడు ఇంగ్లాండ్ 4-1తో గెలిచింది. అప్పటి నుంచి ఈ ట్రోఫీ ఇంగ్లాండ్ వద్దే ఉంది. ఈసారి కూడా సిరీస్ డ్రా కావడంతో అది ఇంగ్లాండ్ వద్దనే ఉంటుంది.



## ట్రోఫీ విజేతగా రామ్-అనిరుధ్
### భారత్ ద్వయానికి తొలి టైటిల్

**న్యూఢిల్లీ:** టెన్నిస్ లెక్సింగ్టన్ ఛాలెంజర్-2025, డబుల్స్‌టైటిల్‌ను భారత టెన్నిస్ ఆటగాళ్ళు రామ్ కుమార్- అనిరుధ్ చంద్రశేఖర్ గెలుచుకున్నారు. ఈ భారత్ ద్వయం యు హ్సియో హ్సు-రే హో హువాంగ్‌లను ఓడించి తమ తొలి ఎటిపి ఛాలెంజర్ ట్రోఫీని కైవసం చేసుకుంది. కెంటుకీలో సోమవారం జరిగిన ఈ టోర్నమెంట్‌లో భాగంగా ఫైనల్‌లో రెండవ సీడ్‌గా నిలిచిన ఈ భారత జంట చైనీస్ తైపీ ద్వయం యు హ్సియో హ్సు మరియు రే హో హువాంగ్‌లను వరుస సెట్లలో 6-4, 6-4 తేడాతో ఓడించి ఛాంపియన్ షిప్‌ను కైవసం చేసుకుంది. రామ్-అనిరుధ్ ఒక్క సర్వీస్ గేమ్‌ను కూడా వదలలేదు. ప్రతి సెట్‌లో ఒకే ఒక్క సర్వీస్ బ్రేక్‌తో, వారు కేవలం 68 నిమిషాల్లో పోటీని ముగించారు.

ఈ విజయం రామ్‌కు 11వ ఎటిపి ఛాలెంజర్ డబుల్స్ టైటిల్. ఈ విజయంతో అనిరుధ్ తన 8వ ఛాలెంజర్ ట్రోఫీని అందుకున్నాడు. డబుల్స్ ఆటగాడు రామ్‌కుమార్, సాకేత్ మైనేనితో కలిసి హాంగ్‌జౌలో జరిగిన 2023 ఆసియా క్రీడల్లో పురుషుల డబుల్స్‌లో రజతం కూడా గెలుచుకున్నాడు. అలాగే రెండు ఎటిపి 250 టైటిళ్లను 2022లో రోహన్ బోపన్నతో కలిసి గెలిచాడు. ఇక లెక్సింగ్టన్‌డ్రాలో భారత ద్వయం కొలంబి యన్లకు చెందిన నికోలస్ మెజియా-క్రిస్టియన్ రోడ్రిగ్జ్‌పై 6-3,6-2 తేడాతో విజయం సాధించారు. క్వార్టర్‌ఫైనల్స్‌లో, అమెరికన్ వైల్డ్‌కార్డ్‌లు జాచరీ ఫుచ్స్-వాలీథేన్‌లను 7-6(5), 6-3 తేడాతో ఓడిం చారు. అమెరికాకు చెందిన ప్రణవ్-ఆస్ట్రేలియాకు చెందిన పియర్సన్‌తో జరిగిన సెమీ ఫైనల్స్‌లో భారత జట్టు మ్యాచ్ టైబ్రేక్‌లో తమ పట్టుదలను నిలుపుకుని, 7-6(3),4-6,10-3తేడాతో గెలిచి ఫైనల్‌కు చేరుకుంది.

## పురుషుల ట్రిపుల్ జంప్‌లో..
## అబ్దుల్లాకు స్వర్ణం



**న్యూఢిల్లీ:** పురుషుల ట్రిపుల్ జంప్‌లో భారత్ అథ్లెట్ అబ్దుల్లా అబూబకర్ అద్భుత ప్రదర్శన చేశాడు. కజకిస్తాన్‌లోని అల్మట్టిలో సోమవారం జరిగిన 2025 కోసానోవ్ మెమోరియల్‌లో పురుషుల ట్రిపుల్ జంప్‌లో భారతదేశానికి చెందిన అబ్దుల్లా అబూబకర్ స్వర్ణం సాధించాడు. వరల్డ్ అథ్లెటిక్స్ కాంటినెంటల్ టూర్ కాంస్య స్థాయి ఈవెంట్‌లో పోటీ పడుతున్న అబూబకర్ తన మూడవ ప్రయత్నంతో పోడియంపై అగ్రస్థానంలో నిలిచేందుకు 16.08 మీటర్ల ఉత్తమ ప్రయత్నాన్ని నమోదు చేశాడు. 2025 ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌కు ప్రత్యక్ష అర్హత కోసం పోటీ పడుతున్న అబూబకర్‌కు ఇది స్వల్ప విజయం. రెండవ మరియు మూడవ స్థానాల్లో నిలిచిన దక్షిణ కొరియన్లు యు గ్యుమిన్, కిమ్ జాంగ్వా ఇద్దరూ 16.07 మీటర్ల ఉత్తమ ప్రయత్నాన్ని నమోదు చేశారు, ఇది అబూబకర్ బంగారు పతకం గెలుచుకున్న లీపుకు కేవలం 1 సెం.మీ. దూరంలో ఉంది. యు మరియు కిమ్ వరుసగా వారి మొదటి మరియు రెండవ ప్రయత్నాలలో వారి ఉత్తమ జంప్‌లను నమోదు చేయగా, అబూబాకర్ తన మూడవ ప్రయత్నంతో మాత్రమే తన ఉత్తమ ప్రదర్శనను సాధించాడు. భారత ఆటగాడు తన మొదటి ప్రయత్నాన్ని ఫౌల్ చేశాడు మరియు అతని రెండవ ప్రయత్నానికి 15.94 మీటర్ల దూరం నమోదు చేశాడు. మూడవ రౌండ్‌లో పోటీలో ముందంజ వేసిన తర్వాత, అబూబకర్ తన నాలుగో ప్రయత్నాన్ని దాటవేసాడు. ఆ తర్వాత తన చివరి రెండు ప్రయత్నాలను కూడా ఫౌల్ చేశాడు. అదే మీట్‌లో పురుషుల ఇక లాంగ్ జంప్‌లో మురళీ శ్రీశంకర్ స్వర్ణం సాధించిన ఒక రోజు తర్వాత, కోసనోవ్ మెమోరియల్‌లో అబూబకర్ స్వర్ణం గెలుచుకున్నాడు.



## డ్యూరాండ్ కప్‌లో.. అగ్రస్థానంలో నామ్‌ధారి ఎఫ్‌సి

**న్యూఢిల్లీ:** ఒక గోల్ వెనుకబడిన నామ్‌ధారి ఫుట్‌బాల్ క్లబ్ (ఎఫ్‌సి) తిరిగి 134వ డ్యూరాండ్ కప్‌లో తమ విజయ పరుగును కొనసాగించింది. వివైబికెలో జరిగిన కీలకమైన గ్రూప్ ఎ పోరులో భారత వైమానిక దళ ఫుట్ బాల్ జట్టుపై 4-2 తేడాతో విజయం సాధించింది. సామ్యూల్ 7వనిమిషంలో ఎయిర్‌మెన్‌కోసం స్కోరింగ్‌ను ప్రారంభించాడు. కానీ లీగ్ జట్టు క్లెడ్సన్ దసిల్వా (పెనాల్టీ, 37), అమన్‌దీప్ సింగ్ (45), ధర్మప్రీత్ సింగ్ (60), ప్రత్యామ్నాయ ఆటగాడు సీలెంతాంగ్ లోట్జెమ్ (74) రెండవ అర్ధభాగంలో గోల్స్ చేయడం ద్వారా మూడు పాయింట్లను సాధించింది. 78వ నిమిషంలో సంకిత్ చివరిగోల్ చేసినప్పటికీ, ఎయిర్‌మెన్ తిరిగి విజయం సాధించలేక పోయింది. రెండు జట్లు 4-4-2 ఫార్మేషన్‌లో దాడి చేసే ఉద్దేశ్యంతో బరిలోకి దిగాయి. భారత వైమానిక దళ కోచ్ ప్రియదర్శన్ అనుభవజ్ఞులైన సౌరవ్‌సాధుఖాన్, అమన్‌ఖాన్‌పై ఆధారపడ్డాడు. అయితే నామ్‌ధారి ఫుట్‌బాల్ క్లబ్‌ప్రధాన కోచ్ హర్‌ప్రీత్ సింగ్ బ్రెజిలియన్ స్ట్రైకర్ క్లెడ్సన్ దసిల్వా మరియు వింగర్ భూపిందర్ సింగ్ నేతృత్వంలో బలమైన 11ను రంగంలోకి దించాడు. సౌరవ్ ఇచ్చిన క్రాస్ తర్వాత మిడ్‌ఫీల్డర్ సామ్యూల్ బంతిని సద్వినియోగం చేసుకున్న 7వ నిమిషంలో ఎయిర్‌మెన్‌జట్టు మొదటగాస్కోరు చేసింది. నామ్ధారి వరుస దాడులతో 12వ, 35వ నిమిషాల్లో దసిల్వా రెండు స్పష్టమైన అవకాశాలను కోల్పోయాడు. 37వ నిమిషంలో డిఫెండర్ లామిన్ మోరోను అమన్ ఖాన్ బాక్స్‌లోపల ఫౌల్‌చేయడంతో వారిపట్టుదల ఫలించింది. దసిల్వా ముందుకు వచ్చి పెనాల్టీ కొట్టి స్కోరును సమం చేశాడు. 45వ నిమిషంలో, జస్కరన్‌ప్రీత్ సింగ్ చేసిన లాంగ్ త్రోఇన్‌ను అమన్‌దీప్ బాక్స్‌లోకి కొట్టగా, ఎయిర్ ఫోర్స్ డిఫెన్స్ దానిని అంచనా వేయలేకపోవడంతో నామ్‌ధారికి 2-1ఆధిక్యంలభించింది. 60వ నిమిషంలో ధరమ్‌ప్రీత్ 3-1కిపెంచాడు. 73వ నిమిషంలో దసిల్వా ఎయిర్‌మెన్ డిఫెన్స్‌ను ఛేదించి, బంతిని సమీప పోస్ట్‌లోకి కొట్టి 4-1తో స్కోరును సాధించాడు. నామ్ధారి విజయంతో రెండుమ్యాచ్‌ల్లో ఆరు పాయింట్లతో గ్రూప్ సునాయాసంగా అగ్రస్థానంలో నిలిచింది.

## కెనడియన్ ఓపెన్‌లో.. నెం.1 సీడ్
## గౌఫ్ సంచలన ఓటమి



**న్యూఢిల్లీ:** కెనడియన్ ఓపెన్-2025లో ప్రపంచ నెంబర్ 1 కోకో గౌఫ్ సంచలన ఓటమిని చవిచూసింది.విక్టోరియా ఎంబోకో ఓమ్నియం బాంక్ నేషనల్‌లో 6-1, 6-4 తేడాతో గౌఫ్‌ను ఓడించి సోమవారం క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకుంది. రెండవ రౌండ్ మ్యాచ్‌లో గౌఫ్‌ను మూడు సెట్లకు నెట్టింది. ఎంబోకో అపారమైన సమతుల్యతను ప్రదర్శించింది. గౌఫ్‌పై బ్రేక్ పాయింట్లను మార్చు కుంటూ, ఐదు బ్రేక్ పాయింట్లను కాపాడుకోగలిగింది. మూడు సంవత్సరాల క్రితం గౌఫ్ తర్వాత ఇక్కడ ఎలైట్ ఎనిమిదో స్థానంలో నిలిచిన అతి పిన్న వయస్కురాలుగా నిలిచింది. 2006లో స్టెఫానీ డుబోయిస్ తర్వాత కెనడియన్ ఓపెన్‌లో టాప్ సీడ్‌ను ఓడించిన ఓపెన్ ఎరాలో ఎంబోకో రెండవ వైల్డ్ కార్డ్ మాత్రమే. 2009లో ఫార్మాట్ ప్రవేశపెట్టినప్పటి నుండి డబ్ల్యూటిఏ 1000 ఈవెంట్‌లో టాప్ సీడ్‌ను ఓడించిన ఐదవ అతి పిన్న వయస్కురాలు కావడం విశేషం. పిఐఎఫ్ డబ్ల్యూటిఏ ర్యాంకింగ్స్‌లో 333వ స్థానంతో ఈ సీజన్‌ను ప్రారంభించిన ఎంబోకో, ఇప్పుడు గౌఫ్‌పై విజయంతో 53వ స్థానానికి చేరింది. ఇక మరో క్వార్టర్ ఫైనల్లో 24వ సీడ్ మార్తా కోస్ట్యుక్, 3వ సీడ్ ఎలెనా రైబాకినా కోస్ట్యుక్ 2 గంటల 35 నిమిషాల పాటు సాగిన మారథాన్‌లో 28వ సీడ్ మెక్‌కార్ట్నీ కెస్లర్‌ను 5-7, 6-3, 6-3 తేడాతో ఓడించారు. ఇదే మ్యాచ్‌లో రైబాకినా 30వ ర్యాంకర్ దయానా యాస్ట్రెంస్కాను 5-7, 6-2, 7-5 తేడాతో ఓడించారు.

# ట్రంప్ సుంకాలు భారత్ ఆర్థిక వృద్ధికి ఎఫెక్ట్!

**ముంబై, ఆగస్టు 4:** అమెరికా సుంకాలు ప్రకటించిన తర్వాత భారత్ జిడిపి తగ్గుతుందని గ్లోబల్ రేటింగ్స్, బ్రోకరేజి సంస్థలు అంచనాలు వేస్తున్నాయి. ఈ నెల నుంచే 25శాతం సుంకాలువిధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించడంతో ఈ ప్రభావం జిడిపి వృద్ధిపై పడుతుందని గ్లోబల్ బ్రోకరేజి సంస్థ గోల్డ్‌మాన్ శాక్స్ అంచనా వేసింది. ప్రపంచంలోనే అత్యధిక దిగుమతి సుంకాలు వేసే దేశం భారత్ అని, ఇకపై రష్యా ఇంధనం ముడిచమురు కొనుగోలు చేస్తే మరింతగా పెనాల్టీలు ఉంటాయని కూడా ట్రంప్ హెచ్చరించిన సంగతి తెలిసిందే. అయితే బ్రోకరేజి సంస్థలు మాత్రం తుదిదశలో టారిఫ్ కొంత తగ్గవచ్చని 15నుంచి 20శాతానికి ఉంటుందని అంచనా వేసారు. గోల్డ్‌మాన్ శాక్స్ భారత్ వాస్తవ జిడిపి వృద్ధి అంచనాలను 0.1 పర్సంటేజి పాయింట్ తగ్గుతుందని ఈ కేలండర్ సంవత్సరంలో తగ్గుదల కేవలం ట్రంప్ సుంకాల ఫలితమేనని పేర్కొంది. అలాగే 2026 కేలండర్ సంవత్సరంలో 0.2 పర్సంటేజి పాయింట్లు, ఆ తర్వాత సంవత్సరాల్లో 6.5శాతం, 6.4శాతం చొప్పున తగ్గుతుందని వెల్లడించింది. గ్రామీణ వినియోగం కొంత మేర స్థిరంగా ఉందని, వ్యవసాయ కార్యకలాపాలు పటిష్టంగా ఉన్నాయని, వేసవి పంటలసాగు నాట్లు పడుతున్నాయని, దీనివల్ల ఆహార ద్రవ్యోల్బణం తగ్గుతుందని ప్రకటించింది.



ఇక సేవలరంగ పిఎంఐ పటిష్టంగా ఉందని, ఎయిర్ ప్యాసింజర్ ట్రాఫిక్ వృద్ధి కొంతమేర తగ్గుతుందని అంచనా వేసింది. ట్యారిఫ్ సంబంధిత అనిశ్చితితోపాటు ద్రవ్యోల్బణం కూడా ఒకింత కారణం అవుతుందని గోల్డ్‌మాన్ శాక్స్ వెల్లడించింది. ఆర్‌బిఐ రెపోరేట్లు మరో 25 బేసిస్ పాయింట్లు కోత విధించే అవకాశం ఉందని, ఆగస్టు భేటీలో ఆర్బీఐ యధాతథ స్థితిని ప్రకటించవచ్చన్న అంచనాలు కూడా ఉన్నాయని తెలిపింది. ద్రవ్యోల్బణం ఆధారంగా రెపోరేట్లు తగ్గిస్తే కొంతమేర వృద్ధికి దోహదకారి అవుతుందని తేలింది. అలాగే ద్రవ్యోల్బణం పరంగా కూడా గోల్డ్‌మాన్ శాక్స్ 0.2శాతం పర్సంటేజి పాయింట్లు తగ్గవచ్చిని, వార్షికపద్ధతిలో అయితే 3శాతం రావచ్చన్న అంచనాలు వేస్తోంది. కూరగాయల ధరలు తగ్గితే ద్రవ్యోల్బణం కొంతమేర మారుతుందన్నది తెలిసిందే. ఆహార ద్రవ్యోల్బణం, ఇంధన ధరలు, కూరగాయల ధరలు వంటివి తగ్గితే గ్రామీణ ప్రాంతాల్లో వినిమయ ఖర్చు తగ్గడం ద్వారా పొదుపుపెరిగి జిడిపి వాటా పెరిగేందుకు దోహదంచేస్తుందని అంచనావేస్తున్నారు. ఆగస్టు సమావేశంలో ఆర్బీఐ యధాతథ స్థితిలో ఉండవచ్చని జూన్ సమీక్షనాటికి 50 బేసిస్‌పాయింట్లు తగ్గించినందున మరింతగా తగ్గించేందుకు ఆర్బీఐ ఆసక్తి చూపించక పోవచ్చని గోల్డ్‌మాన్‌శాక్స్ అంచనా.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 4:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, మెటల్, ఐటి, ఆటో స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. ముఖ్యంగా జూలై నెలకు సంబంధించి అమెరికా జాబ్స్ డేటా ఊహించిన దాని కంటే తక్కువగా వచ్చింది. దీంతో అమెరికా ఫెడ్ సెప్టెంబర్‌లో వడ్డీ రేట్లలో కోత విధిస్తుందన్న అంచనాలు దేశీయ మార్కెట్లలో జోష్ నింపాయి. అమెరికాలో వడ్డీ రేట్లు తగ్గితే ఆ మేర అక్కడి బాండ్లపై రాబడి తగ్గడంతో పాటు డాలర్ కూడా బలహీన పడుతుంది. ఇది భారత్ వంటి వర్ధమాన మార్కెట్లకు లాభించే అంశం. కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.4.5 లక్షల కోట్లు పెరిగి రూ.449 లక్షల కోట్లకు చేరింది. చివరికి సెన్సెక్స్ 418.81 పాయింట్లు పెరిగి 81,018.72 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 157.40 పాయింట్లు పెరిగి 24,722.75 పాయింట్ల వద్ద నిలిచింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ లాభాల్లో ముగిసాయి. టాటా స్టీల్ బిఇఎల్, అదానీ పోర్ట్స్, టెక్ మహీంద్రా, టిసిఎల్ వంటి షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి.



## జుకర్‌బర్గ్‌పై మస్క్ ఘాటు వ్యాఖ్యలు..

**వాషింగ్టన్, ఆగస్టు 4:** మెటా వంటి కంపెనీలు ప్రపంచవ్యాప్తంగా జరుపుతున్న టాలెంట్ వార్‌పై ఎలాన్ మస్క్ మౌనం వీడారు. సూపర్ ఇంటెలిజెన్స్ ల్యాబ్స్ ఏర్పాటు కోసం మెటా సిఇఒ మార్క్ జుకర్ బర్గ్ ఎఐ టాలెంట్‌వార్‌ను ప్రారంభించారు. దాదాపు చాలా టాప్ టెక్నాలజీ కంపెనీల నుంచి ఉన్నతస్థాయి ఉద్యోగులను మెటాలో నియమించుకుం టున్నారు. అందుకోసం భారీగా వేతన ప్యాకేజీలు ప్రకటిస్తున్నారు. దీనిపై ఎలాన్ మస్క్ తాజాగా వ్యాఖ్యలు చేశారు. ఎక్స్ ఎఐలో చేరిన మెటా ఇంజినీర్లను ఉద్దేశించి ఎలాన్ మస్క్ మాట్లాడుతూ, కంపెనీ ఎఐ స్టార్టప్ ఎక్స్ ఎఐలో చాలా మంది మెటా ఇంజినీర్లు చేరారు. అయితే మెటా మాదిరిగా కాకుండా, ఎక్స్ ఎఐ వారిని అనైతికంగా కంపెనీలో చేరడానికి భారీ వేతనాలు ఇవ్వడం లేదు. మెరుగైన నైపుణ్యం కలిగిన చాలా మంది మెటా ఇంజినీర్లు ఎక్స్ ఎఐలో చేరుతున్నారు. మెటా కంటే ఎక్స్ ఎఐకి చాలాఎక్కువ మార్కెట్‌కేపిటల్ వృద్ధి సామర్థ్యం ఉంది. హైపర్ మెరిట్ ఆధారంగా నియమకాలు చేపడుతున్నాం. భారీ ప్యాకేజీల ఆశ చూపడం లేదు' అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్‌ను అభివృద్ధి చేయడానికి ఉద్దేశించిన సూపర్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ (ఎంఎస్ఎల్) అనే కొత్త విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు మెటా సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్ ఇప్పటికే ప్రకటించారు. ఈ విభాగంలో పనిచేసే మెటా ఎఐ మోడల్, ఉత్పత్తి బృందాలు ఫండమెంటల్ ఎఐరీసెర్చ్‌ను అభివృద్ధి చేస్తాయని చెప్పారు. ఎంఎస్ఎల్‌కింద కొత్త ల్యాబ్ తదుపరి తరం లార్జ్ ల్యాంగ్వేజ్ మోడళ్ల నిర్మాణంపై దృష్టిపెడుతుందని తెలిపారు.



## అనిల్ అంబానీ రుణదాతలకు ఇడి నోటీసులు!

**ముంబై, ఆగస్టు 4:** రిలయన్స్ గ్రూప్ అధిపతి అనిల్ అంబానీ కష్టాలు మరింత పెరిగాయి. ఇప్పటికే మనీలాండరింగ్ కేసులో ఆయన పాత్రపై దర్యాప్తు చేపట్టిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తాజాగా పలు బ్యాంకులకు నోటీసులు జారీ చేసి వివరాలను కోరింది. వీటిల్లో ఆయన కంపెనీలకు చెందిన రుణ మంజూరు పత్రాలు వంటివి ఉన్నాయి. మొత్తం 1213 బ్యాంకులకు దర్యాప్తు సంస్థ నుంచి నోటీసులు వెళ్లినట్లు తెలుస్తోంది. వీటిల్లో పబ్లిక్ సెక్టార్, ప్రైవేటు సెక్టార్ బ్యాంకులు ఉన్నాయి. ఇవి రిలయన్స్ హౌసింగ్ ఫైనాన్స్, రిలయన్స్ కమ్యూనికేషన్స్, రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ వంటి సంస్థలకు భారీగా అప్పులు ఇచ్చాయి. తాజాగా ఈడీ నోటీసులు అందుకొన్న జాబితాలో ఎస్‌బీఐ, యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యూకో బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, సింధ్ బ్యాంక్ ఉన్నట్లు తెలిసింది. అనిల్ అంబానీ సంస్థలకు ఇచ్చిన అప్పుల్లో మొండి బకాయిలుగా మారిన కేసుల్లో కొందరు అధికారులకు ఈడీ నుంచి నోటీసులు వెళ్లాయి. వీరిని లోన్ క్లియరెన్స్‌లకు సంబంధించి అనుసరించిన ప్రాసెస్‌లను అడిగినట్లు తెలుస్తోంది. గత వారం రూ.3,000 కోట్ల రుణ మోసం కేసులో అనిల్ అంబానీ గ్రూప్‌తో సంబంధం ఉన్న పార్థసారథి బిస్వాల్‌ను అరెస్టు చేశారు. ఆయన బిస్వాల్ ట్రేడ్ లింక్ ప్రైవేట్ లిమిటెడ్‌కు ఎండీ. పీఎంఎల్‌ఏ చట్టాన్ని ఆయనపై ప్రయోగించారు. రిలయన్స్ పవర్ కోసం దాదాపు రూ.68.2 కోట్లకు తప్పుడు హామీ పత్రాలను అతడు సమర్పించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటు న్నాడు. యస్ బ్యాంక్ నుంచి రిలయన్స్ గ్రూప్ కంపెనీలకు లభించిన రూ.3,000 కోట్ల రుణంపై ఈడీ దర్యాప్తు జరుగుతోంది. ఇది 201719 మధ్యలో జారీ అయింది.ఈ కేసులో గత వారం కీలక పరిణమాలు చోటుచేసుకొన్నాయి. ఈనెల 5న తమ ఎదుట హాజరు కావాల్సిందిగా అనిల్‌కు ఈడీ సమన్లు జారీ చేసింది. ఆయన విదేశాలకు పారిపోకుండా లుకౌట్ సర్క్యులర్‌ను కూడా ఇచ్చింది. దిల్లీలోని ఈడీ ప్రధాన కార్యాలయంలో విచారణకు హాజరుకావాల్సి ఉంది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) కింద ఆయన వాంగ్మూలాన్ని నమోదుచేయనుంది. రిలయన్స్ గ్రూప్ కంపెనీలకు చెందిన కొంతమంది ఎగ్జిక్యూటివ్‌లకు కూడా రాబోయే రోజుల్లో సమన్లు జారీ చేయనున్నారు.



## ఎల్‌టిఐమైండ్‌ట్రీకి పాన్ 2.0 ప్రాజెక్ట్

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** పాన్ 2.0 ప్రాజెక్ట్‌కు సంబంధించి కీలక ముందడుగు పడింది. ఈ ప్రాజెక్ట్ పనులను ప్రముఖ టెక్నాలజీ కన్సల్టింగ్, డిజిటల్ సొల్యూషన్స్ సంస్థ ఎల్‌టిఐమైండ్‌ట్రీకి ఆదాయపు పన్ను విభాగం అప్పగించింది. ఏడాదిన్నర తర్వాత పాన్ 2.0 సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ప్రాజెక్ట్‌లో భాగంగా పాన్, ట్యాన్ అలాట్‌మెంట్, అప్‌డేట్స్/కరెక్షన్లు, ఆధార్-పాన్ లింకింగ్, ఆన్‌లైన్ పాన్ వ్యాలిడేషన్ వంటి సేవలు ఒకేచోట లభించనున్నాయి. దీనికి సంబంధించి వివిధ పోర్టళ్లు ఏకీకృతం చేయనున్నారు. ప్రస్తుతం మూడు వేర్వేరు పోర్టళ్లు ఉన్నాయి. శాశ్వత ఖాతా సంఖ్య (పాన్)ను ప్రభుత్వ ఏజెన్సీలకు చెందిన అన్ని డిజిటల్ వ్యవస్థల్లో 'సాధారణ వ్యాపార గుర్తింపు'గా చేసేందుకు రూ.1,435 కోట్లతో పాన్ 2.0 ప్రాజెక్ట్‌ను కేంద్రం గతేడాది ప్రకటించిన విషయం విదితమే. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలోని ఆర్థిక వ్యవహారాలపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ సంఘం ఈ ప్రాజెక్ట్‌కు ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్ట్ చేపట్టేందుకు వివిధ కంపెనీలు పోటీపడగా, ఎల్‌టిఐ మైండ్‌ట్రీ విజయవంతమైన బిడ్డర్‌గా నిలిచింది.




# వాణిజ్యం

## భారత్‌లో 'విన్‌ఫాస్ట్' ప్లాంట్

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** వియత్నాం ఎలక్ట్రిక్ వాహన తయారీ సంస్థ విన్‌ఫాస్ట్ భారత్ మార్కెట్లో దూకుడుగా వ్యవహరిస్తోంది. వారం రోజుల క్రితమే మనదేశంలో మొదటి షోరూమ్‌ను ఏర్పాటు చేసిన కంపెనీ సోమవారం తన తొలి తయారీ ప్లాంట్‌ను ప్రారంభించింది. తమిళనాడులో తూత్తుకుడిలో రూ.16వేల కోట్లతో దీన్ని మొదలుపెట్టింది. ఇది ప్రపంచంలోనే కంపెనీకి చెందిన మూడో ప్లాంట్ కావడం విశేషం. ప్రారంభంలో ఈ ప్లాంట్ నుంచి విన్‌ఫాస్ట్ ప్రీమియం ఎస్‌యువి మోడళ్ల విఎఫ్7, విఎఫ్6 అసెంబుల్ చేయనున్నారు. మొదటి సంవత్సరంలో 50వేల కార్లను, మార్కెట్ డిమాండ్ ఆధారంగా యేటా 1.50 లక్షల యూనిట్లను తయారు చేయాలని భావిస్తున్నట్లు విన్‌ఫాస్ట్ ఆసియా సిఇఒ ఫామ్ సాన్ చౌ అన్నారు. ప్రపంచ ఈవీ పరిశ్రమ భవిష్యత్తులో ఈ ప్లాంటు కీలకపాత్ర పోషిస్తుందని ఆశిస్తున్నాం. తూత్తుకుడిలోని ప్లాంటు అధునాతన ఆటోమేషన్, టెక్నాలజీ ద్వారా ప్రపంచ స్థాయి ప్రమాణాలతో సిద్ధంగా ఉంది. భారత వినియోగదారులకు అధిక-నాణ్యత, పోటీ ధరలకు ఎలక్ట్రిక్ వాహనాలను అందించే లక్ష్యంతో ఉన్నామని సాన్ చౌ తెలిపారు. పూర్తి సామర్థ్యంతో పనిచేస్తే ఈ ప్లాంటు 3000-3,500 ప్రత్యక్ష ఉద్యోగాలను, సరఫరాలో పరోక్షంగా మరెంతో మందికి ఉపాధిని కల్పిస్తుంది. మరోవైపు తూత్తుకుడి ప్లాంటుతో పాటు దక్షిణాదిన మరో తయారీ యూనిట్ ఏర్పాటుకోసం విన్‌ఫాస్ట్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతోంది. మరింత విస్తరణ ప్రణాళికలో భాగంగా తమిళనాడుతో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోనూ ప్లాంటు ఉండాలని భావిస్తునామని సాన్ చౌ చెప్పారు. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చలు జరుపుతున్నాం. మౌలిక సదుపాయాలు, ఇతర అంశాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.